www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

మంగళవారం 29- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 221 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

గ్రూప్-1 స్టేపై

## టీజీపీఎస్సీ అప్పీల్

**హైదరాబాద్, (నినాదం):** గ్రూప్-1 అభ్యర్థుల నియామకంపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో అంశంపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 పరీక్షపై టీజీపీఎస్సీ అప్పీల్ దాఖలు చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సవాల్ చేసింది.




2వ పేజీలో..

బీఆర్ఎస్ రజతోత్సవ సభ

## అట్టర్ ఫ్లాప్

2లో.

పహల్గాం దాడిపై

## అనుచిత పోస్ట్

### బోజ్‌పురి గాయనిపై కేసు నమోదు

**ప్రభుత్వం, నిఘా వైఫల్యం అంటూ పోస్టులు**

**లక్నో, (నినాదం):** ప్రపంచ నేతలు, ప్రపంచ పౌరులు పహల్గాం దాడిని నిర్ద్వందంగా ఖండిస్తుంటే, భోజ్‌పురి గాయని.. నేహా సింగ్ రాథోడ్ మాత్రం భద్రతా వైఫలంయం అంటూ పోస్ట్‌చేసింది. 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ఇటీవలి పహల్గామ్ ఉగ్రవాద దాడి, ప్రభుత్వం, నిఘా, భద్రతా వైఫ ల్యం అని పేర్కొంటూ పోస్టులు పెట్టింది. దేశానికి తమ వంతు అండగా ఉండాల్సి భారత పౌరు రాలు,గాయని అయి ఉండీకూడా ఏమాత్రం సిగ్గులేకుం డా నిస్సి గ్గుగా మోడీ ప్రభుత్వంపై రాజకీ యం చేస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. పహల్గాం దాడి పేరుతో ప్రధాని మోడీఇప్పుడు బీహార్‌లో ఓట్లు అడుగుతారని ఆమె చేసిన వీడియోను పాకిస్తాన్ జర్నలి స్టుల బృందం నిర్వహిస్తున్న హ్యాండిల్ తిరిగి పోస్ట్ చేయ డంతో లక్నోలోనిహజ్రత్‌గంజ్‌లో నేహాపై కేసునమోదైంది. ఈ గాయని గతంలో కూడా ఇలాంటి సోషల్ మీడియా తప్పుడు మాటలు, తప్పుడు పోస్టులు చేసి వివాదాల్లో చిక్కుకుంది. అయినా ఈమెకు తెలిసిరాక, మళ్లీ దేశం మీద తెగబడింది.



## టెన్త్ మెమోల్లో మార్కులతోపాటు గ్రేడింగ్

ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్

రెండు, మూడురోజుల్లో ఫలితాలు



2

వర్షాకాలం లోపు మురుగు నీటి

## పైప్‌లైన్ పనులు పూర్తిచేయాలి..

భూగర్భ డ్రైనేజీ పనులను

పరిశీలించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, (నినాదం):** ఖమ్మంలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులలో భాగంగా మురుగు నీటిపైప్‌లైన్ పనులు రాబోయే వర్షా కాలంలోగా పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కె టింగ్, సహకార,చేనేత,జౌళీశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సోమవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి స్థానిక బైపాస్ రోడ్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించారు.

➤ 2వ పేజీలో..

కరిగుట్టల

# 'లోగుట్టు'

గుహల్లో అన్నలు ఉన్నారా.. తప్పించుకున్నారా..?

## ఆపరేషన్ ఆగుతుందా.. కొనసాగుతుందా

**ఆపరేషన్‌వార్తలను ఆకాశానికి ఎత్తిన మీడియా**

తమ కథనాలు కల్పితం కాదన్నట్లుగా బాణీ మార్చి మావోయిస్టులు తప్పించుకున్నారని కవరేజ్ ఇచ్చి ఆపరేషన్ న్యూస్ సైలెంట్ చేశారు. అయితే ఇంతకీ కరిగుట్టల్లో ఆపరేషన్ స్టార్ట్ చేసే నాటికి మావోయిస్టులు అక్కడ ఉన్నారా.. ఉంటే ముప్పేట దాడి నుంచి ఎలా తప్పించుకున్నారు.. ఎటు వైపు వెళ్ళారనేది అంతుచిక్కని ప్రశ్నలు"

' తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని కరిగుట్టలు వారంరోజులుగా వార్తల్లో ప్రధానాంశమైనాయి. అబూజ్‌మడ్ ప్రాంతం నుంచి తప్పించుకొని వచ్చి సుమారు వెయ్యి నుంచి రెండు వేల మంది మావోయిస్టులు కరిగుట్టల్లో తలదాచుకున్నారని, అందులో దాడుల సూత్రదారి, మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాసహా అగ్రనేతలు ఉన్నారనే సమాచారంతో సిఆర్‌పిఎఫ్, కోబ్రా, డిఆర్‌జి, బస్తర్ ఫైటర్స్ బలగాలు కరిగుట్టల వైపు కగార్ ఆపరేషన్ స్టార్ట్ చేయ డంతో ఇక అక్కడ జరిగేది అంతిమ పోరాటం అన్నట్లుగా మీడియా ఫోకస్ చేసింది. భద్రతా బలగాలు డ్రోన్ల ద్వారా నక్సల్స్ కదలికలు గుర్తించి గగనతలం నుంచి హెలికాప్టర్ దాడులు చేస్తూ బాంబుల వర్షం కురిపిస్తున్నారని, దాదాపు 38 మంది మావోయిస్టులు చనిపోయారంటూ మీడియాలో బ్యానర్ కథనాలు వెలువడినాయి. అతికష్టం మీద కరిగుట్టల్లో అడుగుపెట్టిన భద్రతా బలగాలు అక్కడి సొరంగంలో మావోయిస్టులు మకాం ఉన్న ఆనవాళ్ళు గుర్తించినా వారి జాడ కనుగొనలేకపోవడంతో జవాన్లు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి మండుటెండలో వడదెబ్బ తట్టుకొని చేసిన ఆపరేషన్ నీరుగారినట్లైంది.

-భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)





నిన్నమొన్నటి వరకు ఏ పత్రిక చదివినా, ఏ చానల్ చూసినా, న్యూస్ వెబ్‌సైట్లు వెతికినా మావోయిస్టుల వేట కోసం కరిగుట్టల్లో మొదలైన కగార్ ఆపరేషన్ వార్తలే ప్రధాన అంశాలుగా కనిపించాయి. కరిగుట్టల్లో భద్రతా బలగాల కూంబింగ్ ఆపరేషన్ వార్తలకి సుమారు వారం రోజులపాటు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన మీడియా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయింది. అటు మావోయిస్టుల నుంచిగానీ, ఇటు పోలీసు ఉన్నతాధికారుల నుంచిగానీ ఎలాంటి అధికార సమాచారం లేకుండా అదిగో పులి అంటే తోక తొక్కిన అన్నచందంగా మీడియా కరిగుట్టల ఆపరేషన్ ఫోకస్ చేసిందని చెప్పక తప్పదు. ఈ వార్తల కవరేజ్ కోసం ఒకరిని చూసి మరొకరు పోటీ పడ్డారు. అయినా ఊహాగా నాల కట్టు కథలు తప్ప వాస్తవాలు వెలుగు చూడ లేదు. ఎందుకు మీడియా తొలుత అంత ఉత్సాహం ప్రదర్శించి తరువాత సైలెంట్ అయిందనేది పరిశీలిద్దాం...

➤ 2వ పేజీలో..

## ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కెసిఆర్

తెలంగాణకు ఏం చేశారో చెప్పలేని స్థితి

**బిఆర్ఎస్ మరింత పతనం ఖాయమన్న బండి**



**హైదరాబాద్,(నినాదం):** బిఆర్ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లోగందం గోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయ పడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు.

➤ 2వ పేజీలో..

తెలంగాణ ఇచ్చిన సోనియాను

## దేవత అనలేదా?

తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు

అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించిన కెసిఆర్

- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి



**న్యూఢిల్లీ, (నినాదం):** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా

➤ 2వ పేజీలో..

పర్యాటకుల ప్రాణాలు

## కాపాడలేకపోయాం

కాశ్మీర్ అసెంబ్లీలో సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు

మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ



02

**శ్రీనగర్, (నినాదం):** పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు.

## లోకాయుక్త,ఉపలోకాయుక్తల ప్రమాణం

రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

02



నేను సిఎం అయిన రెండోరోజే

# గుండెపగిలిన కెసిఆర్

అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం

- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి

జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు



**హైదరాబాద్, (నినాదం):** *తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.*

బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్ల లనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరం గానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నా యని.. కానీ చట్టప్రకారమే నడుచుకుం టామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి

02



ఐటి గురించి మాట్లాడితే

# ఆశ్చర్య పోయారు

ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయి

విల్ కాలేజీ క్యాంపస్‌లో చంద్రబాబు ప్రసంగం

**అమరావతి, (నినాదం)** *తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్య పోయారని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు.*

ఈసందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారన్నారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెం ట్లు వస్తున్నాయి. మీరు ఉద్యగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే. తీవ్రవాదం సమస్యలు భారత్‌ను

02

చెత్త సేకరణకు

## అధిక ప్రాధాన్యం

**మంత్రి నారాయణ వెల్లడి**



**విజయవాడ, (నినాదం):** చెత్త సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ- బిల్డింగ్, బిహేవి యరల్ చేంజ్‌పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. మంత్రి మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడినదన్నారు.రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతిరోజూ వస్తుందన్నారు. ఏరోజు కారోజు ఈ చెత్తనంతా తొలగించాలన్నారు.

02

తిరుపతి జిల్లాలో

## ఘోరరోడ్డు ప్రమాదం

ఘటనా స్థలంలో ఐదుగురు దుర్మరణం



**తిరుపతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈప్రమాదంలో అక్కడిక్కడే ఐదుగురు మృతి చెందారు..ఈఘటనలో మరోఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి.. పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది.. కంటైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు..ఈఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో.. మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు..

ఐదేళ్లు వ్యవసాయాన్ని

## నిర్లక్ష్యం చేసిన వైకాపా: నిమ్మల



02

**న్యూఢిల్లీ, (నినాదం):** ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు.

గేట్ వే ఆఫ్ అమరావతిగా

## బందరు పోర్టు

- పోర్టు పనులు త్వరగాపూర్తి చేసేలా చర్యలు
- మార్చి 2026 నాటికిపూర్తి చేసేలా లక్ష్యం
- మచిలీపట్నం పోర్టుపనులు పరిశీలించిన మంత్రులు

**మచిలీపట్నం, (నినాదం):** గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రులు అన్నారు. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోందన్నారు. పోర్టుపనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. మచిలీపట్నంలో పోర్టు పనులను మంత్రులు కొల్లు రవీంద్ర , బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు.



02

## మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

రెండు వారాలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, (నినాదం):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.. అయితే, దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగుతున్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది..



05

# కరిగుట్టల 'లోగుట్టు'

## గుహల్లో అన్నలు ఉన్నారా.. తప్పించుకున్నారా..?

కరిగుట్టల్లో భద్రతా బలగాల భారీ ఆపరేషన్‌కి మూలం మావోయిస్టుల లేఖ. కగార్ దాడి నుంచి రక్షణ పొందడానికి బాంబులు అమర్చినందున కరిగుట్టల వైపు సామాన్య ప్రజానీకం ఎవరూ రావొద్దని ఏప్రిల్ 8న మావోయిస్టు పార్టీ వెంకటాపురం - వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరుతో విడుదలైన లేఖ కరిగుట్టల ఆపరేషన్‌కి కారణమని చెప్పక తప్పదు. మావోయిస్టుల లేఖతో ఉలిక్కిపడిన నిఘావర్గాలు, పోలీసు యంత్రాంగం మావోయిస్టుల వేట కోసం భారీ స్కెచ్ వేసి ఆపరేషన్ ప్రారంభించింది. తెలంగాణ వైపు నుంచి కూంబింగ్ ప్రారంభిస్తే మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోకి తప్పించుకొని పోయే అవకాశాలున్నందున అటు సీజీ వైపు నుంచి స్టార్ట్ చేస్తే ఒకవేళ పారిపోయి తెలంగాణ భూభాగంలోకి వచ్చినా మట్టుపెట్టవచ్చనే పక్కా వ్యూహంతో బీజాపూర్ జిల్లా అడవుల నుంచి ఆపరేషన్ ఆరంభించా యి. కరిగుట్టల్లో కగార్ ఆపరేషన్ ప్రారంభమైం దని, కరిగుట్టలను చుట్టుముట్టడానికి రెండు మూడు వైపుల నుంచిఐదు నుంచి పది వేల మంది భద్రతా బలగాలు దూసుకపోతున్నాయనే సమాచారంతో మీడియా హడావుడి మొదలైం ది. డ్రోన్లతో నక్సల్స్ కదలికల గుర్తింపు.. హెలికాప్టర్ల నుంచి బాంబుల వర్షం.. దద్దరిల్లుతున్న కరిగుట్టల ప్రాంతాలు..శవాల కుప్పలు.. ఇదే ఆఖరి పోరాటం అన్నట్లుగా మీడియాలో సంచలన కథనాలు... బ్రేకింగ్ ప్రసారాలు. దీంతో జాతీయ మీడియా కూడా దృష్టి పెట్టడంతో దేశం చూపు కరిగుట్టల ఆపరేషన్ వైపు పడింది. అంతిమ యుద్ధం ఆరంభమైందనగానే మావోయిస్టుల నుంచి శాంతి చర్చల కోసం పాలకులకు విన్నపాల లేఖలు. మరోవైపు పౌరహక్కుల సంఘాల నేతలు,రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి శాంతి చర్చల డిమాండ.

**కరిగుట్టల గుహలో నక్సల్స్ మకాం**

ప్రాణాలు పణంగా పెట్టి ఎండకు ఎండుతూ వడదెబ్బని తట్టుకుంటూ చావో రేవో అన్నట్లుగా అధికారుల ఆదేశాల మేరకు లోయలు దాటుతూ, గుట్టలు ఎక్కుతూ దూసుకపోతున్న బలగాలు కరిగుట్టల ప్రాంతంలో శనివారం ఒక పెద్ద గుహ కనుగొన్నారు. ఆ గుహ అత్యంత దుర్భేద్యమైనదిగా, దాదాపు వెయ్యిమంది తలదాచుకోవడానికి అనువైనదిగా, త్రాగునీటి వసతి ఉన్నట్లుగా అక్కడి నుంచి జవాన్లు అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ గుహ వీడియోలను పోలీసు ఉన్నతాధికారులు మీడియాకి పంపారు. ఆ గుహ దగ్గర లభించిన బియ్యం తదితర నిత్యావసరాలను బట్టి అక్కడ నక్సలైట్లు మకాం ఉన్నట్లుగా నిర్ధారణకి వచ్చారు. ఇలాంటి గుహలు చాలా ఉండొచ్చని జవాన్లు అనుమానిస్తూ ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. అయితే భద్రతా బలగాల రాకని ముందే పసిగట్టి మావోయిస్టులు తప్పించుకొని పారిపోయారా లేక ఆపరేషన్‌కి ముందే ఆ ప్రాంతం ఖాళీ చేశారా అనేది తెలియాల్సిఉంది.

**మావోయిస్టుల లేఖ వ్యూహమా...!**

కరిగుట్టలో అడుగడుగునా మందు పాతరలు అమర్చినట్లుగా మావోయిస్టులు విడుదల చేసిన లేఖ అబూజ్‌మడ్ వైపు నుంచి తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కరిగుట్టల వైపు పోలీసుల దృష్టి మళ్ళడం కోసం మావోయిస్టుల సరికొత్త వ్యూహ మా అనే అనుమానాలు ఇపుడు వ్యక్తమౌతున్నా యి. ఎందుకంటే అధునాతన ఆయుధ సంపత్తి కలిగి గగనతల, భూతల దాడులు చేయగలిగిన వేల సంఖ్యలోని భద్రతా బలగాలతో పోటీపడటం,యుద్ధంలో జవాన్లను ఎదుర్కోవడం మావోయిస్టులకు అంత ఈజీ కాదు.అది తెలిసికూడా తాము ఇక్కడే ఉన్నామన్నట్లుగా మావోయిస్టులు ప్రకటన చేయడం పలు అనుమానాలు కలిగిస్తోంది. ఒకవేళ అది కవ్వింపు చర్య అయితే ఈపాటికే యుద్ధం జరిగేది. భద్రతా బలగాలు వారం రోజులుగా ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేస్తున్నా మావోయిస్టుల జాడ కనిపించడం లేదుఅసలు కరిగుట్టల ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారా... ఉంటే గుహలలో తలదాచుకున్నారాలేక ప్రకటన చేసిన వెంటనే ఆ ప్రాంతం ఖాళీ చేసి వెళ్లారా అనేది తెలియడంలేదు. వ్యయప్రయాసల నడుమ కరిగుట్టల ఆపరేషన్ కొనసాగుతోంది. మండుటెండలో జవాన్లు ఎంత శ్రమించినా మావోయిస్టులు తారసపడకుంటే వారి శ్రమ వృధా అవుతుంది. ఈ పరిస్థితుల్లో అధికారులు కరిగుట్టల ఆపరేషన్ కొనసాగిస్తారా లేక ముగిస్తారా అనేది తెలియాల్సి ఉంది. కరిగుట్టల కూంబింగ్‌పై అటు మావోయిస్టులు లేదా ఇటు పోలీసులు ప్రకటన చేస్తే తప్ప ఈ వారం రోజుల్లో జరిగిన వాస్తవాలు ఏమిటనేది తెలియవు.

# తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా?

కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్ధాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్ కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దఫా నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచు కోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈజిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏఎమ్మార్ ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండిఎత్తిపోతల పథకాన్ని నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటిని సమర్థత తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తాం. సాగునీటి రంగంలో రూ.1.81లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మేడిగడ్డలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికి రావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోం దని ఉత్తమ్ అన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT: MALKAJGIRI
O.S No. 332 of 2025
Between:
**Shri. Vangala Arjuna Sree Harsha** ...Plaintiff
AND
**The Tahsildar, Malkajgiri Mandal, Medchal Malkajgiri** and another ...Defendants
To,
**ALL CONCERNED**
The Plaintiff had filed O.S No. 332 of 2025, against the Defendants, for obtaining a declaration in favor of the Plaintiff, declaring him as the legal heir/successor of late Vangala Ravindra Kumar who died intestate on 20-09-2015, Late Madhuri who died intestate on 25-12-2000 and Late Vangala Ashoka Sree Vardhan who died intestate on 05-10-2023, and for other reliefs. The Hon'ble III ADDITIONAL JUNIOR CIVIL JUDGE,at Malkajgiri, has posted the above O.S No. 332 of 2025 on **09/06/2025, at 10:30 AM** for your appearances and counters, if any, before the above-mentioned court, otherwise, the case will be disposed of on merits.
**// By order of the Court //**
**J. Vamshi Krishna,** Advocate
#10-283/1/9/9, Vasanthapuri Colony, Malkajgiri, Telangana.
**Mobile No. 9966322376**

## ఐటి గురించి మాట్లాడితే

# ఆశ్చర్య పోయారు

ఏమీ చేయలేవు' అని చంద్రబాబు అన్నారు. వచ్చేనెల 2న ప్రధాని మోడీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని రాక కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం .. లక్షలాదిగా రైతులు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. సెక్రటేరియట్ వెనుక స్థలంలో అతిపెద్ద సభ ఏర్పాటు చేస్తున్నారు.. ఆ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.. అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోడీని సీఎం స్వయంగా ఆహ్వానించారు.. సభకు ప్రధాని మోడీ, మధ్యాహ్నం 3:25కి వస్తారు.. 3:32కి వేదిక మీదకు వస్తారు.. 3:50కి 11 నిముషాల అమరావతి పనుల వీడియో ప్లే అవుతుంది.. 4:05 నుంచి 40 నిముషాలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారు.. ఆ తరువాత ప్రధాని నరేంద్ర మోడీ బయల్దేరి వెళ్తారు? అయితే? మోడీ రాక సమయంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయి.. అలాగే రైతులు చేరుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సీఎం ఆదేశించారు. ఇకపై ప్రధాని మోడీ పర్యటన పూర్తయ్యే వరకు ప్రతీరోజూ సీఎం సమీక్షలు నిర్వహించనున్నారు..ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.

# సిఎస్‌గా రామకృష్ణారావు

**సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్**

**హెచ్ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి**



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె.రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్య దర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామ కంపై గత కొంత కాలంగా ప్రభుత్వంతీవ్రకసరత్తు చేసింది.సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతికుమారికి కీలక బాధ్యత అప్పగించారు.డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత..ఆమె ఈబాధ్యతలు స్వీకరించనున్నారు.ఈమేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

# టెన్త్ మెమోల్లో మార్కులతోపాటు గ్రేడింగ్

**ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్**

**రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల**

**హైదరాబాద్, (నినాదం):** పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

# గ్రూప్-1 స్టేపై టీజీపీఎస్సీ అప్పీల్



**హైదరాబాద్, (నినాదం):** గ్రూప్-1 అభ్యర్థుల నియామకంపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో అంశంపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 పరీక్షపై టీజీపీఎస్సీ అప్పీల్ దాఖలు చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. హైకోర్టు ఉత్తర్వులతో తెలంగాణలో గ్రూప్ 1న నియామకాలు సంది గ్ధంలో పడ్డాయి. గ్రూప్1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. 19మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యోగ అభ్యర్థి పరీక్షల్లో అక్రమాలపై హైకోర్టును ఆశ్రయించారు. రెండు సెంటర్లలో పరీక్షలు రాసిన వారే ఎక్కువగా ఎంపిక కావడంపై 20మంది అభ్యర్థులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు అర్హత సాధించిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరపాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించింది. వారికి నియామక పత్రాలను మాత్రం తుది తీర్పు తర్వాత అందించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై టీ-జీపీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది.

# నేను సిఎం అయిన రెండోరోజే..

వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు.ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావం తో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్ఠానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నా మని వెల్లడిం చారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈసందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

# ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం: కేటీఆర్




**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది భారాసనే నని, రజతోత్సవ సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదేనని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తితో ఆదివారం జరిగిన భారాస రజతోత్సవ సభపై భారాస నాయకులు, కార్యకర్తలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. "భారాస రజతోత్సవ సభ విజయవంతం చేసిన తెలంగాణకు ధన్యవాదాలు. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద సభల్లో ఒక టిగా నిలిచిపో తుంది. నిన్నటి సమావేశం రజతోత్సవ కార్యక్రమాలకు ప్రారంభం మాత్రమే. ఇకపై తానే ముందుండి పోరాడతానని కేసీఆర్ ప్రకటించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చాం. ఇకపై ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని వెంటాడుతాం. ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం"అని కేటీఆర్ అన్నారు.

# లోకాయుక్త,ఉపలోకాయుక్తల ప్రమాణం

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి, ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి,బి.ఎస్. జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు.ఈప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త, ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

# అరాచకాలను మరింతగా ఎండగడతాం: కేటీఆర్



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది భారాసనేనని, రజతోత్సవ సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎల్కతు ర్తితో ఆదివారం జరిగిన భారాస రజతోత్సవ సభపై భారాస నాయకులు, కార్యకర్తలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వ హించారు. "భారాస రజతోత్సవ సభ విజయవం తం చేసిన తెలంగాణకు ధన్యవాదాలు. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపో తుంది. నిన్న టి సమావేశం రజతోత్సవ కార్యక్రమా లకు ప్రారంభంమాత్రమే. ఇకపైతానే ముందుండి పోరాడతానని కేసీఆర్ ప్రకటిం చారు.భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి. రాష్ట్ర ప్రభు త్వానికి తగిన సమయం ఇచ్చాం. ఇకపై ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని వెంటాడుతాం. ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం"అని కేటీఆర్ అన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్ రజతో త్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్‌అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ విమర్శించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమ న్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాంహౌస్ దాటి వచ్చే దమ్ముం దా కేసీఆర్ అంటూ సవాల్ విసిరారు.రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.ఆయనశకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అన డం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లిం చుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరో పించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు ఉం దని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీక రణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నా యని ఆరోపించా రు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమ ర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసీఆర్‌కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60వేలకుపైగా ఉద్యో గాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసీఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్‌రావు, కవిత ఆడు తున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

# ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కెసిఆర్

బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యా ఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శిం చడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమావేశాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. మోదీ విధానాల్ని ఇతర దేశాల అధి నేతలు ప్రశంసించిన విష యాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవ మా కాదా అని ప్రశ్నిం చారు. భాజపా మతతత్వ పార్టీఅన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నిం చారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వే షన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్- తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవుతున్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా.. తెలంగాణలో తదుపరి భాజపాదే అధికా రమని స్పష్టం చేశారు. మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆయా గ్రామాలు అభివృద్ధి చెందాయని, అవార్డులు పొందాయని గుర్తు చేశారు.

# సిఎం రేవంత్ భయానికే అసెంబ్లీకి కెసిఆర్ డుమ్మా

## కాంగ్రెస్‌ను పొగిడి..ఇప్పుడు విమర్శలా

## మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డిల్లీ, (నినాదం):** గాంధీ కుటుంబంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తిప్పికొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి భయానికే కేసీఆర్ అసెంబ్లీకి పోవడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్‌ను కడిగేస్తాడు అని భయం పట్టుకుందన్నారు. అది తప్పించుకోవడానికి అసెంబ్లీకి పోవడం లేదన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులు అని జగ్గారెడ్డి అన్నారు. కానీ..రేవంత్, కేసీఆర్ సభలో ఎదురు పడండి తెలంగాణ శాసనసభ ఎట్లా ఉంటాదో చూద్దాని సవాల్ విసిరారు. నిన్న రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. గాంధీ కుటు-ంబం కోసం నెలలు నెలలు వెయిట్ చేసింది నిజం కాదా? అనిప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చే వరకు గాంధీ కుటుంబం హీరో అని కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత డబ్లికేట్ గాంధీలు అయ్యారా? అని ప్రశ్నించారు. ప్రజల పట్ల కాంగ్రెస్ హీరో అని.. ప్రతిపక్షానికి విలన్ అన్నారు. బీఆర్ఎస్ ఉనికి కాపాడుకునే పనిలో సభలో జరిగిందన్నారు.. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులని జగ్గారెడ్డి అన్నారు. ఇప్పుడు గతాన్ని మర్చిపోయి మాట్లాడారని.. డుబ్లికెట్ గాంధీలు అనడం ఆశ్చర్యం అనిపించిందని జగ్గారెడ్డి చెప్పారు. కేసీఆర్ తెలంగాణ నినాదం నుంచి వెనక్కి తగ్గాలని అనుకున్న సమయంలో ఆయన్ని లేపింది కాంగ్రెస్ నేతలే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన జరగాలి అని మా పార్టీ నేతలే వెనక నిలబడి నడిపించారన్నారు. కాంగ్రెస్ నాయకత్వం వెనకాల లేకుంటే కేసీఆర్ దీక్ష జరిగేది కాదు.. ఇది వాస్తవం విమర్శ కోసం చెప్పడం లేదు. రాహుల్ గాంధీ పై కేసీఆర్ మాట జారాడు. మీ మాట పై మీకే విలువ లేదా..? సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు అని చెప్పింది నువ్వే కదా..? రాహుల్ గాంధీ తెలంగాణ ఇచ్చేయండి అని చెప్పిన తర్వాతే ... ప్రక్రియ మొదలైంది. అప్పుడేమో.. రాహుల్..సోనియా గాంధీ దేవుళ్ళు అన్నావు. ఇప్పుడు కేసీఆర్ కడుపు నిండి ఉన్నది కాబట్టి దయ్యాలు అయ్యారా ఇవాళ. కేసీఆర్ అనవసరంగా మాట తూలుతున్నారు. నీ పార్టీకి నువ్వు ఎట్లా ప్రచారం చేశావో.. మా పార్టీకి రాహుల్ గాంధీ ప్రచారం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలి. బేషరతుగా క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కానీ ఈ వయసులో ఇంత దిగజారి మాట్లాడుడు అవసరమా..? ఎథిక్స్ తో రాజకీయాల్లో ఉన్న కుటుంబం కేవలం రాహుల్ గాంధీ కుటుంబమే. బ్రిటిష్ పాలన లో కూడా లక్షల కోట్లు- ఆస్తులు ధారాదత్తం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం. బీఆర్ఎస్ ఢిల్లీకి సంచులు మోయలేదా..? ఢిల్లీ.. ఒరిస్సా.. పంజాబ్.. కర్ణాటక.. తమిళనాడు.. డబ్బులు పంపింది నువ్వు కాదా..? ఆరేడు రాష్ట్రాలకు సంచులు పంపింది కేసీఆర్ కాదా..?అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

## వర్షాకాలం లోపు మురుగు నీటి

# పైప్ లైన్ పనులు పూర్తి చేయాలి..

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల.



**ఖమ్మం, ఏప్రిల్ 28( నినాదం న్యూస్):** ఖమ్మం నగరంలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులలో భాగంగా మురుగు నీటి పైప్ లైన్ పనులు రాబోయే వర్షాకాలం లోగా పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి స్థానిక బైపాస్ రోడ్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి అమృత్ 2.0 పథకం క్రింద దాదాపు 189 కోట్ల 50 లక్షలతో చేపట్టిన భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనులు నిర్మాణంలో ఉన్నాయని, ఈ పథకంలో బాగంగా ఖానాపురం ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ నిర్మించి,అంతర్గత పైప్ లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రంకు తరలిస్తామని అన్నారు. ధంసలాపురం నందు 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం, పుట్టకోట నందు 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మించి శుద్ధి చేస్తారన్నారు. వర్షా కాలం వచ్చే లోపు వర్షపు నీటి కాలువ పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.యు.జి.డి. పనులు ఎలా జరుగుతున్నాయి ఎంతవరకు వచ్చాయనే అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి అవ్వడం కోసం రోజుకి అదనపు సిబ్బంది, జే.సి.బి. వాహనాలు ఉపయోగించాలని అన్నారు. రోజుకి ఎన్ని మీటర్లు పని జరుగుతుంది అనేది అధికారులు అడిగి తెలుసుకుని, ఈ రెండు నెలల్లో సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి కావాలని, వర్షాకాలంలోపు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేసి పనులు చేయాలని అన్నారు.యూ.జి.డి. పనుల పర్యవేక్షణకు మరోసారి వచ్చేసరికి ఎంత పనిచేశారు అనేది పరిశీలిస్తానని అప్పటి కల్లా వర్క్ లో ప్రోగ్రెస్ ఉండాలని పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వైరా రోడ్ లోని యూజీడీని సందర్శించి ఎన్ని రోజులలో పనులు పూర్తి చేయగలుగుతాము అనే విషయమై పూర్తి నివేదిక తనకు ఇవ్వాలని అధికారులని ఆదేశించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

## నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు

## దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు

**ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్**

**శ్రీనగర్, (నినాదం):** : ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులుఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెటవర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు.

తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతోటెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యం త అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నా యి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తిం చిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్ని యల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవా దులను తరలిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం.

**Protium**

## ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్(ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**బహిరంగ ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయల సేవల నోటీసు

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ మరియు అంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) నుండి వారు పొందిన రుణ సదుపాయములపై బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున వారి రుణ ఖాతాలను ఆర్‌బిఐ సూచనల మేరకు ఎన్‌బిఎఫ్‌సి పుస్తకములలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. అనంతరం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత రుణగ్రహీతలకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు రుణగ్రహీతల పేరున ఎన్‌బిఎఫ్‌సి డిమాండ్ నోటీస్ జారీచేసి క్రింద తెలిపిన వివరముల ప్రకారం సంబంధిత నోటీస్/లు ల తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీస్/లు లలో తెలిపిన బకాయి మొత్తములను, ఒప్పంద రేటు తదుపరి వడ్డీ ప్రకారం క్రింద తెలిపిన మొత్తముపై అనుషంగీక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు వాటితో తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీస్ జారీ చేసినారు అయినప్పటికీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్) లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా కూడా సేవలను బ్యాంక్ వారు వినియోగించుకున్నారు.

| రుణ ఖాతా నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేదీ | దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తం (ఐఎన్‌ఆర్) |
|---|---|---|
| రుణ ఖాతా నెం. GS005LAP1211986, 1. (రుణగ్రహీత) ఎ) శ్రీ వెంకటేశ్వర హాస్టల్ దాని ప్రొప్రైటర్ బాణాల ప్రవీణ్ తండ్రి బాణాల లచ్చయ్య (సహ-రుణగ్రహీత), బి) బాణాల ప్రవీణ్ తండ్రి బాణాల లచ్చయ్య, సి) శ్రీలావణ్య బాణాల భర్త బాణాల ప్రవీణ్, 2. చిరునామా : 11-8-17/1, ప్లాట్ నెం.37, సాయికృష్ణ నగర్ కాలనీ, యూకో బ్యాంక్ ప్రక్కన, సరూర్‌నగర్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ- 500035. మరియు 11-15-79/2, రోడ్ నెం.3, డాక్టర్స్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ- 500035. మరియు 3-10-87/2, రాజీవ్‌నగర్, మైసమ్మ టెంపుల్, నల్గొండ, తెలంగాణ- 508213. | 15 ఏప్రిల్, 2025 ఎన్‌పిఎ తేదీ: 05.04.2025 | తేదీ: 11 ఏప్రిల్, 2025 నాటికి రూ.81,85,316.01 (రూపాయలు ఎనభై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల పదహారు మరియు పైసలు ఒకటి మాత్రమే) |

సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారం అమ్మకము లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేదీ కంటే ముందుగా ఏ సమయంలోనైనా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌కు (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) చెందిన బకాయిలు, చార్జీలు, ధరలు మరియు వ్యయములతో ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) వారికి చెల్లించినచో మీ సెక్యూర్డ్ ఆస్తులను ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా అమ్ముట లేదా బదిలీ చేయుట నిలిపివేసి మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకము లేదా బదిలీ కొరకు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా తదుపరి చర్యలను నిలిపివేయబడును.

తేదీ: 29.04.2025, ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ. ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున, (అధీకృత అధికారి)

# సభను అడ్డుకునేందుకు..
# అడుగడుగునా కుట్రలు



- ఆర్టీవో అధికారులు ఇబ్బంది పెట్టారు..
- పోలీసులు ట్రాఫిక్ సమస్యను సృష్టించారు..
- మంత్రులు సిగ్గులేకుండా మాట్లాడుతుండ్రు..
- ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు..
- మాజీ చీఫ్ విప్ దాస్యం..

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజల 60ఏళ్ల కలను కేసీఆర్ సహకారం చేశారని, కొత్త రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపారని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్స వ సభ విజయవంతం కావడంతో.. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ.. లక్షలాదిగా వచ్చిన ప్రజలు, సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 25 ఏళ్ల బీఆర్ ఎస్ పార్టీని.. కేసీఆర్ మూడు భాగాలుగా చూడవచ్చని చెప్పారు. 14 ఏండ్ల పాటు తెలంగాణ అంతా తిరిగి.. సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారని, 10 ఏండ్ల పాలనలో తెలంగాణ ను అన్ని రంగాల్లో దేశాన్ని అగ్రభాగాన నిలపేందుకు కృషి చేశారని చెప్పారు. ప్రస్తుతం 16 నెలలో ప్రజల తరపున ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కేసీఆర్ కు ప్రజల కష్టసుఖాలు తెలిసిన కాబట్టే.. మేనిఫెస్టోలో లేని పథకాలను సైతం తీసుకొచ్చారని పేర్కొన్నారు. సభకు ప్రజలు సైకిల్ పై ఎడ్ల బండ్ల పై పాదయాత్ర గా, ఆటోలలో వచ్చి విజయవంతం చేశారు..

**100ఏళ్ల భవిష్యత్..**

బీఆర్ఎస్ పార్టీ 25ఏళ్లు పూర్తి చేసుకుందని, ఇంకా పార్టీకి వందేళ్ల భవిష్యత్ ఉందని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా రజతోత్సవ సభ నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఎల్కతుర్తి రైతులు సభ కు సహకకరించిన 1200 ఎకరాలు ఇచ్చిన వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని తీరులో బీఆర్ఎస్ సభను నిర్వహించిందని పేర్కొన్నారు.

**సభ విఫలం చేసేందుకు కుట్రలు చేశారు**
**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

రజతోత్సవ సభను విఫలం చేసేందుకు రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేసిందని, ముందే వారి కుటిల బుద్ధిని పసిగట్టి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనల మేరకు ముందుకుసాగామని, సభను భారీ సక్సెస్ చేసుకున్నామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సభ కోసం వాతావరణం సైతం సహకరించిందని, సభపై దేవుడి ఆశీస్సులు సైతం ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నడూ సరిగా విధులు నిర్వర్తించని ఆర్టీవో అధికారులు సభ రోజు రోడ్లపై డ్యూటీలు చేశారని, సభకు వచ్చే వాహనాలను తనిఖీలు చేశారన్నారు. స్కూల్ బస్సులకు ఫైన్లు వేయటం... వరంగల్ స్కూల్ యజమానులు స్వచ్ఛందంగా బస్సులు ఇస్తే వారిని ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క స్కూల్ యజమాని బస్సు ఇవ్వకుండా చేశారంటే ఎంత ఇబ్బంది పెట్టారో అర్థం చేసుకోవాలన్నారు. భయపెట్టుత్నే మీ పరిస్థితి ఏంటో తెలుసుకోవాలన్నారు. సభకు జనాభా వస్తారా అని ఒక మంత్రి అంటే.. జనాలు రాలేదు అని మరొకరు అన్నారని, వారిలో వారికే పొంతన లేదని దుయ్యబట్టారు.

**పోలీసులు పని చేయలే..**
**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

రాజకీయ పార్టీ సభ పెట్టుకుంటే ఎన్నడూ లేని విధంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు తమతో యూజర్ ఛార్జీలు కట్టించుకున్నారని, ఇలాంటి ఘటన ఎప్పుడూ, ఎన్నడూ లేదని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. 2వేల మంది కోసం డబ్బులు కట్టించుకొని 2వందల మంది పోలీసులను కూడా కేటాయించలేదన్నారు. ప్రభుత్వం తాము పర్మిషన్ కోసం అప్లై చేసి 10 రోజులు గడిచినా పర్మిషన్ రాలేదని, పర్మిషన్ ఇవ్వకుంటే కోర్టు ద్వారా పర్మిషన్ తెచ్చుకున్నామని చెప్పారు. తాము బారికేడ్ లు పెట్టమని చెప్పిన దగ్గర కాకుండా వారు ఎక్కడెక్కడో పెట్టి తమను ఇబ్బందులకు గురి చేశారన్నారు. సాధారణంగా ఆర్టీవో అధికారులు ఆదివారం డ్యూటీ చేయరని, కానీ ఆదివారం అయినా రోడ్డు పైకి వచ్చి డ్యూటీ చేశారని ఆరోపించారు. వరంగల్ లో భూపాలపల్లి లో ఎన్నడూ లేని విధంగా జాబ్ మేళాలు పెట్టారని, తేదీ మార్చి మరి నిర్వహించారని, బస్సులు పెట్టి... భోజనం పెట్టారని, ఇలా తమకు పోటీగా చూశారని, కానీ జనం తరలి వచ్చారన్నారు. కావాలని హసన్ పర్తి వద్ద ట్రాఫిక్ జాం చేస్తే ఎక్కడికక్కడ ప్రజలు నడుచుకుంటూ వచ్చారని చెప్పారు. కోట్ల మంది చూసే క్రికెట్ కూడా కేసీఆర్ సభను లైవ్ లో చూశారని చెప్పారు. సభకు రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని, మళ్లీ వాళ్ళ యధాతథంగా భూములు ఇచ్చే బాధ్యత తమదేనని చెప్పారు.

# యువతకు క్రీడా స్ఫూర్తి ఆత్మ స్థైర్యాన్నిస్తుంది

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య




**చేవెళ్ల, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** యువతకు క్రీడా స్ఫూర్తి ఆత్మవిశ్వాసాన్ని ఆత్మగౌరవాన్ని ఇస్తుందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ అప్పా జంక్షన్ సమీపంలో గల ది పెవిలీయన్ గ్రౌండ్ లో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొని శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, క్రీడలలో విజయాలు సాధించడం, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, కష్టపడి పనిచేయడం ద్వారా వారు తమపై నమ్మకం పెంచుకుంటారని అన్నారు.


**ఆత్మగౌరవం..**

క్రీడలు యువతకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును ఇస్తాయని, క్రీడలలో రాణించినప్పుడు, తమను తాము ప్రత్యేకమైన వ్యక్తులుగా భావిస్తారు. ఇది వారిలో ఆత్మగౌరవం ప్రతిభను పెంచుతుందని,శారీరక మానసిక ఆరోగ్యం: క్రీడలు యువతకు శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం అవసరం. క్రీడలు ఆడేటప్పుడు, వారి శరీరంలోని కండరాలు ఎముకలు బలంగా ఉంటాయి. అంతేకాకుండా, క్రీడలు వారి మనసును ప్రశాంతంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో ఆత్మవిశ్వాసం

- క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, సీఐ






**చేవెళ్ల, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఆటలతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు అని, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవచ్చు అని మున్సిపల్ కమిషనర్ యోగేష్, సీఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో సోమవారం ఎస్ జిపి విలేజ్ ప్రీమియర్ లీగల్ సీజన్ - వన్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ కమిషనర్ యోగేష్, సిఐ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ప్రసాద్( బిట్టు), హరీష్ రెడ్డి లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు పాపిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నందు, శివకుమార్, రాజు, శ్రీనివాస్, మల్లేష్, ప్రతాప్, వెంకటేష్, మోహన్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

**Protium**

## ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్(ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**బహిరంగ ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయల సేవల నోటీసు

| రుణ ఖాతా నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేదీ | దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తం (ఐఎన్‌ఆర్) |
|---|---|---|
| రుణ ఖాతా నెం. GS035LAP2103225, 1. (రుణగ్రహీత) ఎ) ... శ్రీదేవ హెక్స్ ... 2. చిరునామా : 8-4-66, ... వరంగల్, తెలంగాణ- 506002. మరియు 11-23-1491, ... తెలంగాణ- 506002. | 15 ఏప్రిల్, 2025 ఎన్‌పిఎ తేదీ: 10.04.2025 | తేదీ: 11 ఏప్రిల్, 2025 నాటికి రూ.1,02,75,371.28 |

SARFAESI యాక్ట్ లోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంకివారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. ఇందుకు సంబంధించి ఏవైనా ఇతర చట్టబద్ధ నిబంధనలను మరియు/లేదా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 29 క్రింద ఎవరైనా ఉల్లంఘించినచో సదరు చట్టంలోని అపరాధ నిబంధనలపై శిక్షార్హులు. సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారం అమ్మకము లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేదీ కంటే ముందుగా ఏ సమయంలోనైనా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌కు (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) చెందిన బకాయిలు, చార్జీలు, ధరలు మరియు వ్యయములతో ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) వారికి చెల్లించినచో మీ సెక్యూర్డ్ ఆస్తులను ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా అమ్ముట లేదా బదిలీ చేయుట నిలిపివేసి మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకము లేదా బదిలీ కొరకు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా తదుపరి చర్యలను నిలిపివేయబడును.

తేదీ: 29.04.2025, ప్రదేశం: వరంగల్, తెలంగాణ, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున, (అధీకృత అధికారి)

**MANAPPURAM HOME FINANCE LTD.**

## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | మమత రెడ్డిపల్లి, శేఖర్ రెడ్డిపల్లి & మల్లేష్ తొట్ల/ NLAP0111009227/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్: 508254, జిల్లా నల్గొండ, పి.ఓ తొండల్వాయి బిఓ, నార్కెట్‌పల్లె, నార్కెట్‌పల్లె మండలం, తొండల్వాయి గ్రామం వద్ద ఇ.నెం. 3-176/23 గల యావదాస్తి. | 23-05-2024 & Rs.3,50,045/- | 26-04-2025 |

తేదీ: 29 ఏప్రిల్- 2025 / ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# నిరుపేదల జీవితాలను మారుస్తున్న హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం న్యూస్) :** నిరుపేదలకు సేవ చేయాలనే గుణం కొందరిలోనే ఉంటుందని, ఆ కోవకు చెందినదే 'హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ' అని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ చదువుకోలేక పోతున్న ఓ పేద విద్యార్థినికి ఈ సంస్థ అండగా నిలిచిందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 92లో చిరు ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్న కరుణాకర్ కుమార్తె ఉషారాణికి మల్లారెడ్డి కాలేజ్ లో ఎం.బి.ఎ సీట్ వచ్చింది కానీ తల్లితండ్రులు కాలేజ్ బస్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని స్థానిక నాయకులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్ హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారికి సమస్యను వివరించి తగిన సాయం చేయాలని కోరగా, హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారు విద్యార్థినికి కాలేజ్ బస్ ఫిజు నిమిత్తం నలభై వేల రూపాయల చెక్ ను సోమవారం వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద విద్యార్థిని చదువుకు ఇబ్బంది రాకుండా ఆర్థిక సహాయం చేసిన హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వారు గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నానని అన్నారు. మానవతా దృక్పథంతో హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వారు స్పందించి ఆ విద్యార్థిని చదువుకు ఎటువంటి ఆటంకం కల్గకూడదనే ఉద్దేశ్యంతో కాలేజ్ బస్ ఫిజు చెల్లించారని తెలిపారు. పై చదువలకు ఆటంకం కల్గకుండా, ఎప్పుడు ఏ సహాయం కావల్సిన తన వంతు కృషి చేస్తానని విద్యార్థికి చెప్పడం జరిగినది. మంచిగా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి, ఉన్నత శిఖరాలు అందుకోవాలని సూచించారు. మంచి భవిష్యత్తును ఏర్పరచుకొని ఉన్నంతలో స్థిరపడి మరొకరికి సాయం అందించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ విద్యార్థి ఉషారాణిని ఆశీర్వదించడం జరిగినది. విద్యార్థి, కుటుంబ సభ్యులు కళాశాల బస్సు ఫీజు కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వారికి, ఎమ్మెల్యే కు, కార్పొరేటర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, వాలి నాగేశ్వరరావు, మోజెస్, తిరుపతి, హెూప్ ఆఫ్ హంగర్ సభ్యులు వెంకటేశ్వరావు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**SHRIRAM Finance**

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నావి ముంబయి-400710.
జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల తర్వాత అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు తెలియజేస్తూ అమ్మకపు నోటీసు**

దిగువవారికి: 1) పుష్ప లత పల్లపు, భర్త లక్ష్మయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: పి.బి.పి. కన్‌స్ట్రక్షన్స్, నివాసం: ఇం.నెం. 1-2-147/5, గౌతమ్ నగర్, ఎస్‌సిసిఎల్ మెయిన్ హాస్పిటల్ దగ్గర, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెల్: 8801158143. 2) భాను ప్రకాష్ పల్లపు, తండ్రి లక్ష్మయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ఖమ్మంలోని పి.బి.పి. కన్‌స్ట్రక్షన్స్, నివాసం: ఇం.నెం. 1-2-147/5, గౌతమ్ నగర్, ఎస్‌సిసిఎల్ మెయిన్ హాస్పిటల్ దగ్గర, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెల్: 8801158143, 3) పల్లపు శంకర్ రావు, తండ్రి లక్ష్మయ్య, వయస్సు: 31 సంవత్సరాలు, వృత్తి: ఎస్‌సిసిఎల్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 1-2-147/5, గౌతం నగర్, ఎస్‌సిసిఎల్ మెయిన్ హాస్పిటల్ దగ్గర, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెల్: 8464087877, 4) మంద హనుమంతు, తండ్రి ముత్తయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: ఎస్‌సిసిఎల్‌లోని షాపు, నివాసం: ఇం.నెం. 4-2-81/5, రాంనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెల్: 9866787892.

సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధనలతో చదవబడు ప్రకారం బకాయి ఉన్న మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు వీలుగా పుష్ప లత పల్లపు (రుణగ్రహీత)కు చెందిన ఆస్తుల అమ్మకానికి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు.

రిఫరెన్స్: రుణ ఒప్పంద నెం. KTGDMTF1807290012.

1) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మేము అనగా మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో వీలనమై, తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారు సి.పి. నెం. 69-76/2022, తేదీ: 09.11.2022న జారీ చేసిన ఆదేశాల ...

... అధీకృత అధికారి గౌరవనీయ సిజెఎం ఖమ్మం వారి ఎదుట సెక్షన్ 14(1) క్రింద క్రిమినల్ ఎంపి నెం. 23/2025తో బకాయి మొత్తం రూ. 1,17,60,199/- (రూపాయలు ఒక కోటి పదిహేడు లక్షల అరవై వేల నూట తొంభై తొమ్మిది మాత్రమే) లను భవిష్య వడ్డీతో కలుపుకొని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 14 ప్రకారం కోర్టు వారి కార్యనిర్వాహక సహాయంతో తేదీ: 09.04.2025న భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనది.

3) సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు, దీని ఫలితంగా దిగువ పేర్కొన్న ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా 30 రోజుల తర్వాత ఈ నోటీసు అందుకున్న తర్వాత/ఈ ప్రకటన ప్రచురణ తర్వాత, ఇ-వేలం అమ్మకం ప్రకటన ద్వారా విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు దీనితో పాటుగా ఆస్తి యొక్క రిజర్వు ధర, సర్వీస్ ప్రొవైడర్ వివరాలు, ఇ-వేలం నిర్వహణకు సంబంధించిన వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

4) ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేసిన ఖర్చులతో సహా, అమ్మకంపు నోటీసు ప్రచురించే తేదీకి ముందే చెల్లించమని మేము మిమ్మల్ని కోరుతున్నాము. అట్టి చెల్లించిన యెడల ఆస్తి అమ్మకంపై తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చును. నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజుల ముందు మీరు చెల్లించవలసిన మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేసినట్లయితే, పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించవలసిన మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించడం తప్ప క్రింది సంతకందారుకు వేరే మార్గం ఉండదని దయచేసి గమనించగలరు.

అమ్మకమునకు ఉద్దేశించిన ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 8(6)కి అనుగుణంగా జారీ చేయడమైనది.

మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు ఎటువంటి భంగం కలగకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

**స్థిరాస్తి వివరణ**

ఆస్తి యజమాని పేరు: పుష్ప లత యొక్క డాక్యుమెంట్ నెం: 8835/2018

ఐటం నెం. 1: ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మం॥, హెచ్/ఓ. పుత్తకోట గ్రా॥, వెలుగుమట్ల గ్రా॥ వద్ద సర్వే నెం. 146/1లో 113.55 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన గృహము ప్లాట్ నెం. 23 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: దొండ బుచ్చి రామయ్య యొక్క వ్యవసాయ భూమి, ఉత్తరం: ప్లాట్ నెం. 23 భాగము, దక్షిణం: కె. యాదగిరి మరియు తులస్య యొక్క భూమి.

తేదీ: 21.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఖమ్మం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**Chola**

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

**డిమాండ్ నోటీసు**

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | లోన్ అకౌంట్ నంబర్: HL05ERI000072858 ... | Rs. 21,80,000/- | 22.04.2025 ... రూ. 23,79,494/- | [illegible] |
| 2 | లోన్ అకౌంట్ నంబర్: HL30ERI000103867 ... | Rs. 22,00,000/- | 22.04.2025 ... రూ. 23,42,117/- | [illegible] |
| 3 | లోన్ అకౌంట్ నంబర్: HL05ERI000037348 ... | Rs. 30,00,000/- | 22.04.2025 ... రూ. 31,26,969/- | [illegible] |
| 4 | లోన్ అకౌంట్ నంబర్: LAP1MOO000096134 ... | Rs. 18,80,000/- | 25.04.2025 ... రూ. 20,03,332/- | [illegible] |
| 5 | లోన్ అకౌంట్ నంబర్: HL05IDD000043278 ... | Rs. 18,00,000/- | 25.04.2025 ... రూ. 20,13,723/- | [illegible] |

... మరియు/లేదా సీలు వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

సం/-
ప్రదేశం: మంచిర్యాల, మహబూబ్ నగర్, సిద్దిపేట్, తెలంగాణ అధీకృత అధికారి
తేది: 22.04.2025 / 25.04.2025 చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

# నిబంధనలకు విరుద్ధంగా ఫస్ట్ ఎయిడ్ క్లినిక్

- సీజ్ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్28,(నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సి. ఉమా గౌరీ క్లినికల్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఎస్టాబ్లిష్మెంట్స్ అక్ట్ (సీఈఏ) ప్రకారం ఉన్న నిబంధనలు సెక్షన్ల ప్రకారం, అవసరమైన రిజిస్ట్రేషన్. పాటించకపోవడం వలన, మల్కాజిగిరి ప్రాంతంలో ఉన్న ఎం ఎస్ వర సిద్ధి వినాయక ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను తనిఖీ చేశారు.




నిబంధనలు విరుద్ధంగా ఉన్నందున సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా శోభ రాణి పాల్గొన్నారు.

# దేవతలకు రూపాలిచ్చిన కళాతపస్వి రవి వర్మ

**రాజా రవివర్మ జయంతి**



రామ కిష్టయ్య సంగనభట్ల రవివర్మకే అందని ఒకే ఒక అందానివో", "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు – జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. భారతావనిలోని కేరళలో తిరువనంత పురానికి 25 మైళ్ల దూరంలోని కిలమానూరు, రాజ ప్రాసాదంలో ఉమాంబ తాంబుతాట్టి, నీలకంఠం భట్ట దంపతులకు 1848 ఏప్రిల్ 29న రవివర్మ జన్మించారు. చిన్నతనంలోనే ఈయన చూపిన ప్రతిభ వల్ల, ట్రావెన్కోర్ మహారాజా అయిల్యం తిరునాళ్ చేరదీసి, ప్రోత్సహించారు. అక్కడి ఆస్థాన చిత్రకారుడైన, శ్రీ రామ స్వామి నాయుడు వద్ద శిష్యరికం చేశాడు. చిత్రకళను బ్రిటిష్ దేశస్థుడైన, థియోడార్ జెన్సన్ వద్ద నేర్చుకున్నారు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, కొట్టొచ్చినట్లున్న భావ వ్యక్తీకరణ, రవి వర్మను ఎంతగానో ప్రభావితం చేశాయి. అవి భారతీయ చిత్రకళా శైలికి ఎంతో భిన్నంగా కనిపించాయి. 1873 వియన్నా చిత్ర ప్రదర్శనలో, మొదటి బహుమతి పొందిన తర్వాత రవి వర్మ వెలుగులోకి వచ్చారు. ఆయన తన చిత్రాలను, దక్షిణభారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహాభారతం లోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ తరుచుగా తన శైలిలో ప్రదర్శ నాత్మకంగాను, చాందసంగాను ఉంటాడన్న విమర్శలను ఎదుర్కొన్నా, ఆయన పనితనం భారతదేశంలో ప్రశంసా పాత్రమై, కీర్తి గడించింది. 1894లో లితో గ్రాఫిక్ యంత్రాలు, చిత్రించడానికి అనువైన రాళ్లు, సాంకేతిక నిపుణులను, జర్మనీ నుండి ఆయన తెప్పించారు. దేశంలోనే మొదటిసారిగా అత్యాధునిక ప్రెస్ ను ముంబైలో ప్రారంభించారు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా, భయంకరమైన ప్లేగు వ్యాపించడం వల్ల, కార్మికులు సరిగా లభించక పోవడం వల్ల 4 సంవత్సరాల తర్వాత, మహారాష్ట్ర లోని కొండా కోనల నడుమ ఉన్న, మలవాలి అనే గ్రామాన్ని పెంచుకున్నారు. పక్కనే తన నివాసాన్ని కూడా ఏర్పరచుకున్నారు. రవి వర్మ మరణించడానికి రెండేళ్ళ ముందు, తాను నెలకొల్పిన ప్రెస్ ను, తన స్నేహితుడైన ఒక జర్మన్ సాంకేతిక నిపుణునికి విక్రయించారు. దాంతోపాటు 100 చిత్రాలకు కాపీరైట్ కూడా ఇచ్చివేసారు. అయితే 1972లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా, ప్రెస్ కు భారీ నష్టం వాటిల్లింది. ఆ తర్వాత మిగిలిన చిత్రాలను రాళ్ళను, ప్రెస్ చుట్టూ నివసించే వారికి పంచి పెట్టారు. ఆ తర్వాత ముంబై-పూణే ప్రభుత్వాలు కొన్నిటిని మాత్రమే భద్ర పరచ గలిగాయి. శ్రీకృష్ణ రాయబారము, రావణ జటాయు వధ, ఇంద్రజిత్ విజయము, శకుంతల, సుభ ద్రార్జునులు, దమయంతికి హంస సంవాదము, శంతనుడు మత్స్యగంధి, ప్రేమలేఖ వ్రాస్తున్న శకుంతల, కణ్వుని ఆశ్రమములో రుషి కన్యగా శకుంతల, ఇంద్రజిత్ విజయము, లేడీ విత్ ఫ్రూట్స్, హార్ట్ బ్రోకెన్, పల్లెపడుచు, భిక్షకుల కుటుంబము గుడి వద్ద దానాలు స్త్రీ లాంటి అపురూప చిత్రాలు రాజా రవివర్మ కు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి.

# సాగునీటి వివక్షతపై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

**ఆర్. విద్యా సాగర్‌రావు వర్ధంతి**



వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టు ల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయం పై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయం పై ఎలుగెత్తి చాటారు. నీటి పారుదల శాఖలో వివిధ పదవులలో, హోదా లలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపు లపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్ను దన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. "జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహాను భావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939 %–% 2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలి సారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవ రావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధి లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరిం గులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజీనీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజ నీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసు కున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్స రాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహించడం తో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు.

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగా హన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబ రులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించ బడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టు లపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు. 2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారత దేశం) ఆయనను "లీడింగ్ ఇంజ నీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీతను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాల న్నింటినీ కలిపి.. 'నీళ్లు–నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు. ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యు డిగా, సెంట్రల్ వాటర్ కమి షన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా

సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంత కాలం ఆనారో గ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగ తులైనారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

- **కాశ్మీర్ అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు**
- **మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ**

**శ్రీనగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు. పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు–కొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది. ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

## అంతర్జాతీయ నృత్య దినోత్సవం: భావాల్ని కలిపే కళోత్సవం

**- అంతర్జాతీయ నృత్య దినోత్సవం**




ప్రపంచమంతా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29న అంతర్జాతీయ నృత్య దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. నృత్యం ఒక కళ మాత్రమే కాదు ౹ అది సంస్కృతుల్ని కలిపే వేదిక, భావాల్ని పలికించే మాధ్యమం, మానవ అనుభూతుల ఆవిష్కరణ. ఈ దినోత్సవం, నాట్య కళ గొప్పతనాన్ని గుర్తుచేస్తూ, దానికి గౌరవం కల్పించే ప్రత్యేకమైన రోజు. ఈ దినోత్సవాన్ని 1982లో యునెస్కో ఆధీనంలోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ స్థాపించింది. ఆధునిక బ్యాలెట్ నృత్యానికి పితామహుడిగా భావించే జీన్–జార్జెస్ నోవెర్రే (1727%–%1810) పుట్టిన రోజును పురస్కరించుకుని ఏప్రిల్ 29 తేదీని ఎంపిక చేశారు. నోవెర్రే నృత్యాన్ని కేవలం రూపా చిత్రాల సమాహారంగా కాకుండా, భావావేశాల్ని మిళితం చేసే కథనంగా అభివృద్ధి చేశాడు. ఆయన రచించిన "%ూవ్వతీం శీఅ ఖుఅఎఱఅస్త్ర ఖఅఎ దీుశ్రీశ్రీవ్‌ం%" నాట్యరంగంలో మైలురాయిగా నిలిచింది. అంతర్జాతీయ నృత్య దినోత్సవం ప్రధాన లక్ష్యాలు: నృత్య కళ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా చాటడం. వివిధ నృత్యరూపాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించడం. రాజకీయ, జాతీయ, సాంస్కృతిక భేదాలు లేకుండా ప్రజలను నృత్యం ద్వారా ఏకం చేయడం.నృత్యం ప్రాముఖ్యతను నలుదిశలా వ్యాప్తి చేస్తారు. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా అనేక నృత్య ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు, పోటీలు, సదస్సులు నిర్వహిస్తారు.ాట్య పాఠశాలలు, ప్రధాన నగరాల్లో జరిగే బహుళ సంస్కృతుల నృత్య ప్రదర్శనలు, కళల బంధాన్ని మరింత బలపరుస్తాయి. కొన్నిచోట్ల ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, కళాకారులను ప్రోత్సహిస్తాయి. నృత్యం కేవలం శరీర చలనం కాదుబీ అది: భావావేశాలకు ఆకారమిచ్చే నిశబ్ద భాష, శారీరక, మానసిక ఆరోగ్యానికి ఉపశమనం.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్ 9440595494**

## ప్రజాసేవలో ఘనాపాఠీ.. రారెవరూ ఆయనకు సాటి

**వావిలాల గోపాలకృష్ణయ్య వర్ధంతి**




నీతి, నిజాయతీలకు మారుపేరు, నిబద్ధతకు ప్రతిరూపం ఆయన. తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన ప్రజా నాయకుడు. రాజకీయాల విలువలకు పెద్దపీట వేసి, ప్రజాపోరాటాల్లో పాల్గొన్న చైతన్యశాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, ఉత్తమ శాసనసభ్యుడు, గ్రంథాలయోద్యమ సారథి, రాష్ట్ర తొలి అధికార భాషా సంఘం అధ్యక్షుడు, బహుగ్రంథకర్త. పోరాట యోధుడు, ప్రజా సేవకుడు. ఆజన్మ బ్రహ్మచారి, అపర భీష్ముడు. ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఖాదీ దుస్తులతో, చేతిలో ఖాదీ సంచితో నిరాడంబరంగా కనిపించే అజాత శత్రువు.ఆయన గురించి ఎంత రాసినా తక్కువే. ఆయనే ప్రజలు మెచ్చిన నేత...వావిలాల గోపాల కృష్ణయ్య. వావిలాల గోపాలకృష్ణయ్య (సెప్టెంబరు 17, 1906 – ఏప్రిల్ 29, 2003) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుడు, పద్మ భూషణ పురస్కార గ్రహీత. కళా ప్రపూర్ణ బిరుదు గ్రహీత. 1906 సెప్టెంబరు 17న గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో వావిలాల నరసింహం, పేరిందేవి దంపతులకు నాలుగో సంతానంగా జన్మించారు. పలనాడు పుల్లరి సత్యాగ్రహంలో గార్లపాటి హనుమంతరావు తదితర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యుడిగా ఉంటూ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావల్సిందేనని పట్టుబట్టారు. 1925లోనే సత్తెనపల్లిలో 'శారదానిలయం' అనే గ్రంథాలయాన్ని, వావిలాల గోపాలకృష్ణయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ హయర్ స్టడీస్ అనే సంస్థని గుంటూరు అరండల్‌పేటలో ఏర్పాటు చేశారు. 1974 – 77 కాలంలో తెలుగు అధికారభాషా సంఘం అధ్యక్షునిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘ సంయుక్త కార్యదర్శిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సివిక్ బోర్డు సభ్యుడిగా పనిచేసారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి, గెలుపొందారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం ఏర్పడటంతో ఆక్కడ పోటీ చేసి తొలి శాసన సభ్యుడిగా ప్రజలకు సేవలు అందించారు. 1952, 1955, 1962, 1972 ఎనికల్లో వరుసగా నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా గెలిచి 19 ఏళ్ల పాటు ప్రజా సేవలో నిలిచారు. ఆయన కృషి ఫలితంగానే శాతవాహన నూలు మిల్లు, ఫణిదం చేనేత సహకార సంఘం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటయ్యాయి. సమాజంలో అసమానతలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. మద్యపాన నిషేధ ఉద్యమ సంస్థ బాధ్యుడిగా, గ్రంథాలయ ఉద్యమ రథ సారధిగా, దళిత, గిరిజనోద్ధరణ ఉద్యమ నాయకుడిగా ఆయన ముందు నడిచారు. పద్మభూషణ్‌తో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలను అందుకున్నారు. ఏక సంథాగ్రాహి, తెలుగు ఆంగ్ల భాషలలో అనేక గ్రంథాలు రచించిన మేధావి. తెలుగులో నలభై అయిదు, ఆంగ్లంలో పదహారు పుస్తకాలు రచించారు. 1922లో 'శివాజీ', 1947లో మద్రాసు మంత్రివర్గమా ఎక్కడికి? 1951లో విశాలాంధ్రం, 1976–77లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం తదితర రచనలు చేశారు. పత్రికా విలేఖరిగా ప్రారంభించి ప్రజా సేవకే సర్వం త్యాగం చేసిన త్యాగశీలి, ధన్య జీవి గోపాలకృష్ణయ్య. సుదీర్ఘమైన ఆయన ప్రజా జీవిత ప్రస్థానంలో అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 'విశాలాంధ్ర' ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం. అన్నిటికన్నా అతి ముఖ్యమైనది నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కోసం ఆయన చేసిన కృషి మరువ రానిది. నాటి ప్రధాని నెహ్రూ చేత ఆ ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేయించటంలో వావిలాల కృషి మరవ లేనిది. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' అనే సత్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం వీరిని 'పద్మ భూషణ్' బిరుదుతో సత్కరించింది. చివరి రోజులలో ఆనారోగ్యానికి గురై నిమ్స్‌లో కొంతకాలం వైద్యం చేయించుకొన్న ఆయన 2003 ఏప్రిల్ 29న మరణించారు. వావిలాల శత జయంతిని పురస్కరించుకొని 2006 సెప్టెంబర్ 14వ తేదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నాటి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, నాటి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు, నాటి సహకార శాఖ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తదితరుల భాగస్వామ్యంతో సత్తెనపల్లి తాలుకా సెంటర్‌లో వావిలాల గోపాలకృష్ణయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

## సంఘ సంస్కర్త బంకుపల్లె మల్లయ్యశాస్త్రి

**బంకుపల్లె మల్లయ్యశాస్త్రి జయంతి**



బంకుపల్లె మల్లయ్యశాస్త్రి ప్రముఖ పండితుడు. . రచయిత. ప్రధానంగా సంఘసంస్కర్త. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన మల్లయ్యశాస్త్రి హైందవ సాంప్రదాయంలో ఉన్న మూఢాచారాలను పూర్తిగా వ్యతిరేకించాడు. స్త్రీ పునర్వివాహము శాస్త్రీయమని అనేక సభలలో వాదించి నిరూపించాడు. స్త్రీ విద్య ఆవశ్యకత గురించి పలు ఉపన్యాసాలు చేశాడు. తన ద్వితీయభార్యకు విద్య నేర్పించి మూడు ప్రబంధాలు, భారత భాగవత పురాణాలను నేర్పించాడు. ఆయన నేర్పిన విద్య, అందించిన ప్రోత్సాహం కారణంగా ఆమె సంగ్రహ రామాయణము, మరికొన్ని గ్రంథాలను రచించ గలిగింది. రజస్వలానంతర పురుష సంయోగార్హ కాలమే స్త్రీలకు వివాహకాలం అన్న సిద్ధాంతాన్ని ప్రకటించాడు. స్త్రీ పునర్వివాహము పూర్వాచారము కాకపోయినప్పటికి శాస్త్రీయము కాబట్టి ఆచరణీయమని వాదించాడు. సతీ శాసనము వచ్చిన తర్వాత పునర్వివాహము అవశ్యకత కలిగినదని వాదించి పత్రికలలో చర్చ కొనసాగించాడు. శారదా చట్టం ప్రతిపాదించిన కాలంలో ఆ చట్టానికి అనుకూలంగా మద్రాసు మొదలైన పలు ప్రాంతాలలో పలు సభలలో చర్చలు చేసి పండితులతో రజస్వలానంతర వివాహమే శాస్త్రీయమని అంగీకరింప చేశాడు. మల్లయ్య శాస్త్రి కుమార్తె కృష్ణవేణమ్మను శతావధాని వేదుల సత్యనారాయణశాస్త్రికి ఇచ్చి పునర్వివాహం చేశాడు. తన రెండవ భార్యవలన కలిగిన ప్రథమ కుమారుని జనన సమయంలో వారి ఆచారం ప్రకారం నల్లమేకను శక్తికి బలి ఇవ్వవలసి ఉండగా, ఆ ఆచారాన్ని విసర్జించాడు. శాఖాంతర వివాహం చేసి ఆకాలంలో ఆదర్శంగా నిలిచాడు. అస్పృశ్యత వ్యతిరేకంగా ఆంధ్రపత్రిక, త్రిలింగ పత్రికలలో వ్యాసాలు రాశాడు. మద్రాసు, నెల్లూరు, గుంటూరు, గోదావరి, కృష్ణ, విశాఖపట్నం, గంజాం మండలాలలో తిరిగి అస్పృస్యతా ప్రచారం చేశాడు. శూద్రులను తన ఇంటికి పిలిచి వారితో పాటు భోజనము చేసేవాడు. అప్పారావు అనే ఒక బ్రాహ్మణేతరుడిని తన ఇంటిలోనే ఉంచుకుని తన కుమారులతో పాటుగా చదువు సంధ్యలు చెప్పాడు. ఆయన ఆంధ్రపత్రిక, భారతి పత్రికలద్వారా ధర్మశాస్త్రములను పరిశీలించి అందలి విషయాలను సప్రమాణకంగా ప్రకటించేవాడు.

మల్లయ్యశాస్త్రి 1876వ సంవత్సరం ఏప్రిల్ 29వ తేదీ ధాత నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి నాడు పునర్వసు నక్షత్రము, తులాలగ్నములో గంజాం జిల్లా సింగుపురం గ్రామంలో తన మాతామహుని ఇంటిలో జన్మించాడు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలానికి చెందిన ఉర్లాం గ్రామం. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, గంగన్న. ఆయనది కృష్ణ యజుశ్శాఖ, ఆపస్తంబ సూత్రుడు, భారద్వాజ గోత్రుడు.

మల్లయ్యశాస్త్రి తన ఐదవ యేట తన తండ్రివద్ద వేదాధ్యయనము ప్రారంభించాడు. తరువాత ఉర్లాం జమీందారు కందుకూరి బసవరాజు ఆస్థాన పండితుడైన భళ్లమూడి లక్ష్మణ శాస్త్రి వద్ద సంస్కృతము నేర్చుకున్నాడు. తన పదహారవ యేడు వచ్చే సమయానికి పంచ.కావ్యాలు పూర్తిగా చదివాడు. తరువాత పర్లాకిమిడి రాజా వారి సంస్కృత కళాశాలలో చేరి అక్కడ భళ్లమూడి వెంకటశాస్త్రి వద్ద శృంగార నైషధము, అభిజ్ఞాన శాకుంతలము చదివాడు. తరువాత పరవస్తు రంగాచార్యుల వద్ద సిద్ధాంత కౌముది పూర్తి చేశాడు. కూరెళ్ల సూర్యనారాయణశాస్త్రి వద్ద తర్కశాస్త్రము చదువు కున్నాడు. పోకల సింహాచలం వద్ద సంగీతము నేర్చుకున్నాడు. బంకుపల్లి కామశాస్త్రి వద్ద మంత్ర శాస్త్రాన్ని అభ్యసించాడు. భళ్లమూడి దక్షిణామూర్తి శాస్త్రి వద్ద పంచదశ ప్రకరణములు, గీతాభాష్యము చదువు కున్నాడు. శ్రీకూర్మం సంస్కృత పాఠశాల పండితుడైన నౌడూరి వెంకటశాస్త్రి వద్ద మనోరమ, శబ్దరత్నములు, పారిభాషేందు శేఖరము చదివాడు. గిడుగు రామమూర్తి పంతులు వద్ద ఇంగ్లీషు చదివాడు. మంత్రశాస్త్ర విద్యలో తన సహాధ్యాయి అయిన గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద వేదాంత, మీమాంస శాస్త్రాలను నేర్చుకున్నాడు. నీలమణి పాణిగ్రాహి వద్ద సూర్యసిద్ధాంత దర్పణాలను చదివి దృక్సిద్ధ పంచాంగాలను ఐదారు సంవత్సరాలు వెలువరించాడు. మల్లయ్యశాస్త్రి తన 21వ యేట శ్రీకాకుళం హైస్కూలులో తెలుగు పండిత పదవికి 18మంది పండితులతో పోటీపడి ప్రథముడిగా నెగ్గి ఆ ఉద్యోగాన్ని సంపాదించు కున్నాడు. అక్కడ రెండు సంవత్సరాలు పనిచేశాడు. తర్వాత కొంతకాలం లుకలాం గ్రామంలో కన్నేపల్లి రామావధాని కుమారులకు సంస్కృతం బోధించాడు. ఆ తర్వాత పర్లాకిమిడి రాజా వారి ఇంగ్లీషు కళాశాలలో తెలుగు పండిత పదవిని చేపట్టాడు. బరంపురం సిటీ కాలేజీలో కూడా సంస్కృతాంధ్ర పండితుడిగా కొంతకాలం పనిచేశాడు.1912లో కలకత్తా సంస్కృత విద్యా పీఠంలో పరీక్ష ఉత్తీర్ణుడై కావ్యతీర్థ బిరుదాన్ని పొందాడు. సంస్కృతంలో సీతా కళ్యాణము, జానకీ వహ్ని ప్రవేశము అనే పురాణ హరికథలుగా వ్రాసినందుకు సంస్థానం రాజు "పురాణ వాచస్పతి" అనే బిరుదును ప్రదానం చేశాడు. ఆంధ్ర విద్యారణ్య, విద్యారత్న బిరుదులు పొందాడు. ఆయన కాశీయాత్రను ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఖరగ్‌పూర్ వద్ద 1947, సెప్టెంబరు 26న తనువు చాలించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## సమాజాన్ని ఏకం చేసే సాధనం కళ మాత్రమే !

**అంతర్జాతీయ నాట్య దినోత్సవం**

నాట్యం ఓ విశ్వ భాష. ప్రపంచ ప్రజలను ఏకం చేయగల శక్తివంతమైన సాంస్కృతిక సాధనం. నాట్యాన్ని మెచ్చని నరులుండరు. నాట్యం చేయడానికి వేదికను ఎక్కడం లేదా నాట్యాన్ని వీక్షించడానికి కళాభిమానిగా ప్రేక్షకుల్లో ఉంటూ కళను ఆస్వదించడం తరుచుగా చేస్తున్నాం. ఒక మహాద్భుత అనుభూతిని, ప్రేరణను, అమితానందాన్ని అందిస్తున్నది నాట్య కళ. వివిధ ప్రాంతాల, దేశాల ప్రజలు వేరు వేరు నాట్య రూపాలను ప్రోత్సహిస్తున్నారు లేదా ప్రచారం చేస్తూ ప్రదర్శనలు ఇస్తున్నారు. నాట్య కళ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏట 29 ఏప్రిల్ రోజున విశ్వవ్యాప్తంగా "అంతర్జాతీయ నాట్య దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ డాన్స్ డే"ను యునెస్కోతో కలిసి ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా 1982 నుంచి నిర్వహించడమ ఆనవాయితీగా మారింది. ప్రపంచ ప్రఖ్యాత నాట్య కళాకారులు జీన్స్ జార్జెస్ నవ్వేరీ జన్మదినం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.

**నాట్యకళకు 9,000 ఏండ్ల చరిత్ర:**
స్వయం ప్రకటనకు నిలువెత్తు నిదర్శనం నాట్యం మాత్రమే. దాదాపు 9,000 ఏండ్ల క్రితమే ప్రారంభమైన నృత్య కళ నేడు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజల వన్నులు పొందుతున్నది. సాంస్కృతిక సరిహద్దులు చెరుపుతూ విశ్వవ్యాప్తం కావడం, వైవిధ్యభరితమైన మానవాళిని ఒకే వేదికపైకి తీసుకురావడం, కళాభిమానులకు మానసిక ప్రశాంతతను చేకూర్చడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన నాట్యకళ ఆనందాలు పంచుతూ దేహం, మనసు, హృదయం, ఆత్మలకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. నాట్యం ద్వారా వ్యక్తిగత అభినయం, శరీర భాగాల సమన్వయం, భావోద్వేగాలను ఆకర్షణీయంగా వ్యక్తీకరించడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం జరుగుతుంది.

**భారతంలో వైవిధ్యభరిత నాట్యకళ:**
భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సువిశాల భారతంలో ఎన్నో శాస్త్రీయ, జానపద నాట్యాలు ప్రజాదరణను పొందాయి. భారత సంగీత అకాడమీ గుర్తించిన ఎనిమిది శాస్త్రీయ నృత్య కళల్లో భరతనాట్యం, కూచిపూడి, కథకుల, కథక్, ఒడిసి, మోహినీయాట్టం, మణిపురి, సత్రియాలు వస్తాయి. భారత దేశవ్యాప్తంగా 29 జానపద నాట్య కళారూపాలను గుర్తించినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో బహుళ ప్రచారం పొందిన జానపద నాట్యాల్లో విలాసిని, భామాకలాపం, వీర నాట్యం, డప్పు, తప్పెటగుళ్లు, లంబాడి, ధింసా, కోలాటం, పేరిణి, బుర్ర కథ, గుస్సాడి, చిందుల బాగోతం, బుట్ట బొమ్మలు, బోనాలు లాంటివి ఉన్నాయి. డిజిటల్ యుగంలో నాట్య కళను సజీవంగా కొనసాగించడానికి ప్రభుత్వాలు, రాజకీయ వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు చొరవను చూపాలి. నాట్యకళను యువతలో ప్రోత్సహించాలి. నాట్య కళాకారులను తగు రీతిలో గుర్తించడం, చిన్నారులకు నాట్య శిక్షణ ఇప్పించడం, నాట్య కళాశాలలను ఏర్పాటు చేయడం, నాట్య శిక్షణ ఇచ్చే గురువులను ప్రోత్సహించడం, నాట్య కళ పట్ల సమాజంలో చిన్న చూపును రూపుమాపడం లాంటి చర్యలు సత్వరమే తీసుకొని మన నాట్యకళా వారసత్వ సంపదను రాబోయే తరానికి అందించే ప్రయత్నాలు జరగాలి.

**- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వైకాపా: నిమ్మల



**ఏలూరు, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు విరీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు-అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

# మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్

**- రెండు వారాలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.. అయితే, దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనున్నట్టు- సుప్రీంకోర్టు పేర్కొంది.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ కొనసాగనుంది.. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు సంచలనంగా మారిన లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు ఎంపీ మిథున్ రెడ్డి.. మరోవైపు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది ఏపీ సీఐడీ.. దీంతో, సీఐడీ దాఖలు చేసిన కౌంటర్ ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు మిథున్ రెడ్డి తరపు న్యాయవాది.. ఇక, లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి సీఐడీ ముందు విచారణకు హాజరయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సీనియర్ అడ్వకేట్ అభిషేక సింఘ్వీ .. మిథున్ రెడ్డి విచారణ సందర్భంగా సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు అభిషేక సింఘ్వీ.. ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం విదితమే.. మద్యం స్కామ్ కేసులో మిథున్ రెడ్డిని 8 గంటల పాటు- విచారించారు సిట్ అధికారులు.. మిథున్ రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నారు.. విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టినట్లుగా తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన, ఈ వ్యవహారంలో మిథున్ రెడ్డి పాత్ర, అదాన్ డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లపై మిథున్ రెడ్డిని ప్రశ్నించినట్లు- సమాచారం.. అయితే, ఇదంతా ఓ కట్టు-కథ, గతంలో కూడా అనేక ఆరోపణలు చేశారని సిట్ విచారణ తర్వాత పేర్కొన్నారు మిథున్ రెడ్డి.. గనుల్లో అవకతవకలు జరిగాయన్నారు, ఏ ఒక్క ఆరోపణ కూడా ఇప్పటి వరకు ప్రూవ్ కాలేదన్నారు. తమ సొంత భూమిని అటవీభూమి అంటూ ఆరోపణలు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి ఫైర్ అయిన విషయం విదితమే.. మద్యం కేసు కూడా రాజకీయ వేధింపుల్లో ఒక భాగమేనన్నారు. ఇక, బెయిల్ పిటిషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇంకేవిరీ మాట్లాడలేనని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

# తిరుపతిలో ఘోరరోడ్డు ప్రమాదం

**- ఘటనా స్థలంలో ఐదుగురు దుర్మరణం**

**తిరుపతి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఐదుగురు మృతిచెందారు.. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి.. పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది.. కం-టైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు.. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9 ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో.. మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు..

# చెత్త సేకరణకు అధిక ప్రాధాన్యం

**- మంత్రి నారాయణ వెల్లడి**



**విజయవాడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** చెత్త సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ-బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడినదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతి రోజూ వస్తుందని చెప్పారు. ఏరోజు కారోజు ఈ చెత్తనంతా తొలగించాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని మంత్రి నారాయణ అన్నారు.

# కుప్పంలో మారి సమీకరణాలు

**- టీడీపీ వశమైన మున్సిపాలిటీ**

**- మున్సిపల్ చైర్మన్‌గా సెల్వరాజు ఎన్నిక**

**చిత్తూరు, ఏప్రిల్28 (ఆర్ఎన్ఎ):** చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తెలుగుదేశం పార్టీ ఇచ్చింది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినిథ్యం వహిస్తోన్న కుప్పం నియోజకవర్గం పరిధిలో ఉన్న కుప్పం మున్సిపాలిటీని టీడీపీ తన ఖాతాలో వేసుకుంది .. చివరి నిమిషంలో చోటు- చేసుకున్న అనూహ్య పరిణామాలతో టీడీపీ ఖాతాలోకి కుప్పం మున్సిపల్ చైర్మన్ పీఠం చేరిపోయింది.. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక చివరి నిమిషంలో.. వైసీపీ నుండి టీ-డీపీ గూటికి చేరుకున్నారు నలుగురు కౌన్సిలర్లు.. దీంతో.. టీడీపీకి మద్దతు తెలిపిన సభ్యుల సంఖ్య 15 మందికి చేరింది.. 6 వార్డు నుంచి ప్రానిథ్యం వహిస్తోన్న వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.. కుప్పం మున్సిపాలిటీ- తమ ఖాతాలో పడడంతో.. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.. కుప్పం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వేళ చివరి నిమిషంలో వైసీపీకి షాక్ ఇచ్చారు కౌన్సిలర్లు.. వైసీపీ నుండి టీ-డీపీలో చేరారు నలుగురు కౌన్సిలర్లు.. టీ-డీపీకి 14 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపగా.. వైసీపీ నుండి ఎనిమిది మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరు అయ్యారు.. మొత్తం 14 కౌన్సిలర్లు.. ఎమ్మెల్సీ ఓటు- కలసి 15 ఓట్లతో కుప్పం మున్సిపాలిటీ- చైర్మన్ ఎన్నికలో విజయం సాధించింది టీ-డీపీ.. 5వ వార్డుకు చెందిన వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.. దీంతో.. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.



# గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు

- **పోర్టు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు**
- **మార్చి 2026 నాటికిపూర్తి చేసేలా లక్ష్యం**
- **మచిలీపట్లనం పోర్టు పనులు పరిశీలించిన మంత్రులు**

**మచిలీపట్నం, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రులు అన్నారు. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోందన్నారు. పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటా యన్నారు. మచిలీపట్నంలో పోర్టు పనులను మంత్రులు కొల్లు రవీంద్ర , బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోర్టు నిర్మాణ స్థితిని మంత్రులకు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ క్రమంలో సోమవారం మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి విరీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నాలుగు బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోర్టు పనులపై ఎప్పటికప్పుడు సవిరీక్ష చేస్తున్నారని, మరోవైపు బందరులో టూరిజం హబ్ ఏర్పాటు పనులు చేస్తున్నామని, సర్యూట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితి పొడిగింపు చేశాం అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని, హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని మంత్రి చెప్పుకొచ్చారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బీసీ జనార్థన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షించారు. మార్చి 2026 నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేయాలనే లక్ష్యేంతో 2వ సారి కాలపరిమితి పొడిగింపు చేశాం. దాదాపు రూ.3500 కోట్లతో ఈ 9 ఫిషింగ్ హార్బర్లు అన్ని పూర్తి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌ల పురోగతిపై మేము ప్రతీ నెలా సవిరీక్షలు చేస్తున్నాం. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. మార్చి 2026కు ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేస్తాం. సీ మౌత్ సమస్యపై టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం. అది వచ్చే 45 రోజుల్లో వస్తోంది, వచ్చిన తర్వాత సీ మౌత్‌ను కూడా పూర్తి చేస్తాం' అని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి చెప్పారు.

# బొబ్బిలి మున్సిపాలిటీపైనా అవిశ్వాసం

**నేడు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్**

**బొబ్బిలి, ఏప్రిల్28(ఆర్ఎన్ఎ):** వరుసగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను కైవస చేసుకుంటున్న కూటమి నేతలతు విజయనగరం జిల్లా బొబ్బిలి పురపాలక సంఘం పైనా కన్నేశారు. తాజాగా చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావుపై అవిశ్వాస తీర్మానం ఖరారైంది. మంగళవారం ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి చైర్మన్, వైస్ చైర్మన్, కౌల్సిలర్లు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సమాచారం అందించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. బొబ్బిలి కౌన్సిల్‌కు మొత్తం 31 మంది సభ్యులు ఎన్నిక కాగా.. ఒకరు మృతి చెందారు. ప్రస్తుతం కొనసాగుతున్న 30 మంది సభ్యుల్లో 10 మంది తెదేపా, మిగిలిన 20 మంది వైకాపా కౌన్సిలర్లు ఉన్నారు. వైకాపా కౌన్సిలర్లలో 10 మంది ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత చైర్మన్ మురళీ కృష్ణారావుకు వ్యతిరేకంగా వీళ్లంతా ఓటింగ్‌కు సిద్ధమయ్యారు. వైకాపా అసమ్మతి వర్గం మద్దతుతో కూటమి సంఖ్యా బలం 20కి చేరింది. దీంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు కూటమి సిద్ధమైంది. ఈ నెల 2న జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌కు అవిశ్వాస తీర్మాన నోటీ-సు అందజేశారు. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక శిబిరాల నుంచి వైకాపా, కూటమి కౌన్సిలర్లు పురపాలక కార్యాలయానికి రానున్నారు.

# ప్రభుత్వ విధానాలు ఎండగట్టేలా ప్రజల్లోకి పార్టీ ప్రతినిధులకు సజ్జల సూచన

**అమరావతి,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ):** పార్టీ ఆలోచనలు, విధానాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రత్యర్థులకు దీటుగా ఎలా తీసుకెళ్లాలనే అంశాలను అర్థం చేసుకుని ముందుకెళ్లాలని వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధికార ప్రతినిధులతో సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రధాన కార్యదర్శులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పూడి శ్రీహరి పాల్గొన్నారు. మీడియా ద్వారా ప్రజలను భ్రమల్లో పెట్టి బలమైన అత్యంత శక్తిమంతమైన దురాలోచన చేయగలిగే ప్రత్యర్థిని ఎదుర్కొంటున్నామని సజ్జల తెలిపారు. ప్రతి అంశంపై అవగాహన పెంచుకుంటే స్మార్ట్‌ఫోన్ సాయంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లొచ్చని తెలిపారు. పార్టీ అధికార ప్రతినిధులుగా అవగాహన అవసరమని, చంద్రబాబు ఏమి చేసినా చారిత్రక అవసరం అన్నట్లు- మీడియాతో ప్రచారం చేస్తున్నారని, ఎక్కువగా ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు పెట్టు-కుని ఫేక్ ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. వక్ఫ్ బిల్లును వైసిపి వ్యతిరేకించిందని, దాన్ని కూడా తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. అనేక స్కాములు చేస్తూ ఆధారాలు ఉన్నా వాటిని బయటకు రానీయకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రాజెక్టులు వచ్చినా రాకపోయినా అడ్వాన్సులు పేరిట దోచుకుంటున్నారని ఆరోపించారు. అపోహలు, అనుమానాలతో వైసిపికి దూరమైన వారిని దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పేరుతో చంద్రబాబు ఆడుతున్న వికృత క్రీడను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని వైసిపి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి అన్నారు. ప్రజా తీర్పుతో గెలిచిన వారిని పార్టీ ఫిరాయించేలా చేసి పదవులు దక్కించుకుంటే వాటికి విలువ ఉంటు-ందా? అని ప్రశ్నించారు. కుప్పంలో బలం లేకపోయినా టిడిపి గెలిచిందంటే అంతకంటే అన్యాయం మరొకటి లేదని అన్నారు. దౌర్జన్యాలు, దాడులతో వైసిపి నాయకులను బెదిరిస్తున్నారన్నారు.

# టీడీపీ ఖాతాలో పడ్డ గుంటూరు మేయర్

**- మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ప్రమాణం**

**గుంటూరు, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా కోవెలమూడి రవీంద్ర విజయం సాధించారు.. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థిగా మేయర్ ఎన్నికల బరిలోకి దిగిన కోవెలమూడి రవీంద్ర.. 34 ఓట్లతో గెలుపొందరు.. కోవెలమూడి రవీంద్రకు అనుకూలంగా 34 ఓట్లు- రాగా.. వైసీపీ తరపున పోటీకి దిగిన అచ్చాల వెంకట రెడ్డికి 27 ఓట్లు మాత్రమే వచ్చాయి.. దీంతో.. గుంటూరు మేయర్ ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో.. మేయర్ గా కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు.. మేయర్ ఎన్నిక సందర్భంగా కార్పొరేషన్ వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిల్ లో మొత్తం 63 మందిలో 32 ఓట్లు సాధిస్తే మేయర్ పీఠం దక్కించుకోవచ్చు. కానీ, కూటమి అభ్యర్థిగా 34 ఓట్లు- వచ్చాయి.. దీంతో టీ-డీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది.. ఆ తర్వాత కోవెలమూడి రవీంద్రతో మేయర్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. గుంటూరు మేయర్ ఎన్నికపై కృష్ణా- గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రత్యేక సమావేశం ద్వారా జీఎంసీ కొత్త మేయర్ గా టీ-డీపీకి చెందిన కోవెలమూడి రవీంద్ర ఎన్నికవడం సంతోషంగా ఉంది అన్నారు.. టీ-డీపీలో మొదటినుంచి కష్టపడిన వ్యక్తి కోవెలమూడి.. అలాంటి వ్యక్తి మేయర్ అవకాశం పార్టీ ఇవ్వడం అందరికీ ఆనందంగా ఉందన్నారు.. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మేయర్ గా కోవెలమూడి రవీంద్ర గెలవడం ఆనందంగా ఉందన్నారు.. గత ఇరవై ఏళ్లుగా కోవెలమూడి పార్టీకోసం కష్టపడ్డారు. నిజమైన కార్యకర్తకు పదవి లభించింది. అభివృద్ధిలో ముందుకువెళ్లాలన్నదే మా లక్ష్యం. ఈ మార్పు. ఎమ్మెల్యేలు, ఎంపీ, కార్పోరేటర్లు అందరం కలిసి గుంటూరు అభివృద్ధికి కలిసిమెలిసి పనిచేస్తామని వెల్లడించారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్..

# మరికొన్ని నామినేటెడ్ పోస్టుల భర్తీ

**- డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్ల నియామకం**

**అమరావతి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. 10 జిల్లాలకు సహకార బ్యాంకు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల (డీసీఎంఎస్) చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం డీసీసీబీ చైర్మన్‌గా శివ్వల సూర్యనారాయణ (తెదేపా), విశాఖ డీసీసీబీ చైర్మన్‌గా కోన తాతారావు (జనసే) నియమితులయ్యారు.డీసీసీబీ చైర్మన్లుగా నియమితులు అయిన వారిలో విజయనగరం - కిమిడి నాగార్జున (తెదేపా), గుంటూరు - మాకినేని మల్లికార్జునరావు (తెదేపా),కృష్ణా - నెట్టెం రఘురామ్ (తెదేపా), నెల్లూరు - ధనుంజయరెడ్డి (తెదేపా), చిత్తూరు - అమాస రాజశేఖర్‌రెడ్డి (తెదేపా), అనంతపురం - కేశవరెడ్డి (తెదేపా), కర్నూలు - డి.విష్ణువర్ధన్‌రెడ్డి (తెదేపా), కడప - బి.సూర్యనారాయణ రెడ్డి (తెదేపా) ఉన్నారు. డీసీఎంఎస్ చైర్మన్లుగా శ్రీకాకుళం - అవినాష్ ఛౌదరి (తెదేపా), విశాఖ - కొట్ని బాలాజీ (తెదేపా), విజయనగరం - గొంప కృష్ణ (తెదేపా), గుంటూరు - వడ్రాణం హరిబాబు (తెదేపా), కృష్ణా - బండి రామకృష్ణ (జనసేన), నెల్లూరు - గొనుగోడు నాగేశ్వరరావు (తెదేపా), చిత్తూరు - సుబ్రమణ్యం నాయుడు (తెదేపా), అనంతపురం - నెట్టెం వెంకటేశ్వర్లు (తెదేపా), కర్నూలు - జి.నాగేశ్వరయాదవ్ (తెదేపా) కడప - యర్రగుండ్ల. జయప్రకాశ్ (తెదేపా) ఉన్నారు.


## బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV

రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్డి పూణే 411035
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఈశ్వర టవర్స్ 221111 1వ అంతస్తు మావుళమ్మ టెంపుల్ సెంటర్ దగ్గర యాక్సిస్ బ్యాంక్ భీమవరం ఆంధ్రప్రదేశ్ 534201.
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు 570 ఎన్‌జిఓ కాలనీ 2వ క్రాస్ రోడ్ పవర్ ఆఫీస్ ఎదురుగా కర్నూల్ రోడ్ ఒంగోలు ఆంధ్రప్రదేశ్ 523001

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలను కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్") ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్-8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు) తనఖాదారు(లు) హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేదీ & సెక్షన్ 13(2) క్రింద బకాయి మొత్తం & స్వాధీనత తేదీ |
|---|---|---|
| LAN: P519PBL6088223<br>1. మెస్సర్స్ శ్రీనివాస రైస్ అండ్ జనరల్స్ మరియు ప్రొప్రైటర్ కటకం శ్రీనివాసు, నివాసం: 5-257/1, తూర్పుతాళ్లు సెంటర్, లక్ష్మీ వారం మార్కెట్ రోడ్, తూర్పుతాళ్లు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534280 మరియు డి నం. 3-9/1 అసెస్‌మెంట్ నెం. 497 ఆర్ ఎస్ నెం. 49/1 తూర్పుతాళ్లు గ్రామం మరియు గ్రామపంచాయతీ, నర్సాపురం మండలం ప.గో.జిల్లా, అం.ప్ర. 534280<br>2. కటకం నిర్మలజ్యోతి & 3. కటకం శ్రీనివాసు, క్రమ సంఖ్య. 2&3 చిరునామా: డి.నెం.-3-9/1 సిరం వారి మెరక తూర్పుతాళ్లు నరసాపురం పశ్చిమ గోదావరి ఆంధ్రప్రదేశ్ 534280 | అం.ప్ర. 534280, ప.గో.జిల్లా, నర్సాపురం మండలం, తూర్పుతాళ్లు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్ ఎస్ నెం. 49/1, అసెస్‌మెంట్ నెం. 497 డి.నెం. 3-9/1 లోని కామన్ ఏరియా (218 చ.గ.ల విస్తీర్ణము)లో దామాషా వాటాతో యావదాస్తి. సరిహద్దులు:-<br>తూర్పు: సిరం కృష్ణారావు స్థలం,<br>ఉత్తరం: సిరం రమేష్ స్థలం,<br>పశ్చిమం: రోడ్డు,<br>దక్షిణం: సిరం సత్యానందం స్థలం. | 15.01.2025<br>రూ. 21,26,230/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల ముప్పై మాత్రమే)<br>స్వాధీనత తేదీ 23.04.2025 |
| LAN: P564PBL8886210<br>1. మంజునాథ ట్రేడర్స్ మరియు ప్రొప్రైటర్ చైతన్యబాబు నివాసం: ఐజి 1 385 హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఒంగోలు ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523001 మరియు ఎంఐజి 1 ఇం.నెం. 384 & 385 ఎం సిడి నెం.35-3-69/370 384 & ఎం సిడి నం. 35-3-69/370/385, ఎస్ నెం. 81, 84, 85, 86, 88, 89, 91 మామిడిపాలెం ఒంగోలు, ఎస్ఆర్ఓ ఆంధ్ర ప్రదేశ్ 523001.<br>2. పావులూరి నాగజ్యోతి తండ్రి శ్రీనివాసరావు పావులూరి<br>3. వివిఎస్ చైతన్యబాబు తండ్రి ప్రభాకర్‌బాబు<br>క్ర.సం. 2&3 చిరునామా: నివాసం: ఎంఐజి 1 385 హౌసింగ్ బోర్డ్ కాలనీ ఒంగోలు ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523001 | ఆంధ్ర ప్రదేశ్- 523001, ఎస్ఆర్ఓ ఒంగోలు, మామిడిపాలెం, ఎంఐజి 1 ఇం.నెం. 384 & 385 ఎ సిడి నం. 35-3-69/370/384 & ఎంసిడి నం. 35-3-69/370/385 ఎస్ నం. 81, 84, 85, 86, 88, 89, 91 మరియు కామన ఏరియా (మొత్తం విస్తీర్ణము 234.66 చ.గ.ల ఏరియాలో)లలో దామాషా వాటాతో పాటు యావదాస్తి. సరిహద్దులు:- ఐటం 1: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఎంఐజి 1 ఇం.నం. 375, ఉత్తరం: ఎంఐజి 1 ఇం.నం. 383, దక్షిణం: ఎంఐజి 1 ఇం.నం. 385, ఐటం 2: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఎంఐజి 1 ఇం.నెం. 374, ఉత్తరం: ఎంఐజి 1 ఇం.నెం. 384, దక్షిణం: ఎంఐజి 1 ఇం.నెం. 386. | 10.01.2025<br>రూ. 57,04,648/- (రూపాయలు యాభై ఏడు లక్షల నాలుగు వేల ఆరు వందల నలభై ఎనిమిది మాత్రమే)<br>స్వాధీనత తేదీ 25.04.2025 |

తేదీ: 29-04-2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# తిరుమలలో చెప్పుల తిప్పలకు చెక్

- **ర్యాక్ నంబర్ ఆధారంగా చెప్పులు భద్రం**
- **టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి**



**తిరుమల,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ):** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళే భక్తులు ఎవరూ చెప్పులు ధరించరు. తిరు మాఢ వీధులలో కూడా భక్తులు చెప్పులు వేసుకుని నడవరు. శ్రీవారి ఆలయ పరిసరాలు, అన్నదానం ప్రాంతాలను భక్తులు అంత పవిత్రంగా భావిస్తారు. దీంతో తిరుమల వచ్చిన భక్తులకు చెప్పులు ఎక్కడ వదలాలి అన్నది పెద్ద టాస్క్ అని చెప్పాలి. అందుకోసం తిరుమలలోని పలు రద్దీ ప్రాంతాలలో టీటీడీ చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేసింది. రాంబగీచా, అన్నదానం, ఏటీసీ సర్కిల్, కళ్యాణకట్ట తదితర ప్రాంతాలలో చెప్పుల స్టాండ్?లు ఉన్నాయి. అయినా తిరుమలలో చాలా ప్రాంతాలలో చెప్పులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. చెప్పుల స్టాండ్లు చూస్తే అదో పద్మవ్యూహాన్ని తలపిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. అక్కడ చెప్పులు వదలడమేగాని తిరిగి వాటిని మనం కనుక్కోవడం అసాధ్యం. ఈ చెప్పుల సమస్యపై టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి దృష్టి సారించారు. చెప్పుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఆలోచించారు. ప్రస్తుతం టీటీడీ ఉచిత లగేజి కౌంటర్‌లో ఉపయోగించే ఆర్ఎఫ్ఐడి సిస్టం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఏటీసీ సర్కిల్‌లో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కౌంటర్ పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల చెప్పులు వదిలి వెళ్లేటప్పుడు వారి ఫోటోతోపాటు మొబైల్ నెంబర్ ఫీడ్ చేసి స్లిప్ ఇస్తారు. చెప్పులను ఆర్ఎఫ్ఐడి ఉన్న బ్యాగ్ లో వేసి ర్యాక్ నెంబర్ ఆధారంగా స్కాన్ చేసి భద్రపరుస్తారు. భక్తులు దర్శనం అయ్యాక తిరిగి వచ్చి స్లిప్ చూపిస్తే స్కాన్ చేసి కౌంటర్‌లో, ఏ వరుసలో ఏ ర్యాక్‌లో ఆనంబర్ గల చెప్పులు ఉన్నాయో ఈజీగా గుర్తించి భక్తులకు తిరిగి అందిస్తున్నారు సిబ్బంది. అటు భక్తులను, ఇటు టీటీడీ సిబ్బంది నుంచి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 98 శాతం మంది భక్తులు తమ చెప్పులను తిరిగి తీసుకువెళుతున్నా మని చెప్పారు. దీంతో నూతన విధానం విజయవంతంగా అమలవుతోందని, మరో నాలుగు ప్రాంతాలలో తరహాలో చెప్పుల కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి తెలిపారు.

# జీవీఎంసీ మేయర్‌గా పీలా ఏకగ్రీవం

**ఎన్నికను బహిష్కరించిన వైసీపీ**

**విశాఖపట్టణం, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ మేయర్‌గా టీడీపీకి చెందిన పీలా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. శ్రీనివాసరావు పేరును జనసేన ప్రతిపాదించగా.. బీజేపీ బలపరిచింది.. పీలా అభ్యర్థిత్వాన్ని ముక్తకంఠంతో ఆమోదించింది కౌన్సిల్.. ఇక, మేయర్ ఎన్నికలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది.. నూతన మేయర్ పీలా శ్రీనివాసరావుతో ప్రమాణం చేయించారు విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్.. దీంతో, ఏపీలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీపై జెండా ఎగరేయాలన్న టీ-డీపీ కల ఎట్టకేలకు నెరవేరింది. ఏడాది కాలపరిమితి కోసం జరుగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించారు.. మేయర్ అభ్యర్థిగా లీడర్ పీలా శ్రీనివాస్ పేరును టీ-డీపీ అధిష్టానం ఖరారు చేసింది. పార్టీ బీఫార్మ్ ను పీలాకు అందజేశారు నగర పార్టీ అధ్యక్షుడు గండిబాబ్జీ. ఈ రోజు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది.. 98 వార్డులతో వున్న మహా విశాఖ నగర పాలక పీఠం దక్కించుకోవడం రాజకీయ పార్టీలు కీలకంగా భావిస్తాయి. 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి వున్న స్టీల్ సిటీ- పై పట్టు- సాధించాలంటే మేయర్ పీఠం కీలకం. తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి విశాఖ కంచుకోటే అయినప్పటికీ స్థానిక సంస్థలపై ఆజిమాయిషీ చేసే ఛాన్స్ లభించలేదు. 2011లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 వార్డులు గెలుచుకుని మేయర్ పీఠం దక్కించుకుంది. నలుగురు ఎమ్మెల్యేల బలం వుండి కూడా టీడీపీ 28 స్థానాలకు పరిమితం అయింది. ఇక, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లోకల్ బాడీస్ నాయకత్వం మార్పు అనివార్యం అయింది. ఆ జాబితాలో జీవీఎంసీ చేరగా అనూహ్యమైన రాజకీయ పరిణామాలు, క్యాంప్ రాజకీయాలు జరిగాయి. వైఎస్సార్సీపీ, కూటమి పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మ్యాజిక్ ఫిగర్ 74 కోసం ఆఖరి నిముషం వరకు ఊగిసలాట కొనసాగడంతో ఫలితం తీవ్ర ఉత్కంఠకు గురిచేసింది. మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె, 6వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీ ప్రియాంక ఓటు-తో కూటమి అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నాలుగేళ్ల గ్రేటర్ విశాఖ మేయర్ గా పనిచేసిన గొలగాని హరివెంకటకుమారి పదవిని కోల్పోయారు. ఇక, డిప్యూటీ- మేయర్ జియ్యాన్ని శ్రీధర్ పైన నో కాన్ఫిడెన్స్ మోషన్ సక్సెస్ చేసింది కూటమి. దీంతో మేయర్, డిప్యూటీ- మేయర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ముందుగా మేయర్ ఎలక్షన్ జరుగుతుంది. మొదటి నుంచి ప్రచారంలో వున్న పీలాశ్రీనివాస్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఉత్త రాంధ్ర పర్యటనలో ముఖ్యమంత్రి దగ్గరకు పీలాను తీసుకు వెళ్లిన ఎమ్మెల్యేలు ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం లభింపజేసుకున్నారు. ఈ రోజు పీలా శ్రీనివాసరావును ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నుకున్నారు.

# కూటమి ఖాతాలో తుని మున్సిపాలిటీ

**చైర్‌పర్సన్‌గా నార్ల భువన సుందరి ఎన్నిక**

**కాకినాడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలోని పెద్దదైన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మొదలు..పలు మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు.. కూటమి ఖాతాలో పడిపోతు న్నాయి.. ఇప్పుడు కాకినాడ జిల్లా తుని మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది.. ఎన్నికల అధికారి సమక్షంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది.. ఎన్నికకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిన 17 మంది హాజరు అయ్యారు.. వైసీపీలో ఉన్న 11 మంది కౌన్సిలర్లు ఎన్నికకు దూరంగా ఉన్నారు.. దీంతో, చైర్‌పర్సన్ గా నార్ల భువన సుందరిని, వైస్ చైర్మన్ గా ఆచంట సురేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సభ్యులు.. ఎన్నిక అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు.. ఎమ్మెల్యే యనమల దివ్య సమక్షంలో బాధ్యతలు చేపట్టిన చైర్మన్ భువన సుందరి, వైస్ చైర్మన్ ఆచంట సురేష్.. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి కౌన్సిలర్లు టీ-డీపీలో చేరారని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కూటమి లక్ష్యం అని.. చైర్మన్ ఆధ్వర్యంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చి అభివృద్ధి దిశగా కృషి చేస్తామని అన్నారు తుని ఎమ్మెల్యే యనమల దివ్య.

### స్కానింగ్ సెంటర్ల

# దోపిడీకి అడ్డుకట్ట వేయండి



రాష్ట్ర వ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు,వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్ లు అమాయక ప్రజలను నిట్ట నిలువునా ముంచుతూ కొట్లాధి రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తూ వున్నారు. మన రాష్ట్రము లోని నగరాలలో,పట్టణాలు,మండలాల లో వీరి అవినీతి కి అడ్డు అదుపు లేదు.వివిధ సీజన్ లలో ప్రజలు ముఖ్యంగా మలేరియా,డెంగీ,టైఫాయిడ్,తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ యం. డి డాక్టర్ లను ఆశ్రయించడం తో ప్రతీ వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్ని రకాల పరీక్షలు చేయాలని తమకు అనుకూలంగా వున్న ప్రైవేట్ ల్యాబులు,కి పంపుతూవున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఆటు డాక్టర్లకు తమ తమ ల్యాబు ల నుండి కమీషన్ పొందుతూ వున్నారు.పరీక్షలు లో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్న కనీసం అయిదు వందల నుండి రెండు వేల రూపాయల మందులు రాస్తూ అటు మెడికల్ షాపులలో ఆదాయాన్ని కూడా పొందుతూ వున్నారు.కోన్ని ల్యాబ్ లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్త కణాలు ప్లేట్ లెట్స్ సంఖ్య తక్కువగా ఉన్నట్లు మరికొన్ని పెద్ద ఆసుపత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికం గా వున్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తూ వున్నాయి.ఆయా ల్యాబ్ లలో వానిని చూసి నిర్ధారించే పాథాలజీ డాక్టర్లు,మరియు ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రామాణికం గా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ వున్నారనే ఆరోపణలు విన వస్తూ వున్నాయి. సర్కారు ఆదేశాలను తుంగలో తొక్కి వారు రోగుల్లో భయాన్ని. కల్గిస్తూ అక్రమంగా అందిన కాడికి దోచుకుంటూ వున్నారు.అవసరం లేకున్నా డాక్టర్లు స్కానింగ్ తప్పని సరని రోగులను కోరుతూ బలవంతం గా చేయిస్తూ వున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్,ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేశారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకుండా సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్యుల జేబు చిల్లు పడుతుంది. అయితే ఇది ఈ దోపిడీ పర్వం పై ప్రజల ఇబ్బందుల పై గతంలో అధికారులుస్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలనుసైతం తుంగలో తొక్కుతున్నారు.నియమ నిబంధనలనుసైతం పెడచెవినపెడుతూ స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్ లను నిర్వహిస్తున్నారు. రాష్ట్రం లోని ప్రముఖ స్కాన్ సెంటర్ లలో,ల్యాబ్ లలో అడ్డగోలు బిల్లులను తీసుకుంటూ ఆర్థిక దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీ బిల్లులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తూ వున్నాయి.. కోట్లాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం ఇటు ప్రజలను అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ లోపం తూతూ మంత్రంగా కనబడుతుంది. ఇక సంబంధిత అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో అలవాటుపడి ఎవరికీ ఏ మైతే తమకేంటి, తమజేబులు నిండితే చాలుఅన్నట్లుగా వ్యవహరిస్తుండడం అత్యంత దారుణమైన సిగ్గుచేటు చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు.తెలుగు రాష్ట్రా లలో అన్ని జిల్లాలలో,పట్టణ కేంద్రాలలో వున్న స్కానింగ్ సెంటర్స్,ప్రైవేట్ ల్యాబ్ లలో జరుగుతూ వున్న ఈ మోసాన్ని ప్రభుత్వము, సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారం కి అడ్డు కట్ట వేయాల్సిన భాధ్యత ఎందగానో వుంది.

**-కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా.9848445134.**

# మోడీ యుద్ధ విధానం మనకు నిజంగా సహాయపడుతుందా?



మోడీ ప్రభుత్వం హిందువులపై “ఉగ్రవాద” దాడులకు ప్రతీకారం తీర్చుకునే పేరుతో దూకుడు విధానాలు అనుసరిస్తోంది. ఇండస్ నది నీటిని అడ్డుకోవడం ద్వారా పాకిస్థాన్ రైతు కుటుంబాలను బాధపెట్టడం వల్ల భారతీయ హిందువులకు ఏమైనా ప్రయోజనం కలుగుతుందా? లేక ఈ యుద్ధసదృశ విధానాలకు హిందువులే ప్రధాన బాధితులవుతారా?కాశ్మీర్‌లో తీర్థయాత్రకు వెళ్లిన హిందూ భక్తుల మరణాలకు కేంద్ర ప్రభుత్వ తప్పక భాధ్యత వహించాలి. ఈ విషయంలో ముందుగానే ఇంటిలిజెన్స్ డిపార్ట్మెంట్ భద్రతా దళాలకు సమాచారం ఇచ్చి, హెచ్చరికలు జారీ చేసినా, ఆ సమాచారాన్ని సీరియస్ గా తీసుకోకుండా రొటీన్ హెచ్చరికగా భావించి 2000 టూరిస్టు లు సందర్శించే ప్రాంతంలో కనీసం ఒక,రిద్దరు బీట్ కానిస్టేబుళ్లు కూడా లేకపోవడం భద్రతా వైఫల్యం కాదా? నిజాన్ని ఒప్పుకోవడానికి కూడా ధైర్యం కావాలి.కేంద్ర ప్రభుత్వం తమ భాధ్యతా వైఫల్యాన్ని ఒప్పుకోకపోగా బుకాయించటం దేనికి ? బదులుగా ఈ కీలక సమయంలో, మన ప్రధాని మోడీ మౌనంగా ఉన్నారు. బాధ్యతాయుత ప్రభుత్వం తన తప్పులను ఒప్పుకొని లోపాలను సవరించుకోవాలి. ఇతరులను నిందించడం వల్ల భద్రతా బాధ్యతను నిర్లక్ష్యం చేసిన తప్పు తొలిగిపోదు.ఇప్పటికే దాడి జరిగి ఆరు రోజులు గడుస్తున్నా మోడీ ప్రభుత్వం తమ భద్రతా వైఫల్యంపై బాదితులకూ,దేశ ప్రజలకు కించిత్తు విచారం వ్యక్తం చేయలేదు. బాధ్యతాయుత నాయకుడు పహల్గామ్‌లో జరిగిన దాడి కారణాలను విచారించి ప్రజలకు వివరాలు తెలపాలి. బదులుగా,” ఇండస్ నది నీటిని నిలిపివేస్తాం- పాకిస్థాన్ రైతులను నాశనం చేస్తాం” అనే ప్రకటనల వల్ల ఇరుదేశాల ప్రజలు మధ్య భావోద్వేగాలు పెరగటం, టీవీల్లో, సోషల్ మీడియాలో అదుపు తప్పే చర్చలు,వాదనలు తప్ప ఏలాంటి ప్రయోజనం లేదు.

సింధూ జలాలను పాకిస్తాన్‌కు చేరకుండా చేయగలమా?

నదీ జలాల విషయంలో భారత్, పాకిస్తాన్ లు అంతర్జాతీయ ఒప్పందాలు, అంతర్జాతీయ చట్టాల ఆధారంగా చేసుకున్నారు.ఇరు పక్షాలు ఈ ఒప్పందంలో నియమాలకు లోబడి ఉండాలి.ఏకపక్ష నిర్ణయాలు ఆచరణలో చెల్లవు. వివాదాల్లో ఏక పక్షంగా ఉల్లంఘన జరగదు. వీటికి అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు అవసరం ఉంటుంది. పైగా సింధూ నది పరీవాహక ప్రాంతంలో సుమారు 5 వేల టీఎంసీల నీరు ఉంటుంది. ఈ నీరు హిమాలయాల్లో మంచు కరగటం వల్ల నిరంతరం ప్రవహిస్తూంది. ఒక్క వేసవిలో కొద్దిగా ప్రవాహం తగ్గుతుంది.పైగా అంత నీరు నిలువచేసే ఆనకట్టలు, గుట్టలో, రాళ్ళలో, లోయల్లో నిర్మించటానికి కనీసంగా 10-15 ఏళ్ళు సమయం పడుతుంది.కనీసం 30 చిన్న, చిన్న డ్యాములు నిర్మించాలి.అనేక జల విద్యుత్ ప్రాజెక్టులు అక్కడ నిర్మించాలి. ఆ పర్వతాలను తవ్వి నదులను మళ్ళించే అనేక సొరంగాలు కూడా నిర్మించాల్సి ఉంటుందని సైనిక ఇంజనీరింగ్ నిపుణుల అభిప్రాయం. పైగా వీటి నిర్మాణ, నిర్వహణకు అపార ధనరాసులు కావాలి.ఇప్పుడు ఉన్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో ప్రపంచ బ్యాంకు నిధులు ఇచ్చే పరిస్థితులు లేవు. భారత ఆర్థిక పరిస్థితులు పైకి చెప్పుకున్నంత ఆశాజనకంగా లేదు అని ఇటీవల ఆర్బీఐ నివేదిక వెల్లడించింది. ఇలాంటి ప్రాజెక్ట్ లకు లక్షల కోట్లు కావాలి సాధ్యమేనా?.ఇంత చేసినా సింధూ నది పరీవాహక ప్రాంతం ప్రాంతాలు భూకంపం వచ్చే జోనులో ఉన్నాయట. ఏదైనా ప్రమాదం జరిగితే ముంపుకు గురయ్యే ప్రాంతాలు లక్ష చదరపు కిలోమీటర్లు వ్యాపించి ఉంటుందట.ఇంత భారం భారత్ భరించ గలదా? ప్రాణ నష్టం కూడా ఊహించలేము. పహల్గామ్ దాడి వెనుక పాకిస్థాన్ ఉంటే, ఐక్యరాష్ట్ర సమితిలో ఆధారాలు సమర్పించి ప్రపంచానికి నిరూపించాలి. ఒంటరిగా చర్యలు తీసుకోవడం అంతర్జాతీయ నదీజల చట్టాలను ఉల్లంఘించడం సాధ్యమా? మనకు -చైనాకూ అనేక బార్డర్ సమస్యలు ఉన్నాయి. చైనా రోజూ మనం సరిహద్దుల్లో కాపు కాసి సరిహద్దు సమీప గ్రామీణ రైతులపై అనేక సార్లు కాల్పులు జరిపి అనేకులను చంపింది.పైగా ఇలాగే చైనా కూడా బ్రహ్మపుత్ర నది విషయంలో ఏకపక్ష చర్యలు తీసుకుంటే మనం సహిస్తామా? “బలం కలిగిన వాడిదే రాజ్యం అంటే...ఆదేం ...న్యాయం?” అనే ప్రశ్న వస్తుంది. ఇది సరైనది కాదు.పైగా అన్యాయం కూడా.“ఇండస్” లో నీటిని నిలిపివేస్తే, పాకిస్థాన్ రైతుల పంటలు ఎండిపోతాయి, వారిలో ఆగ్రహం వ్యక్తం అవుతుంది.మరో మార్గం లేక పాకిస్తాన్..తన ప్రజలను రెచ్చగొట్టి “మనకు నీళ్ళు రాకపోవడానికి కారణం భారత్” అంటూ వారిని ఉగ్రవాద సమూహాల వైపు నెట్టవచ్చు.అప్పుడు ప్రజలు ఎన్నుకున్న పాకిస్థాన్ పార్లమెంటరీ వ్యవస్థను కుప్ప కూల్చి, ఉగ్రవాదులతో చేతులు కలిపి మొత్తం పాకిస్తాన్ ఉగ్రవాద దేశంగా మార్చవచ్చు.ఇప్పుడు పాకిస్తాన్ లో ఉన్న కొద్దిపాటి ఉగ్రవాదులతోనే మనకు ఇంత తలనెప్పిగా ఉంది. ఇంకా పాకిస్తాన్ నీటి కోసం ఉగ్రవాద దేశంగా మారితే ఏలా ? ఇది భారత్ కోరుకునే పరిణామమేనా? ఇప్పటికే ఆరెస్సెస్ ప్రభావంలోని మోడీ ప్రభుత్వం అసహనంతో ఉంది. 100 సంవత్సరాల ఆరెస్సెస్ హిందూ రాష్ట్ర లక్ష్యాన్ని ఇప్పటి వరకు సాధించలేదు. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెంచి, దేశంలో కఠిన విధానాలకు సాకు చూపవచ్చు. పాకిస్థాన్ ఉగ్రవాద రాష్ట్రమైతే, భారత్ హిందుత్వ రాష్ట్రంగా మారవచ్చు. ఇది హిందువులకు మంచిదేనా?ఎంత శక్తివంత దేశాలు అయినా యుద్ధం అనర్ధదాయకం. చిట్ట చివరి ప్రత్యామ్నాయంగానే యుద్ధాన్ని ...పరిష్కార మార్గంగా చూడాలి.యుద్ధం అనేది రెండు దేశాల ప్రజలను నష్టపరుస్తుంది.కాకపోతే ఒకరు ఎక్కువ నష్టపోతే, మరొకరు తక్కువ నష్టంతో బయటపడొచ్చు. యుద్ధ వల్ల అభివృద్ధి చెందుతున్న భారత్ కు ఎక్కువ నష్టం. ఆర్థికంగా, సామాజికంగా పాకిస్తాన్ ఇప్పటికే కోలుకోలేనంత అధమ స్థానంలో ఉంది. “అంతర్జాతీయ సమాజం పాకిస్తాన్ ను అడుక్కుతినే దేశంగా” చూస్తున్నారు. ఇంకా ఈ యుద్ధంలో కొత్తగా పాకిస్తాన్ కోల్పోయేది ఏమీ లేదు. భారత్ తో యుద్ధం జరిగితే ప్రస్తుత పాకిస్తాన్ ప్రభుత్వాన్ని చైనా బలపరిచే అవకాశం ఉంది. వారి మధ్య సైనిక ఒప్పందం ఉంది.లేదా ఉగ్రవాదులను అధికారంలోకి తీసుకురావొచ్చు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కూడా పాకిస్తాన్ తో యుద్ధాన్ని సాకుగా చూపి భారత్‌లో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, వ్యవసాయ సంక్షోభం వంటి సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చవచ్చు. 370, 35- ఏ , రద్దు తర్వాత కాశ్మీర్ లోయ పూర్తిగా అదుపులోకి రాలేదు. అడవి భూముల ఆక్రమణకు వ్యతిరేకంగా నిరసనలు పెరుగుతున్నాయి. బీహార్, బెంగాల్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. యుద్ధ వాతావరణం నిరసనలను అణచివేసి, ఎన్.ఆర్.సీ.- సీఏఏ వంటి విభజన చట్టాలను అమలు చేయవచ్చు.ట్రంప్ నేతృత్వంలోని వాణిజ్య యుద్ధం భారత రైతులనూ, పరిశ్రమలను దెబ్బతీస్తోంది. కృత్రిమ మేధస్సు భారీ నిరుద్యోగ సంక్షోభాన్ని తెస్తోంది. యుద్ధం ఈ సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చవచ్చు. ఇరుదేశాల మధ్య యుద్ధం సంభవిస్తే వేలాది సైనికులు, లక్షలాది ప్రజలు మరణించవచ్చు. హిందువులు, బహుళ సంఖ్యలో ఉండి, ఎక్కువ నష్టపోతారు. ఇండస్ నీటిని నిలిపివేస్తే, గల్ఫ్ దేశాలు భారత కార్మికులను ఇస్లాం మతం ప్రాతిపదికపై బహిష్కరించవచ్చు, ఓపీఈసీ (ఒపెక్) పెట్రోల్, డీజిల్ తదితర ఇతర ఆధారిత అమ్మకాలను భారత్ లో నిలిపివేయవచ్చు, ఈ పరిణామం మన దేశంలో అధిక జనాభా కలిగిన హిందువులే ఎక్కువ నష్ట పోతారు .వారి ఉద్యోగాలు కోల్పోతారు. మోడీ ప్రభుత్వం ప్రపంచ ఒత్తిళ్లకు లొంగి, ఈ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి యుద్ధాన్ని కోరుతోంది. హిందువులు ఈ యుద్ధోన్మాదాన్ని తిరస్క రించి, జరిగిన భద్రతా వైఫ ల్యాలకు కేంద్ర ప్రభుత్వాన్ని బాధ్యత వహించాలని గట్టిగా డిమాండ్ చేయాలి.



**-డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496**

### ఒత్తిడిని జయించి

# యువత సన్మార్గంలో నడవాలి..!

యువత శక్తి సమర్థ్యాలు, కాలం ఎంత ధనం వెచ్చించిన తిరిగి రాదు..విలువ తెలిసి వృధా చేయరాదు? ఆత్మహత్యలన్నీ ఈ లోకం చేసే హత్యలే” పాలకుల బాధ్యత లేదా! కాదా? మిమ్ముల్ని అవహేళన చేసిన వాళ్లే మీ గురించి గొప్పగా చెప్పుకునే రోజులు వస్తాయని నమ్మండి..రాజకీయాల్లో యువతకు ప్రాతినిధ్యం కల్పించాలి.. ”ఈ సమాజంలో మంచి వ్యక్తుల అవసరం ఎంతో ఉంది..మన దేశ భవిష్యత్తు యువతరం చేతిలోనే ఉంది. ఏ దేశ ప్రగతికైనా సమర్థ యువ మానవ వనరులే కీలకం. అలా వారు వర్తమానమనే అపురూప బహుమానాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి. ఒక్కసారి కోల్పోతే తిరిగి తెచ్చుకోలేని శక్తి సామర్థ్యాలు, కాలం విలువ తెలిసుకొని యువత మసులుకోవాలి. ప్రపంచంలో దేన్నైనా కొనగలం ఒక్క సమయాన్ని తప్ప, అందుకే యువతరం ఆధునిక టెక్నాలజీ మాయలో స్మార్ట్ ఫోన్లో కాలం వృధా చేయడమో, డ్రగ్స్ కో, మద్యానికో, ఈజీ మనీకోసం బెట్టింగ్ జూదం లాంటి వ్యసనాలకు బానిస కారాదు!. విద్యార్థులకు, యువతకు చదువు సంపద ఒక్కటే జీవితం కాదు. నీకంటూ ఏదో ఒక నైపుణ్యం కలిగి ఉంటావు. అదేమిటో తెలుసుకో ఆత్మవిశ్వాసంతో ఆచరించిన మరుక్షణం నీకు తిరగుండదని గట్టిగా నమ్మండి. ఈ రోజుల్లో సామాజిక స్పృహ, మానవీయ విలువల్ని పెంచే మంచి వ్యక్తుల అవసరం ఎంతో ఉంది. మీ శక్తి సామర్థ్యాలేమిటో తెలుసుకొని లక్ష్యాన్ని ముద్దాడాలి. రాజకీయ పార్టీలు చట్ట సభల్లో యువత ప్రాతినిధ్యం పెంచాలి. అంతేకాదు, ప్రభుత్వాలు వారిలో నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, స్వయం ఉపాధితో ఇంకొందరికి జీవనోపాధి కల్పించాలి. తద్వారా మెరుగైన ఆర్థిక ప్రగతికి దోహద పడాలి. అలా నైతిక విలువలతో సామాజిక బాధ్యతతో మెలిగేలా తయారు చేయాలి. ఇతరుల నమ్మకాలను, విలువలను గౌరవించినప్పుడే సమాజం శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రగతి పథంలో పయనించడానికి సాధ్యమౌతుంది. ఇలాంటి వేళ లి”యువతరం ఎదుర్కొనే సమస్యలను పరిశీలిద్దాం”లి.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక చుట్టు ముడుతున్న ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, సామాజిక ఆర్థిక పరిస్థితులు తదితర కారణాలతో యువత మానసిక ఆందోళన, ఒత్తిడికి గురవుతోందని “యంగ్ లైవ్స్ ఇండియా” అధ్యయనం వెల్లడించింది. గత నాలుగైదేళ్లలో పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ మానసిక అనారోగ్య లక్షణాలు పెరుగుతున్నాయని తెలిపింది. సర్వేలో పాల్గొన్న యువతలో దాదాపు 59 శాతం మంది, ఏదో ఒక సమస్యతో ఒత్తిడిని ఎదుర్కొన్నట్లు వివరించింది. తెలుగు రాష్ట్రాల్లోని యువతలో ఆరోగ్యం, పోషకాహారం, మానసిక ఆరోగ్యం పై ఈ అధ్యయనం నిర్వహించారు. “నివేదికలో వెల్లడైన అంశాలు”..?ఏపీతో పోలిస్తే తెలంగాణ యువతలో ఒత్తిడి, ఆందోళన, నిరాశ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఉన్నత వర్గాలతో పోలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఈ పరిస్థితులు ఎక్కువ. ?పేదరికం, తల్లిదండ్రుల్లో తక్కువ అక్షరాస్యత, వెనుకబడిన అణగారిన వర్గాల కుటుంబాల్లోని యువత ఎత్తుకు తగిన బరువు లేక బలహీనంగా ఉన్నారు. ఆహార అభద్రత పరిస్థితులు ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. చదువుకున్న, ధనిక కుటుంబాల్లోని యువతలో ఊబకాయం లక్షణాలు ఉన్నాయి. ?పోషకాహార సమస్యలున్న కుటుంబాలు 38శాతం ఉన్నట్టు వెల్లడయింది. ?ఎత్తుకు తగిన బరువు లేని యువత, అదే సమయంలో అధిక బరువుతో బాధపడుతున్న యువత సమానంగా ఉన్నారు. ?యువతలో మధుమేహం, గుండె సంబంధిత తదితర నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల కారణంగా మరణాల రేటు ఆందోళన కలిగిస్తుంది.? 22 ఏళ్ల యువతలో 21 శాతం మంది, 29 ఏళ్ల యువతలో 13 శాతం మంది ఊబకాయం, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితులు యువతలో హృద్రోగ సమస్యల పెరుగుదలకు కారణమవుతున్నాయి. ?తెలంగాణలో హృద్రోగ సంబంధిత ముప్పు 22 ఏళ్ల యువతలో 7.94శాతం ఉంటే, 29 ఏళ్ల యువతలో 15.51 శాతం ఉంది. ఏపీలో 22 ఏళ్ల యువతలో 9.22 శాతం ఉంటే, 29 ఏళ్ల యువతలో 22.73శాతం ఉంది. ?మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారు 2021లో ప్రతి లక్ష మందిలో 1974 మంది ఉంటే.. ఇప్పుడు మరో 11 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. ?సర్వేలో పాల్గొన్న యువతలో దాదాపు 15శాతం మందిలో స్వల్ప, మధ్య స్థాయి మానసిక ఆందోళన, నిరాశ లక్షణాలు కనిపించాయి. వీరిలో ప్రతి 10 మందిలో 6గురు సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నట్లు అధ్యయనం గుర్తించింది. ”మానసిక ఆరోగ్యము శాతాల్లో”లి.. ?మధ్య స్థాయి ఒత్తిడి-22ఏళ్ల యువతలో ఏపీ 54.13/తెలంగాణ 67.97/.. 29ఏళ్ల యువతలో ఏపీలో 51.85/ తెలంగాణలో 71.34/మానసిక ఆందోళన 22 ఏళ్ల యువతలో ఏపీలో 5.96/ తెలంగాణలో 14.84/.. 29 ఏళ్ల యువతలో ఏపీలో 10.93/ తెలంగాణలో 20.52/ నిరాశ, నిస్పృహ 22 ఏళ్ల యువత ఏపీలో 7.14/ తెలంగాణలో 14.53/.. 29 ఏళ్ల యువతలో ఏపీలో 7.04/ తెలంగాణలో 17.26...ఇలా మానసిక ఒత్తిడిలో యువతరం ఉన్నారని యంగ్ లైవ్స్ ఇండియా అధ్యయనం వెల్లడించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అలా ఉంటే...మన దేశంలో మానసిక సమస్యలతో బలవన్మరణాలకు పాల్పడుతున్న వారి సంఖ్య పెరిగిపోతోంది. 2020-22 మధ్య కాలంలో ఇలా ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్య ఏకంగా 44శాతం పెరిగిందని జాతీయ నేర రికార్డుల బ్యూరో(ఎన్ సీ ఆర్ బీ) తెలిపింది. ఇలా మానసిక ఆరోగ్యం బాగాలేక ప్రాణాలు తీసుకుంటున్న ప్రతి ఐదుగురిలో ముగ్గురు 18-45 సంవత్సరాల మధ్య వయస్కులు కావడమే గమనార్హం. మానసిక అనారోగ్యంతో ఏటా పెరుగుతున్న బలవన్మరణాలు 18-45 సంవత్సరాల వయసులోనే అధికం. ఇంకా వెలుగులోకి రాని మహిళల ఆత్మహత్యలు ఉంటున్నట్లు తెలుస్తోంది. నానాటికి ఆత్మహత్య రేటు పెరుగుతోంది..మన దేశంలో ఆత్మహత్య చేసుకున్న ప్రతి ముగ్గురిలో ఇద్దరు18- 45 సంవత్సరాల మధ్య వయస్కులేనని ఎన్ సీ ఆర్ బీ నివేదిక తెలిపింది. 2018 తో పోలిస్తే 2022లో దేశంలో ఆత్మహత్య చేసుకున్న వారి సంఖ్య 27శాతం పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూటీవో) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 7.2 లక్షల మందికి పైగా ఆత్మహత్య చేసుకుంటున్నారు.15 -29 సంవత్సరాల మధ్య వయస్సున్న వారిలో మరణాలకు మూడో అతి పెద్ద కారణం “ఆత్మహత్యే”. ప్రపంచంలో చోటు చేసుకుంటున్న ఆత్మహత్యలలో 73శాతం పేద, ఓ మోస్తరు ఆదాయం కలిగిన దేశాల్లో జరుగుతున్నవే. ఈ పరిణామాల దృష్ట్యా 2017లో కేంద్ర ప్రభుత్వం మానసిక ఆరోగ్య రక్షణ చట్టాన్ని రూపొందించింది. ఈ విశ్వంలో విలువ కట్టలేనిది ఏదైనా ఉందంటే అది “ప్రాణం” ఒక్కటే. కావున యువత నిరాశ, నిస్పృహకు లోను కాకూడదు. మిమ్మల్ని అవహేళన చేసిన వాళ్లే మీ గురించి గొప్పగా చెప్పుకునే రోజులు వస్తాయని గట్టిగా నమ్మాలి.. మీ జీవితాన్ని చక్కదిద్దుకోవాలి.

**-మేకిరి దామోదర్, సోషల్ అనలిస్ట్, ఫోన్:9573666650**

# మానవత్వానికి మాయని మచ్చ



కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమానవీయమైనది. మానవత్వమే తలదించుకునే విధంగా ఆ హత్యాకాండ జరిగింది. అందులో మరణించిన వారి కుటుంబాలకు జరిగిన నష్టాన్ని, వ్యక్తులుగా, సంస్థలుగా, ప్రభుత్వాలుగా ఎవ్వరం భర్తీ చేయలేం. ఇటీవల జరిగిన ఘటనల కన్నా ఇది కోట్లాది మందిని కలవరపరిచింది. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులకు జరిగిన ఈ ఘోర అనుభవాన్ని ఎవ్వరూ జీర్ణించుకోలేకపోతున్నారు. అన్ని రాజకీయ పార్టీలు దీనిని ముక్తకంఠంతో ఖండించాయి. ఇతర ప్రజా సంస్థలు, సంఘాలు, వ్యక్తులు అందరూ ఈ నరమేధాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్)ను, దానికి సహకారం అందించారని భావించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదనుకుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే. ప్రజల నిరసన, ప్రభుత్వ తీవ్ర నిర్ణయాలు, రాజకీయ ఏకాభిప్రాయం అన్ని కూడా అనుకూలంగానే. అయితే వీటన్నింటికి తోడుగా కశ్మీర్ ప్రజల్లో పెల్లుబుకిన నిరసన, హత్యాకాండపట్ల వాళ్ల ఆవేదన భారత ప్రభుత్వానికి ఎంతో నైతికంగా గొప్ప విజయం. కశ్మీర్‌లోని చాలా చోట్ల ప్రజలు వీధుల్లోకి వచ్చి, ఇది ఒక మతం మీద జరిగిన దాడి కాదని, మానవత్వం మీద జరిగిన దురాగతంగా ప్రకటించారు. నేను చూసిన కొన్ని మీడియాల్లో ముఖ్యంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో మాట్లాడిన మాటలు, నిరసన తెలిపిన తీరు ఉగ్రవాదులకు చెంపపెట్టుగా భావించాలి. శాంతి కావాలి, కశ్మీర్‌లు భారత్ వైపే, మాకు టెర్రరిజం వద్దు అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు గత కొంత కాలంగా కశ్మీర్ ప్రజల్లో ఉన్న భావాలను బయటపెట్టాయి. కశ్మీర్ ప్రజలు అటు టెర్రరిస్టులతో, ఇటు సైన్యంతో చాలా ఇబ్బందులు పడ్డారు. కానీ ఈ రోజు వాళ్లు భారత్ వైపే అని ప్రకటించి తమ మార్గాన్ని చాటుకున్నారు. గత ఇరవైఐదు ఏళ్లలో అధికారిక లెక్కల ప్రకారం 2000 నుంచి 2025 మార్చి వరకు దాదాపు 22,415 మంది మరణించినట్టు తెలుస్తున్నది. ఇందులో సాధారణ పౌరులు 4980 మంది, సైనిక బలగాల నుంచి 3623 మంది, ఉగ్రవాదులు, చొరబాటుదారులుగా భావించిన వాళ్లు 13,390 మంది, వివరాలు తెలియని వాళ్లు 422 మంది వున్నారు. ఇందులో ఎక్కువ మంది అంటే సైనిక బలగాలు మినహాయించి మిగతావాళ్లంతా కశ్మీరీలే. ఎన్నో కుటుంబాలు ఎందరినో కోల్పోయాయి. ఇదంతా కశ్మీరీల మెదళ్లను తొలుస్తున్నది.గత కొంతకాలంగా కొంత ప్రశాంత వాతావరణం ఏర్పడింది. 2018 సంవత్సరంలో 228 ఉగ్రవాద దాడులు జరగగా, 2023లో అది 46కు తగ్గింది. పర్యాటకుల సంఖ్య కూడా బాగా పెరిగింది. 2020లో 34 లక్షల మంది పర్యాటకులు కశ్మీర్‌కు రాగా, 2023లో అది 2 కోట్ల 35 లక్షలకు పెరిగింది. ప్రస్తుత సంవత్సరం కేవలం 26 రోజుల్లోనే 8 లక్షల 14 వేల మంది తులిప్ గార్డెన్‌ను సందర్శించారు. కశ్మీర్ పర్యాటక రంగం అక్కడి ప్రజలకు ప్రధాన జీవనాధారం. పదిహేను వేల హౌస్ బోట్స్ ఉన్నాయి. మూడు వేలకు పైగా హోటల్ గదులున్నాయి. లెక్కలేనన్ని వాహనాలు, వేలాది టూర్ గైడ్స్, ఇతర చిన్నచిన్న దుకాణాలు పర్యాటకం మీద ఆధారపడి జీవిస్తున్నారు. నిరుద్యోగం రేటు కూడా తగ్గింది. 2019 20లో నిరుద్యోగ రేటు 6.7 శాతం ఉండగా, 2023 24 లో అది 6.1కు పడిపోయింది. అయితే పహల్గాం దాడి తర్వాత దాదాపు 62 శాతం కుటుంబాలు కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నాయి. ఇది కశ్మీర్ ప్రజల మీద తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశముంది. అయితే టివి చానెల్స్‌లో మాట్లాడిన వాళ్లలో పర్యాటక రంగం గురించి మాట్లాడిన వాళ్లు ఉన్నారు. అయితే దానికి సంబంధం లేకుండా ఒక మానవత దృక్పథం మేరకు ఈ దాడిని ఖండిస్తున్నామని అన్న వాళ్లు కూడా ఉన్నారు.కశ్మీర్ సమస్య ఈనాటిది కాదు. దీని మీద వందల పుస్తకాలు వచ్చాయి. ఎంతో మంది నివేదికలు రూపొందించారు. ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేశాయి. కాని సమస్య కొలిక్కి రాలేదు. దీనికి కారణం పరిస్థితులే. కానీ ఈ రోజు పరిస్థితులు మారాయి. ముఖ్యంగా కశ్మీర్ ప్రజల్లో గతంలో పాకిస్థాన్‌తో ఉన్న స్నేహ దృక్పథం ఇప్పుడు పూర్తిగా పోయినట్టు కనిపిస్తున్నది.కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని తీసివేసిన తర్వాత కేంద్రం పట్ల కశ్మీర్‌లో వ్యతిరేకత పెరిగిన మాట వాస్తవం. అది గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వ్యక్తమైంది. అయితే ఇప్పుడు వివాదాన్ని కశ్మీరీలు ప్రజాస్వామ్యయుతంగా పరిష్కరించుకో వాలని భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. నిన్న, మొన్న టివి చానళ్లలో మాట్లాడిన యువకులు, యువతులు కూడా దీనిని ప్రస్తావించి, దీనిని మేము ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఆలోచిస్తామని చెప్పడం మంచి పరిణామం. అదే విధంగా భారతదేశంలోనే తాము భాగమని, పర్యాటక రంగం ద్వారా తాము జీవిస్తున్నామని, అది కూడా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజల సహకారంతో తాము ఇక్కడ మనుగడ సాగిస్తున్నామని ప్రకటించడం కూడా ఆహ్వానించదగిందే.అయితే ఇక్కడే ప్రభుత్వాలు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం చాలా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని నిపుణులు, దౌత్యవేత్తలు భావిస్తున్నారు. అమెరికాలోని పిట్స్‌బర్గ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ సంజయ్ కౌల్ ఈ విషయమై చాలా వివరమైన వ్యాసం రాశారు. భారతదేశం ఈ విషయంలో దృఢమైన వైఖరిని కలిగి ఉండాలి. రక్షణపరమైన చర్యలు చేపడుతూనే, విద్యా విధానంలో సమూలమైన మార్పులు, మతపరమైన సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలి. అదే విధంగా ప్రజల అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి వేదికలు, అవకాశాలు కల్పించాలి’ అంటూ తన స్పష్టమైన వైఖరిని వెల్లడించారు.ఇందులో మొదటి అంశాన్ని కేంద్రప్రభుత్వం చాలా తీవ్రంగానే తీసుకుంటున్నది. అనివార్యమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. మిగతా విషయాలను ప్రస్తుతం కాకపోయినా పరిస్థితులు చల్లబడిన తర్వాత ప్రభుత్వం అక్కడి ప్రజల మనసులను గెలుచుకోవడానికి ప్రయత్నిస్తుందని భావించవచ్చు. ముఖ్యంగా యువతలో నెలకొన్న నిరుద్యోగం, నైరాశ్యం గురించి ఆలోచించి పథకాలు రచించాలి.అందులోనే సంజయ్ కౌల్ మరొక విషయాన్ని చెప్పారు. ఇప్పటి వరకు కశ్మీరీ యువతకు బయటి ప్రపంచం గురించిన అవగాహన లేదు. చాలా మంది ఉగ్రవాదుల ఊబిలోకి వెళ్లి ఉన్మాదంతో విచక్షణను కోల్పోయినట్టు ఆయన తెలిపారు. అందుకే జీవితం పట్ల భరోసా, భవిష్యత్ మీద ఆశ కల్పిస్తే సరైన మార్గంలో యువత పయనించి శాంతి మార్గంలోకి వచ్చే అవకాశముంటుంది.అదే విధంగా, కశ్మీరీలకు కూడా సంజయ్ కౌల్ ఒక సూచన చేశారు. ఇప్పటి వరకు చీకటిలో ఉన్న కశ్మీరీలకు ఇది ఒక చెడు అనుభవం. ఇప్పటికైనా ప్రపంచ గమనాన్ని అర్థం చేసుకొని శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో జీవించడానికి ముందుకు రావాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలపట్ల నాకు ఏకీభావం ఉంది. అంతేకాకుండా ఆశాభావం కూడా ఉంది. ప్రభుత్వం ఒక వైపు ఉగ్రవాదాన్ని, పాకిస్థాన్ కుటిలత్వాన్ని ఎండగడుతూనే, రెండో వైపు ప్రజల్లో ప్రస్తుతం వచ్చిన మార్పుకు అనుగుణంగా చర్యలు చేపట్టి విద్య, ఉద్యోగం, సంక్షేమ పథకాలను మరింత వేగవంతం చేస్తే ఎవ్వరూ కూడా రక్తపాతం వైపు వెళ్లే అవకాశం ఉండదు.ఇటీవల కశ్మీరీ యువతీ యువకుల్లో అన్ని ప్రాంతాల వాళ్లలాగా ప్రశాంత జీవనం గడపాలనే కోరిక బలంగా ఉన్నట్టు కనిపిస్తున్నది. అటు ప్రభుత్వం, ఇటు కశ్మీరీ ప్రజలు శాంతి కోసం, ప్రజాస్వామ్యం కోసం అంతిమంగా దేశ సమగ్రత కోసం తమ తమ పరిధుల్లో సానుకూలంగా వ్యవహరిస్తే ఇటువంటి ఘోరాలలో ఇదే చివరిది కావచ్చు. దీనికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాలి. ఎందుకంటే కశ్మీర్ భారత దేశం తలమానికం. అది కిరీటం లాంటిది, ఎంతో సుందరమైనది. అందమైనది. ఆహ్లాదమైనది. అది అందరిది కావాలి. కశ్మీర్‌లో శాంతికి, ప్రజాస్వామ్యానికి మనమంతా చేయూత నివ్వాలి.

**-మల్లేపల్లి లక్ష్మయ్య**

# మరిపెడ మాకుల ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి (భావ్ సింగ్ భావ్ ) జాతర భక్తుల సందడితో ఎంతో అంగరంగ వైభవంగా సాగింది.. దేవాదాయ ఇన్స్పెక్టర్ ఆర్.సమతా ఆధ్వర్యంలో సోమవారం రోజున మాకుల హుండీ ని ఆర్య వైశ్యులు లెక్కించగా 2,88,543 రూపాయలు వచ్చిందని తెలిపారు...ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం లో ఆలయ ఈఓ కలకోట వేణుగోపాల్,ఆలయ చైర్మన్ జగన్నాధ చార్యులు,గ్రామ పెద్దలు రంగా రెడ్డి,బుచ్చి రెడ్డి,బోడ రమేష్ నాయక్,ఆలయ అర్చకులు,ఆలయ ఉద్యోగులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# రావుస్ కళాశాల విద్యార్థులను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని 'రావుస్' కళాశాలలో రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సోమవారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ విద్యాపర్తిగా పేరు ఉన్న వనపర్తి లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులు సాధిస్తున్నారని చెప్పారు. 10వ తరగతి పాసైన విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలని, కార్పొరేట్ కళాశాలల ప్రచారాన్ని నమ్మి లక్షల డబ్బులు వసూలు చేస్తున్న కార్పొరేట్ కళాశాలల్లో పిల్లలను చేర్పించవద్దని సూచించారు. లక్షలు ఖర్చుపెట్టి కార్పొరేట్ కాలేజీలకు పంపుతున్న విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని, హాస్టల్లో ఉండే విద్యార్థులు చెడిపోతున్నారని, వనపర్తిలో చదివించి వారి భవిష్యత్తును కాపాడాలని ఆయన కోరారు. మన పిల్లల భవిష్యత్తును కాపాడుతూ వనపర్తి జిల్లాను విద్యలో ముందుకు తీసుకెళ్దామని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు గౌనికాడి యాదయ్య, శివకుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్య సభ్యులు, పాల్గొన్నారు.

# అక్షర ఫౌండేషన్ వేసవి క్యాంపు



**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** అక్షర ఫౌండేషన్ , ఎస్ కే ఆర్ కన్స్ట్రక్షన్ సూర్యాపేట సుధాకర్ పివిసి ప్రొడక్షన్ సౌజన్యంతో ఏప్రిల్ 30 నుండి 30 వరకు 4 వ తరగతి నుండి ఇంటర్ విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని ఏవీఎం ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ నిర్వహించనున్నట్లు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రామ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేసవి శిబిరంలో మాథ్స్ ,ఓరియంటేషన్ స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ అండ్ రైటింగ్, కరాటే కంప్యూటర్ ధ్యానం ,యోగ డాన్స్ ,వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 7036 259922 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, సమ్మర్ క్యాంప్ కన్వీనర్స్ బత్తుల ఉపేందర్ ,సుభాష్ చంద్రబోస్, వెంకన్న, బాషా ,తిరుమల రెడ్డి కందాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయం

- పిఏసిఏస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి





**మహాదేవపూర్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** రైతుల శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయమని మహదేవపు పిఏసిఏస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం దేశంలో సహకార సంఘాలు ఎంతో తోడ్పాటున అందిస్తున్నాయని రైతులకు అన్ని రకాల సేవలు సహకార సంఘాల ద్వారా అందిస్తున్నామని వివరించారు. సహకార సంఘాలు అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సంఘాల ద్వారా రైతులు ఎంతో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని పిఏసిఏస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కల్లాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో చీర్ల డైరెక్టర్ తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, మాజీ పిఏస్సిఏస్ చైర్మన్ ఎలమంద్ర వామన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కటకం అశోక్, సీఈవో రాజబాపు, శేషు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వనపర్తి పట్టణానికి చెందిన డి.మహేష్ 17-03-2025 న గుండెపోటుతో మృతి చెందాడు. మహేష్ కు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నందున టెన్త్ క్లాస్ 1990-91 బ్యాచ్ కి చెందిన స్నేహితులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. తమ స్నేహితుడు దురదృష్టవశాత్తు గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడిందని భావించిన తోటి స్నేహితులు మానవత దృక్పథంతో స్పందించి రూ.1,51, 500 జమ చేశారు. ఈ డబ్బులను ఒక్కొక్క ఆడపిల్ల పేరు మీద రూ.50 వేల చొప్పున పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేశారు. సోమవారం ఆ డిపాజిట్ కు సంబంధించిన పాస్ బుక్కులను భార్య డి. అనిత, ముగ్గురు పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ స్నేహితులు ఆర్. వెంకటేష్, కే. శ్రీనివాస్, ఎస్. సిద్ధు, డి. కిషోర్, చందు, మోహన్ సాగర్, ఉప్పాల భాస్కర్, వెంకటరమణ, జగదీశ్ రెడ్డి, అంజి, జీలాని, ఆంజనేయులు, మహేష్ ఉన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

- భూ యజమానులకు భూధార్‌కార్డులు
- కలెక్టర్ రాహుల్ శర్మ

**మహాదేవపూర్ ఏప్రిల్ 28, (నినాదం న్యూస్):** భూభారతి నూతన చట్టం ద్వారా భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించబడతాయని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని భూభారతి నూతన చట్టం మరియు ధరణిలోని వ్యత్యాసాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన ధరణి స్థానంలో నూతన చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాల్లో రైతులు మేధావులు సూచనలు పరిగణలోకి తీసుకొని పటిష్టమైన చట్టాన్ని అమలు లోకి తెచ్చినట్టు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ చట్టం చేసేందుకు ప్రభుత్వం రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి రైతుల మేధావుల ప్రజల సలహాలు తీసుకొని



భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని అన్నారు. గతంలో ఉన్న ధరణి చట్టంలో ఏదైనా పొరపాటు జరిగితే సరి చేసేందుకు అవకాశం లేదని సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఈ చట్టంతో ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా అయిందని ఈ చట్టంపై ప్రజలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. భూభారత్ చట్టంపై తెలంగాణ



సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రీపాల్, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ,పిఏసిఏస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి తో పాటు పలువురు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం





- ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్
- దామెర, చింతలపల్లె, వీరనా రాయనాపూర్, బావుపేట గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకస్థాపన

**ఎల్కతుర్తి: ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** ఎల్కతుర్తి మండలంలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. రైతులు ఈ చట్టానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. పలువురు రైతులు ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న ఇబ్బందులు, భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా లభించనున్న పరిష్కారం గురించి సభా వేదిక వద్ద మంత్రుల సమక్షంలో వివరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందన్నారు.

భూభారతి చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ, కో ఆపరేటివ్, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులతో ధాన్యం తరలింపు పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లు ఎన్ని, మిల్లులకు, గోదాములకు తరలించింది ఎన్ని, ఇంకా కొనుగోలు కేంద్రాల్లో లోడింగ్ కావాల్సినవి ఎన్ని అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు పడుతున్నందున రైతులు ఇబ్బందులు పడకుండా రవాణా కాంట్రాక్టర్లు ఎప్పటికప్పుడు లారీలు పంపించాలని, అలసత్వం చేసే కాంట్రాక్టర్ల అనుమతి రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. గోపాల్ పేట, పెద్ద మందడి, పొల్కేపాడు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తరలించేందుకు సిద్ధంగా




ఉందని, వడ్లు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మిల్లుకు, గోదాముకు సన్న వడ్లు, దొడ్డు వడ్లు 60:40 నిష్పత్తిలో పంపించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి బి. రాణి, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తిచేయాలి

- అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి
- కలెక్టర్ దివాకర టి ఎస్

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్



లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కేటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్క దాడిలో బాలుడికి తీవ్రగాయాలు

- ఒకేరోజు పట్టణంలో పలువురుపై దాడి చేసిన వీధికుక్క

**కోదాడ( అనంతగిరి),ఏప్రిల్ 28 నినాదం న్యూస్:** ఇంటి లోపల వరండాలో ఆడుకుంటున్న మూడు సంవత్సరాల బాలుడు పై కుక్క దాడి చేసి కరిచింది. ఈ సంఘటన సోమవారం కోదాడ పట్టణంలో ఖమ్మం క్రాస్ రోడ్ లో చోటు చేసుకుంది. ఖమ్మం క్రాస్ రోడ్ లో 18 వ వార్డులో నివాసముంటున్న కొండపల్లి రవి కుమారుడు కొండపల్లి వర్షిత్ ఇంటి ఆవరణలో ఆడుకుంటున్నాడు. అకస్మాత్తుగా గేటు కింద నుండి వచ్చిన కుక్క బాలుడు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో తల్లిదండ్రులలో హుటాహుటిన కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స కొరకు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించడంతో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నారిని తీసుకెళ్లారు. ఇదే కుక్క గణేష్ నగర్ తిలక్ నగర్ ఖమ్మం క్రాస్ రోడ్ లోని పలువురు పై ఒకేరోజు దాడి




చేసినట్లుగా సమాచారం. కుక్కలు విపరీతంగా రోడ్లపై తిరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు వాటినీ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇటీవల కుక్క దాడిలో రాష్ట్రవ్యాప్తంగా అనేక మరణాలు నమోదు అవుతున్నాయి. అయినా అధికారులు మొద్దు నిద్ర వేయడం లేదని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**త్రిపురవరం గ్రామంలో..**

అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో వీధి కుక్క దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. త్రిపురవరం గ్రామానికి చెందిన రాయబారపు సువార్త మనవడు, మనవరాలను వీధి కుక్క దారుణంగా కరిచింది. ముఖంపై, కాలు చేయి పోయి దాడి చేసింది. అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో ఆరుబయట ఆడుకుంట నేపథ్యంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని వైద్యులు సూచిస్తున్నారు. కుక్కలు గాయపరిచినట్లయితే వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించాలని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్యువల్ డే వేడుకలు



**మల్హర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం మల్లారం, అంగన్వాడి సెంటర్లో ఈసిసిఈ డే కార్యక్రమం చేయడం జరిగింది. అంగన్వాడి సెంటర్లో, పిల్లలు ఆటపాటలతో విద్య నేర్చుకోవటం, గురించి మాట్లాడం జరిగింది .అంగన్వాడీలో ఆరోగ్యంతో పాటు మెరుగైన చదువు కూడా అందించడం జరుగుతుందని, ఐసిడిఎస్ సూపర్ వైజర్, భాగ్యలక్ష్మి,చెప్పడం జరిగింది .ఇందులో పిల్లల తల్లిదండ్రులు,వారి పిల్లలు పాడే పాటలకు చేసే నృత్యాలకు వారికి అంతులేని ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారి పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించడం చాలా సంతోషకరమని చెప్పడం జరిగింది. అంగన్వాడి టీచర్స్, పిల్లలకు కథలు ఆటలు పాటలు ఎల్ కె జి యూకేజీ బుక్స్ యూనిఫామ్, అందుబాటులో ఉన్నాయి అని చెప్పడం జరిగింది.ఇందులో అంగన్వాడీ టీచర్స్ గడ్డం పద్మ, కోరుకంటి రుద్రమదేవి, తుల కాంతమ్మ , హెల్పర్స్, హారిక, గొట్టం మల్లమ్మ ,తల్లిదండ్రులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- ఎస్పీ కిరణ్ ఖరే






**మహదేవపూర్ ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర గృహత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని యువత చెడు వ్యసనాలకు, సంఘ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మావోయిస్టుల మాయమాటలు నమ్మి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ టోర్నమెంట్ లో మహారాష్ట్ర గడ్చిరోలి, చతిస్గడ్ బీజాపూర్, తెలంగాణలోని భూపాల్ పల్లి ములుగు జిల్లాల నుండి 105 వాలీబాల్ టీంలు పాల్గొన్నాయని తెలిపారు. అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ కాటారం సిఐలు రామచంద్రరావు నాగార్జున రావు, పలిమెల మహాదేవపూర్ కాళేశ్వరం కాటారం మహా ముత్తారం ఎస్సైలురమేష్, పవన్ కుమార్, తమాషా రెడ్డి మహేందర్ నరేష్ శ్రీనివాస్ తో పాటు వాలీబాల్ క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్ళు వాటర్ బాటిల్స్ పంపిణీ



**నేరేడుచర్ల, ఏప్రిల్28(నినాదం న్యూస్):** నేరేడుచర్ల వాసవి,వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందికి గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి సహకారంతో చలువ కళ్ళజోళ్లను,స్థానిక శ్రీ సాయి స్టీల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని ఐత శంభు లింగం సహకారంతో వాటర్ బాటిల్స్ ను అందజేశారు.ఎస్ ఐ రవీందర్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గవర్నర్ విజయలక్ష్మి మాట్లాడుతూ...ప్రస్తుత వేసవి కాలంలో విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎండ తీవ్రతతో,దాహంతో ఇబ్బందులు ఎదుర్కొంటారని వీటి నుండి కొంత మేరకు ఉపశమనం పొందడానికి కళ్ళజోళ్ళు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి,ఐఇసి అధికారులు పవిత్రం శ్రీనివాస్,రేణిగుంట్ల శ్రీనివాస్,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల విద్యాసాగర్,జిల్లా ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు,జిల్లా సాంప్రదాయాల ఇంచార్జ్ వీరవల్లి శ్రీలత,కోటేశ్వరరావు,రీజియన్ చైర్మన్ వెచ్చ సతీష్,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు,వాసవి క్లబ్ అధ్యక్షుడు ఐతకృష్ణ సుమంత్,వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి,మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజ్, గంధం అశోక్,పోలీస్ సిబ్బంది లక్ష్మయ్య, వీరాంజనేయులు,మండవ వెంకన్న,జ్యోతి,స్పందన తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో..
# త్వరితన్యాయం కోసం చర్యలు తీసుకోండి

- కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- అధిక శిక్షలు పడేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటున్నాం
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్28(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాలపై దాడులు, వివక్షలకు సంబంధించిన కేసుల పరిణామాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కేసులను వేగంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీలించి, వీలైనంత త్వరగా విచారణ పూర్తిచేసి న్యాయం అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం (అట్రాసిటీస్ యాక్ట్) కింద నమోదైన ప్రతి కేసు పట్ల కూడా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ తమ కమిషనరేట్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణను వేగవంతం చేయడం ద్వారా అధిక శిక్షలు పడేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. న్యాయ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, బాధితులకు న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, డిసిపిఎల్బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, యాదాద్రి అక్షాన్స్ యాదవ్ ఐపీఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అన్ని జోన్ల లాండ్ ఆర్డర్ ఏసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130-సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నగర్‌లో సుమారు 2.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో ప్రోత్సహించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.క్రీడలు మానసికోల్లాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషా చారి, దుర్గా రావు, శివాజీ, భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, నర్సింగ్ రావు, శ్యామ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు, పద్మ, అనిల్, శ్రీదేవి, సరిత, ఉమా, స్వర్ణ, ఎస్.ఆర్.నాయక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సదానంద చారి, ప్రభాకర్, జనప్రియ భాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టండి

- ఉన్నతాధికారులకు కార్పొరేటర్ రావుల శేషగిరి వినతిపత్రం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** గాజులరామారం డివిజన్ లో గత రెండు మాసాల నుండి ప్రజలకు కావలసిన తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని హెచ్ ఎం డబ్ల్యు ఎస్, ఎస్ బి ఖైరతాబాద్ జలమండలి ప్రధాన కార్యాలయంలో అశోక్ రెడ్డి ని బిజెపి నాయకులు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కలిసి వేసవిలో నీటి నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు రోజు తప్పి రోజు గోదావరి జిల్లాలు సరఫరా చేసేటట్లు ప్రణాళిక చెయ్యాలని కోరారు. గాజులరామారం డివిజన్ లోని మోడీ బిల్డర్స్, ఒక్షిత్ ఎంక్లేవ్, బాలాజీ లేఔట్ లో డ్రైనేజీ పనులు పెండింగ్ ఉన్నందున డ్రైనేజీ పనులు పూర్తి చేయుటకు కావలసిన నిధులు మంజూరు చేయించాలని జలమండలి ఎండికి వివరించారు. ఐడిపిఎల్ ప్రజావాణిలో కూడా అధికారులను కాలనీ వాసులతో కలిసి నీటి సమస్యపై, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**నాచారం, ఏప్రిల్ 28 ( నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ కాలనీలో శ్రీ విజయ గణపతి స్వామి వారి 29వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు, కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని బీజేపీ ధర్నా



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సానిటేషన్ సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు.బాచుపల్లి మండల అధ్యక్షులు ప్రసాద్ రాజు మాట్లాడుతూ వేతనాలు రాక ఖర్చులకి ఇబ్బంది పడుతున్న కార్మికులకు అండగా ఉంటామని చెప్పారు.ఈ రోజు సాయంత్రం వరకు కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు,కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్ బిజెపి నాయకులు సురేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైంది




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని సమాజంలోని ప్రతి వర్గం వారు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని హిందూ జాగృతి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం లింగంపల్లి హిందూ జాగృతి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి, చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి, పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా మూడు చోట్ల నుండి శాంతి ర్యాలీలు ప్రారంభమై బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. ఈ శాంతి ర్యాలీలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి, పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతిపై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్సుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహల్గాంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో మనకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి, చిట్కుల్, ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో తాగునీటి సరఫరా అంశంలో నెలకొన్న ఇబ్బందులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి.. ప్రజలకు మంచినీటిని అందించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ ఉన్నత అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ముత్తంగి, ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో చేపడుతున్న పనుల మూలంగా తాగునీటి పైప్లైన్లు పగిలిపోవడం మూలంగా ప్రజలకు మంచినీటి సరఫరా అంశంలో ఇబ్బందులు తలెత్తయని అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవికాలం కావడంతో ప్రజలు మంచినీటి అంశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సరఫరాను ప్రారంభించాలని ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో నూతన మంచినీటి ట్యాంకుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ స్థానిక అధికారులు ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని కోరారు. రామేశ్వరం బండ గ్రామ పరిధిలోని వీకర్ సెక్షన్, ఇంద్రపురి కాలనీలలో జనాభాకు అనుగుణంగా మంచినీరు రావడంలేదని.. వెంటనే సరఫరాను పెంచాలని ఆదేశించారు. దీంతోపాటు ఇంద్రేశం సత్యసాయి వాటర్ పంప్ హౌస్ సమీపంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మిషన్ భగీరథ ఎస్ ఇ రఘువీర్, ఈ ఈ విజయలక్ష్మి, డిఈలు సుచరిత, శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## రూ.12 కోట్లతో ఇండోర్ సబ్‌స్టేషన్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** పెరుగుతున్న జనాభాకు అణుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరువు పట్టణంలో 12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 12 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా పటాన్ చెరు పట్టణంలో ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. పాశమైలారం నుండి నేరుగా నూతన సబ్ స్టేషన్ కి ప్రత్యేక లైను వేయడంతో పాటు పటాన్ చెరు, రామచంద్రాపురం పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ లో 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 132 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఎంపీడీవో యాదగిరి, విద్యుత్ శాఖ ఎడిఈ లు సంజీవ్, నాగరాజు, రవికాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నివర్తి దేవ్, అంతిరెడ్డి, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, షకీల్, ఐలేష్, హమీద్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పఠనాశక్తి వల్లే మహిళల సాధికారత



- యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్

**జవహర్‌నగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** పుస్తకాల పఠనా శక్తి వల్లనే మహిళలు సాధికారికత సాధించవచ్చునని యూఎస్ కాన్సలేట్ జనరల్ లారెన్స్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవా భారతి మహిళ శిక్షణ కేంద్రంలో ఆకర్షణ సతీష్ 21వ లైబ్రరీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ చెందిన యు.ఎస్ కాన్సులేట్ జనరల్ శ్రీమతి జెన్నిఫర్ లారెన్స్ హాజరయ్యారు. ఆమె ఈ లైబ్రరీ కేంద్రంలో మహిళలతో మాట్లాడుతూ పఠనా సంస్కృతిని, సారూప్యతను వ్యాప్తి చేయడంలో సతీష్ ఓపెన్ లైబ్రరీ వ్యవస్థాపకురాలు ఆకర్షణ చేసిన అద్భుతమైన ప్రయత్నాలను ప్రశంసించారు. ఆమె మాట్లాడుతూ ప్రధానంగా తెలుగు ప్రేరణాత్మక కథలు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు కొన్ని ఆంగ్లంలో 600 పుస్తకాలు తో నిండి ఉన్న ఈ- లైబ్రరీ తదితర లైబ్రరీ కేందంలోని మహిళలకు స్ఫూర్తినిచ్చే విద్యను అందించే సాధికారత కల్పించే లక్ష్యంతోనే ఈ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబద్ధత స్ఫూర్తిదాయకం అర్థవంతమైన మార్పు తీసుకోవడానికి వయస్సు అడ్డంకి కాదని అలాగే ఇలాంటి గ్రంథాలు పరివర్తనకు బీజాలు చదవడానికి ఉన్న జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా వారిని ప్రేరేపించడం ఇక్కడ ఉన్న ప్రతి స్త్రీల ను నేను కోరుకుంటున్నాను తెలిపారు. ఆకర్షణ సతీష్ ఓపెన్ లైబ్రరీల సంఖ్య 21కి చేరుకున్నాయని తెలిపారు. తెలంగాణ తమిళనాడు అంతటా 14,600 కంటే ఎక్కువ పుస్తకాలు విరాళంగా ఇవ్వబడ్డాయని గ్రంథాలయాలను ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ క్యాన్సర్ ఆస్పత్రులు పోలీస్ స్టేషన్లు భరోసా కేంద్రాలు అనాథాశ్రయాలు జువైల్ హోం ఎయిడ్స్ ప్రభావిత పిల్లల గృహాల లో వీధి గ్రంథాలలో ఆలోచనత్మకంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ గ్రంథాలయాలు అందరికీ ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం సతీష్ ఓపెన్ లైబ్రరీ ఫోరం వ్యవస్థాపకురాలు ఆకర్షణ దీనిని 2021 లో తన 9 సంవత్సరాల వయసులో ప్రారంభించింది. గత ఐదు సంవత్సరాలలో ఆమె అక్షరాసత పుస్తకాలు పొందడానికి శక్తివంతమైన ఉద్యమంగా పనిచేశాయని అందరికీ ఆనందకరమైన వైద్యం చేసే అనుభవం మాత్రమే ఉద్దేశంతోనే ఈ లైబ్రరీ ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం ఈ లైబ్రరీ వ్యవస్థాపకరాలు ఆకర్షణ పుస్తకాలకు స్వస్థత స్ఫూర్తినిచ్చే జీవితాలను మార్చే శక్తి ఉందని నమ్ముతున్నామని అందువలన ఈ ప్రయాణాన్ని ప్రారంభించామని ఈ లైబ్రరీ ఇక్కడ అద్భుతమైన మహిళలకు నా బహుమతి అని వారికి అర్థమైన బలం విశ్వాసం ధ్యానం తెస్తుందని నేను నమ్ముతున్నానని తెలిపారు. అనంతరం కొన్ని నాలెడ్జి బేస్డ్ పుస్తకాలను పేదల పేద విద్యార్థులకు పంచిపెట్టారు.

## మేడే దినోత్సవం గోడపత్రిక ఆవిష్కరణ

- తోటపల్లి శంకర్




**జవహర్‌నగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** మేడే దినోత్సవం సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గిరి ప్రసాద్ నగర్ లో 139 వ మేడే దినోత్సవ గోడపత్రికను గిరి ప్రసాద్ నగర్ లోని సిపిఐ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం కాప్రా మండల అధ్యక్షులు కొండపల్లి సత్యం అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ ప్రపంచమంతా కార్మికులు జరుపుకునే ఏకైక దినోత్సవం మేడే దినోత్సవం అని నేడు ప్రపంచంలో నైనాభారత దేశంలోనైనా కార్మికులు ఎనిమిది గంటలు పని దినాన్ని పనిచేసే ప్రదేశాలలో సమానత్వాన్ని కనీస వేతనాలు పొందుతున్నారంటే అవి ఆనాడు కంపెనీ యాజమాన్యాలకు వ్యతిరేకంగా చికాగో నగరంలో 16 గంటలుగా ఉన్న పని దినాన్ని తగ్గించాలని కోరుతూ చేసిన పోరాట ఫలితం వల్లే నేడు కార్మికులు ఇప్పుడున్న హక్కులను పొందారని కానీ నేటి పాలకులు పనిగంటల దినాన్ని తగ్గించి కార్మికులపై పని ఒత్తిడి పెంచి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మేడే స్ఫూర్తితో ఇప్పుడున్న కార్మికులందరూ ఐక్యంగా కలిసి కార్మికుల యొక్క హక్కుల గురించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ మేడే దినోత్సవ స్ఫూర్తిని వక్రీకరిస్తూ కార్మికులు తిరిగి బానిసత్వ యుగంలోకి నడిపి కుల వృత్తులను పెంచి పోషిస్తున్నాయని దీనివల్ల ప్రజల మధ్య అసమానతలు పెరిగే ప్రమాదం ఉందని దీనిని కార్మికులకు గ్రహించి మే డే స్ఫూర్తిని ప్రజలందరికీ తెలియజేసేలా మేడే కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా భవన నిర్మాణ సంఘం సహాయ కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ రాజు నాయక్ ,ఏఐటియుసి గిరిప్రసాద్ నగర్ నాయకులు ఎల్లయ్య, శ్యామ్, దాస్, నాని ,కొండ సూర్యం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- సంబంధిత అధికారులకు ఆదేశాలు చేసిన జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్28,(నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 68 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆదేవిధంగా ప్రజాభవన్ నుండి వచ్చే ధరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని డిఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోర్ బంజారులు అన్ని రంగాల్లో రాణించాలి

- పంజాబ్ మాజీ మంత్రి, ఎస్‌జిపిసి మాజీ అధ్యక్షురాలు బీబీ జాగీర్ కౌర్



**మహేశ్వరం, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** బంజారా సోదరులు అన్ని రంగాల్లో రాణిస్తూ తనదైన ప్రతిభను సమజంలో నిరూపిస్తూ ముందుకు దూళస్తుకెళ్తుందని ఎస్ జి పి సి సభ్యులు అమృత్సర్ మాజీ అధ్యక్షురాలు, మాజీ మంత్రి బీబీ జాగీర్ కౌర్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని భారత్ గోర్ బంజారా సేవ సమితి కార్యాలయంలో శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్ జి పి సి సుప్రీం గురుద్వారా నిర్వహణ కమిటీ) అనేది భారతదేశంలోని పంజాబ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు మరియు చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతంలోని గురుద్వారాలు, సిక్కు ప్రార్థనా స్థలాల నిర్వహణకు బాధ్యత వహించే ఒక సంస్థ అధ్యక్షురాలు బీబీ జాగీర్ కౌర్, కపుర్తల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ యువరాజ్ భూపిందర్ సింగ్‌లకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, మాజీ ఎంపీ ధారావత్ రవీందర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, సోషల్ యాక్టివిస్ట్ బి డేవిడ్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, రంగారెడ్డి జిల్లా గిరిజన సీనియర్ నాయకులు భానోత్ నాగేష్ తో కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలోని బంజారా, బంజారా రవాణా సోదరులు ఐక్యమత్యంతో ఉండి జాతి అభివృద్ధికి పాటుపడాలన్నారు. బంజారా జాతి అనేక సమస్యలతో బాధపడుతూ దేశానికే బాట చూపించినటువంటి బజారాలు నేడు బతకడానికి మార్గం లేక సతవతమవుతూ 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ కనీస సౌకర్యాలు లేకుండా దేశంలోని 1,50,000 తండాలు గ్రామాలకు పట్టణాలకు దూరంగా గుట్టలలో చట్టలల్లో అడవులలో జీవనం సాగిస్తున్నటువంటి కోట్లాదిమంది బంజారాలను అభివృద్ధి పదం వైపు నడిపించడానికి ముఖ్యంగా యువకులు బంజారా యువకులు, గోర్ యువకులు, లవణ యువకులు, ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బంజారా సోదరులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.

## ఆసరా పింఛన్ పంపిణీ కేంద్రాల వద్ద వసతులు కల్పించండి

- దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్



**జవహర్ నగర్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డ్వాక్రా భవన్లో వృద్ధులకు వికలాంగులకు ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తున్నారని ఈ పంపిణీ కార్యక్రమం శనివారం నుంచి మొదలు కాగా మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని టెంటు తాగునీటి వస్తువులు కల్పించాలని ఆసరా పింఛన్లు పంపిణీచి చేసే దగ్గర కనీస వసతులు లేక వృద్ధులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వృద్ధులు దివ్యాంగుల బాధలను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ అధికారులు పింఛన్ పంపిణీ కేంద్రం వద్ద తాగునీటి వసతిని మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని నీడ కోసం టెంటు సౌకర్యాలు కల్పించాలని వికలాంగుల హక్కుల ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. వేసవి దృష్ట్యా విపరీతంగా మండుతున్న ఎండల వల్ల వృద్ధులు నిలబడలేక పోతున్నారని కనీసం వారికోసం కూర్చోవడానికి కుర్చీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

# పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులకు మోక్షం

- 30 రోజులలో భూమి మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
- భూ భారతి చట్టం అవగాహన సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి





**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా పెండింగ్లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు మోక్షం కలగనుందని, రైతుల భూ సమస్యలు పరిష్కారం కానున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం వీణవంక మండలం చల్లూరు లోని రైతువేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం సమస్యను సంబంధిత అధికారి ఆ రోజుల్లో పరిష్కరించాలనే విషయమై స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. అధికారి పరిష్కరించిన భూ సమస్యపై సంబంధిత అర్జీదారు సంతృప్తి చెందని పక్షంలో అప్పీల్ వ్యవస్థను ఈ చట్టంలో పొందుపరిచారని తెలిపారు. కోర్టుకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్కు అధికారాలు కల్పించారని తెలిపారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అప్పీలు చేయాలంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించారని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడం లో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న చిన్న సమస్యలు మండల స్థాయి లోనే త్వరితగతిన పరిష్కారంఅవుతాయని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామంలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రభుత్వం ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూఆక్రమణలు అరికట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. ధరణిలో ఇప్పటికే దరఖాస్తు చేసిన వారి సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమలులోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భూ భారతిలో మ్యుటేషన్ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ క్షేత్రస్థాయిలో విచారించి రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డుల మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైతే ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్ బాబు, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలి: కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** మానకొండూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అర్జీదారు దరఖాస్తును, ఫీల్డ్ సిబ్బంది వెరిఫికేషన్ ఫారాన్ని పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు ఉండడానికి వీలులేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించాలని అన్నారు. కమిటీ ఆమోదించిన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి ముందుగా ఎంపీడీవో, ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని తెలిపారు. అనర్హులు ఉంటే జాబితా నుండి తొలగించాలని అన్నారు. ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ తహసిల్దార్ రాజేశ్వరి, ఎం.పి.డి.ఓ, పంచాయతీ కార్యదర్శి రేవంత్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



**వెల్గటూర్,ఏప్రిల్28(నినాదం న్యూస్):** వెల్గటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో త్వరితగతిన కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని డిసీవో సీహెచ్ మనోజ్ కుమార్,జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్ జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పాక్స్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం తూకం వేయడం, రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం తదితర ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పాక్స్ కార్యదర్శి ఎస్ పూర్ణ చందర్,స్టాఫ్ అసిస్టెంట్ అనిల్, సబ్ స్టాఫ్ సంతోష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం

### పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపిఎస్



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ బస్టాండ్‌లో చోటుచేసుకునే దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు సోమవారం పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ అవుట్‌పోస్ట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి, ముఖ్యంగా దొంగతనాల నియంత్రణకు ఈ అవుట్‌పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే బస్టాండ్ ఆవరణలో ఉన్న 45 సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశామని తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో మరో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరినట్లు వెల్లడించారు.

ఈ పోలీస్ అవుట్‌పోస్ట్‌లో 24 గంటల పాటు పోలీసు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని కమిషనర్ తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే ఈ అవుట్‌పోస్ట్‌ను సంప్రదించవచ్చని సూచించారు. అంతేకాకుండా, జేబు దొంగల చిత్రాలను ప్రజలకు కనిపించేలా ప్రత్యేక బోర్డులపై ప్రదర్శిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులు దొంగతనం చేస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని కమిషనర్ గుర్తు చేశారు. అతని వద్ద నుంచి 150 గ్రాముల బంగారం, 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై రాజన్న, ఆర్టీసీ అధికారులు ఎస్ భూపతి రెడ్డి డిప్యూటీ రీజనల్ మేనేజర్, ఆపరేషన్స్, కరీంనగర్ రీజియన్, డిపో మేనేజర్‌లు విజయ మాధురి, శ్రీనివాస్, బస్టాండ్ ఏటీఎం జి సురేష్, కార్గో మేనేజర్ రామారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిల భారతీయ స్వర్ణకార సంఘంకు ఎన్నికైన రవీంద్రచారి



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో ఆదివారం జరిగిన అఖిల భారతీయ స్వర్ణకార్ సంఘ్ జాతీయ శాఖ అధ్యక్షులు యశ్పాల్ చౌహన్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి రవివర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పధాధికారులచే ప్రమాణ స్వీకార మహోత్సవంలో స్వర్ణకార సంఘం సౌత్ ఇండియా ఇన్చార్జి జల్లపల్లి పెంటయ్య చారి సమక్షంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి , ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి ప్రతిపాదనలో ఉమ్మడి జిల్లా నుండి కందుకూరి పూర్ణాచారి జాయింట్ సెక్రెటరీ గా, శ్రీరామోజు రవీంద్ర చారి జాతీయ మెంబర్‌గా ఎన్నికయ్యారు. వీరందరికీ నియమాక పత్రం అందించి , ప్రమాణ స్వీకారం చేయించడం జరిగిందని ఇంచార్జి పెంటయ్యా చారి తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్వర్ణకార సంఘ బాధ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పాత వస్తువుల వేలం విజయవంతం

### పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపిఎస్



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఉపయోగించబడిన, పాత వస్తువుల వేలం సోమవారం. కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వేలం ద్వారా మొత్తం 4,41,100 ఆదాయం సమకూరిందని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.వేలంలో వివిధ రకాలకు చెందిన మొత్తం 7 లాట్లను ఉంచగా, వాటికి మంచి స్పందన లభించింది. పాత ఫర్నిచర్ ఇతర పనికిరాని వస్తువులను కొనుగోలు చేయడానికి పలువురు ఆసక్తి చూపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం జమ చేస్తామని వెల్లడించారు. ఈ వేలం విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బందిని ఆయన అభినందించారు.

## చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**జమ్మికుంట ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వీణవంక మండలం చల్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడి ఓపి రికార్డును తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి ఆస్పత్రికి వచ్చిన కారణాన్ని తెలుసుకున్నారు. ఫిమేల్ వార్డు సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీతో మాట్లాడారు. సాధారణ ప్రసవం గురించి అవగాహన కల్పించారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల ఆధార్, ఫోన్ నెంబర్ సేకరించి ఆయుష్మాన్ భారత్‌లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని అన్నారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు నిరంతరం అందుబాటులో ఉంచాలని అన్నారు. మహిళలకు మల్టీ విటమిన్ టాబ్లెట్లు, క్యాల్షియం ఐరన్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. టెలివిజన్లో అవగాహన కార్యక్రమాలు ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ వెంట పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ సుచిత్ర ఉన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమయంత్రం, ప్యాడీ క్లీనర్ పనితీరును పరిశీలించారు. ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరు కోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాలు ధాన్యాలను వేరువేరు కల్లాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్, ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు

### ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ పెరుమాళ్



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ పెరుమాళ్ హాజరు కాగా రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి, జిల్లాకు చెందిన శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, నియోజకవర్గ ఇన్చార్జులు పురమల్ల శ్రీనివాస్, ఒడితల ప్రణవ్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మృత్యుంజయం, ఆరెపల్లి మోహన్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలియజేసినారు.గత ప్రభుత్వంలో లక్షల రూపాయలు సంపాదించుకొన్న వాళ్లు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి పైరవీలు చేసుకుంటున్నారు.దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడ్డ, కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, పార్టీ జెండాలు మోస్తున్నారు.జిల్లాకు చెందిన కష్టపడ్డ నాయకులకు పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల కేటాయింపు విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ పై విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నమిండ్ల శ్రీనివాస్ , రఘునాథ్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, వైద్యుల అంజన్ కుమార్, ఊట్కూరి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, ఏండి తాజ్ కర్ర సత్య ప్రసన్న రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావన్ నాయక్, ముత్యం శంకర్, సిరాజు హుస్సేన్, చర్ల పద్మ, బోనాల శ్రీనివాస్, అహమ్మద్ అలీ,కుర్ర పోచయ్య,కామ్రెడ్డి రామిరెడ్డి,పంజాల స్వామి గౌడ్, ఎం రాజేందర్, ఆకుల ప్రకాష్, ఎలగందుల మల్లేశం, పత్తి కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి




**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం గండ్రపల్లి మాజీ ఎంపీటీసీ తోట లక్ష్మణ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ, తోట లక్ష్మణ్ మాతృమూర్తి ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు ఆ కుటుంబానికి అండగా నిలవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీ సంపత్ మల్లేష్ హరీష్ మధుకర్ పవన్ రంజిత్ తదితర నాయకులు ఉన్నారు.

## బిఆర్ఎస్ సభ విజయవంతంతో శ్రేణుల్లో జోష్

- ఆ ముగ్గురు మంత్రులకు ఉల్కిపాటు ఎందుకు
- బస్సులను ఆపించడంలో ఫెయిల్ అయిన మంత్రి
- శాసన సభ్యులు

### గంగుల కమలాకర్



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** భారత దేశ చరిత్రలో ఒక ప్రాంతీయ పార్టీ రాజతోచ్చవం చేయడం చరిత్ర సృష్టించిందని ఏంఎల్ఏ గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం రోజున అయన నివాసంలో ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ 17 నెలలలో రాష్ట్రము విధ్వంసం చేసిందని, సభ జరుగుతుండగానే ముగ్గురు మంత్రులు ఉల్కి పడ్డారని, తెలంగాణ ఉద్యమ సమయం లో ఆ ముగ్గురు మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైస్సార్ పార్టీలో, సీతక్క తెలుగుదేశం లో పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్‌లో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది కాదు వాళ్ళ మెడలు వంచి తెచ్చుకొన్నాం. బిఆర్ఎస్ మీటింగ్‌కు స్కూల్ బస్సులు పంపితే లక్ష పెనాల్టీ వేస్తాంని యాజమాన్యం ను ప్రభుత్వం. బెదిరించిదని దానికి భయపడ కుండా బస్సులు పంపినారు. అంటేనే మా సభ విజవంతం అయిందని అర్ధం చేసుకోవాలి, అదే మీటింగ్ కాంగ్రెస్ ఇచ్చినా ఆమీలపై దమ్ముంటే మీటింగ్ పెట్టండని సవాల్ చేశారు. మంత్రులు ఉల్కిపడకండి సభ ఫెయిల్ అని చెప్పకండి కేసిఆర్ మాట్లాడినప్పుడు ఒక్కరు కూడా బయటకు పోలేదు, తెలంగాణ ప్రజల పక్షాన పోరాడేది బిఆర్ఎస్ మాత్రమే, బస్సులు కొరకు ఇబ్బంది పెట్టారు.

తగినన్ని ఆర్టిసి బస్సులు ఇవ్వలేదు ప్రయివేట్ బస్సులు తీసుకొ న్నాం. వాటిని ఆర్టిఏ అధికారులకు చెప్పి ఆపి వేయడం. రవాణా మంత్రి అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఏంఎల్ఏ సుంకే రవిశంకర్, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, కొత్తపల్లి మాజీ మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఏ. శ్రీనివాసులు అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే దిశగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్, అధికారుల సహకారంతో ఈ సందేశం ప్రతి ఒక్కరికి చేరేలా చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మహమ్మద్ అమర్, పాలకవర్గ సభ్యులు అహ్మద్, జిల్లా కో-ఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ మహేష్, రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాలొన్నారు.

## పదేళ్ల పాలనలో తెలంగాణకు ఏం చేశారని రజితోత్సవ సంబరాలు

### వంచ శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ అడహాక్ కమిటీ, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం

**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ రజితోత్సవ సభ అట్టహాసమే తప్ప, గులాబీ సభ ప్రజలు ఆశించినంత గుబాళించ లేదని, కెసిఆర్ బిఆర్ ఎస్ పార్టీని ప్రజలు నమ్మరని ఈ సభతో తేలిపోయిందని. గత 10 ఏళ్లలో కెసిఆర్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని. ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదని. తెలంగాణ ఉద్యమం సబ్బండ వర్గాల కష్టం, అమరవీరుల త్యాగాలు, అనేక మంది బలిదానాలతో తెలంగాణ తెచ్చుకోగలిగామని. ఇందులో కేసీఆర్ పాత్ర శూన్యమని, తెలంగాణ ప్రజలను మాటల గారడీతో మోసం చేయడం తప్ప 10 ఏళ్లలో ఏం ఒరగబెట్టారని , ఎల్కతుర్తిలో రజితోత్సవ సభ నిర్వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.దళిత ముఖ్యమంత్రి ఓ నాటకం. బంగారు తెలంగాణ ఓ బూటకం. తెలంగాణ ఉద్యమం కేవలం కెసిఆర్ ముఖ్యమంత్రి కావడానికి తీసిన సినిమా. ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ ను పక్కన పెట్టి బిఆర్ఎస్ పేరుతో తెలంగాణ ఆత్మను వదిలేసిన వదిలేసిన ద్రోహి కేసీఆర్. దేశ ప్రధాని కావాలని దేశ రాజకీయాలపై దృష్టి పెట్టి, టిఆర్ఎస్ ను వదులుకొని బీఆర్ఎస్ అని పెట్టి కెసిఆర్ కలలు కన్నారు. . మోడీ, కేడి 11 సంవత్సరాల తెలంగాణకు 11 రూపాయలు ఇవ్వలేదని ఎల్కతుర్తి రజితోత్సవ సభలో ప్రగల్భాలు పలికాడు. కాలం కలిసి రాలేదు, మళ్లీ జై తెలంగాణ సభ పెట్టారని దుయ్యబట్టారు. బిఆర్



ఎస్, టిఆర్ఎస్ పార్టీ ఒకటేనని ప్రజలను నమ్మిం చేందుకు ఈ రజితోత్సవ సం బరాలు చేసు కోవడం, ప్రజల దృష్టిని మళ్లించడానికి కెసిఆర్ కుట్రలు, కుతం త్రాలు పన్నుతు న్నారని అగ్గిపెట్టె దొరకని హరీష్ రావు, కేటీఆర్, కవిత, సంతోష్ రావు, వినోద రావులు టిఆర్ఎస్‌లో ఉన్నంతకాలం కెసిఆర్ కు ఓటమి తప్పదన్నారు.రజితోత్సవ సభలో కెసిఆర్ చేసిన ప్రసంగం ఒక బూటకమని తేలిపోయింది. ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న పుడు తెలంగాణ పదాన్ని నిషేధించే ప్రయత్నం చేశారని కల్ల బొల్లి మాటలు, ఊకదంపుడు ప్రసం గాలతో మళ్లీ తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ కోసం చంద్ర బాబు నాయుడు లేఖ ఇస్తేనే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ మర్చిపోయి సోయి లేకుండా మాట్లాడం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు అంటే కెసిఆర్ కు అంత భయం ఎందుకు? చంద్రబాబు పేరు ఎత్తెనది కేసీఆర్‌కు నిద్ర పట్టడం లేదేమో, దొంగ దొంగ అంటే లాగులు తడుపుకోవడం దేనికి? తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆమోదించలేదు. గత పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని దరిదాపుల్లోకి చేరనివ్వ లేదు. పార్లమెంట్ ఎన్నికలలో గుండు సున్నాను కేసీఆర్ చేతిలో పెట్టి ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకోమని తీర్పు ఇచ్చారు. అయినా కెసిఆర్ లో మార్పు రాలేదన్నారు.

# నోటిలో ఈ లక్షణాలు కనిపిస్తే లైట్ తీసుకోవద్దు



కనిపిస్తే వాటి మూల కారణం తెలుసుకొని చికిత్స చేయాలి. ఈ సమస్యలను చిన్నవిగా తీసుకోకూడదు. ఎందుకంటే చిన్నచిన్న లక్షణాలు కూడా పెద్ద సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుంది. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.నోటి ఆరోగ్యాన్ని కాపాడుకో వడానికి పుష్కలంగా నీరు తాగడం చాలా మంచిది. నీరు తాగడం వల్ల నోటిలో తేమ పెరుగు తుంది. లాలాజల ఉత్పత్తి బాగా జరుగుతుంది. ఇది దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగడం మంచిది. ఇది నోటి ఆరోగ్యాన్ని కాపాడటమే కాదు మొత్తం శరీర ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచుతుంది.

*.శరీరంలోని అనేక రకాల వ్యాధుల లక్షణాలు నోటిలో మొదటగా కనిపిస్తాయి. నోటిలో చిన్నచిన్న మార్పులు వచ్చాయంటే.. శరీరంలో ఏదో తేడా జరుగుతోంది అని భావించాలి. ఈ మార్పులను గమనిస్తే పెద్ద వ్యాధులను ముందే గుర్తించడానికి అవకాశం ఉంటుంది. ఆరోగ్య పరిరక్షణలో ఇది ఒక మంచి అడుగు.నోటిలో ఉండే సూక్ష్మజీవులు మొదటగా దంతాలను ప్రభావితం చేస్తాయి. ఆ తరువాత చిగుళ్లపై ప్రభావం చూపుతాయి.*

.నోటిలో పెరిగిన సూక్ష్మజీవులు శరీరంలోకి చొచ్చుకుపోతాయి. తర్వాత అవి రక్తనాళాల్లోకి చేరి శరీరంలోని ఇతర భాగాల్లోనూ వ్యాధులు పెంచుతాయి. అందుకే నోటిని శుభ్రంగా ఉంచడం చాలా అవసరం.మధుమేహం ఉన్నవారు ఎక్కువగా చిగుళ్ల సమస్యలతో బాధపడతారు. షుగర్ ఎక్కువగా ఉండడం వల్ల చిగుళ్లలో వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందుతాయి. చిగుళ్లు నొప్పి రావడం, దంతాలు నెమ్మదిగా వదులుగా మారడం జరుగుతుంది. దీనివల్ల దంతాలను కోల్పోయే అవకాశం కూడా ఉంటుంది.పేగు వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, గుండె సంబంధిత జబ్బులు నోటి ఆరోగ్యానికి బలమైన సంబంధం కలిగి ఉంటాయి. నోటిలో వ్యాధి లక్షణాలు కనిపిస్తే శరీరంలోని ఇతర అవయవాలలో కూడా సమస్యలు మొదలై ఉంటాయని భావించాలి. అందుకే నోటిలో మార్పులు కనిపిస్తే సాధారణంగా తీసిపారేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.కొంతమందికి తరచుగా నోరు పొడిబారడం కనిపిస్తుంది. నాలుకకి అంటుకున్నట్టు అనిపిస్తుంది. నోటిలో చికాకు ఎక్కువగా ఉంటుంది. ఇది చిన్న సమస్యలా కనిపించినా.. అసలు సమస్యకు ఇది ముఖ్యమైన సంకేతం కావచ్చు. నోటిలో తేమ తగ్గిపోతే నోటిలోని సూక్ష్మజీవులు పెరుగుతాయి.సాధారణ పరిస్థితుల్లో లాలాజలం నోటిని శుభ్రంగా ఉంచుతుంది. లాలాజలం వల్ల నోటిలో ఉన్న హానికరమైన సూక్ష్మజీవులు తొలగిపోతాయి. కానీ లాలాజలం సరిపోకపోతే దంతాలు వదులుగా మారే అవకాశం ఉంటుంది. ఇది తర్వాతి దశలో దంతాలు తొలగిపోవడానికి కారణం అవుతుంది.నోటిలో వ్యాధి లక్షణాలు



## పని వెంటనే పూర్తి చేసేయాలా..
# మీ వర్క్ ఫోకస్ పెంచే సీక్రెట్ ఫుడ్స్



.పని వాతావరణంలో ఏకాగ్రత, ఉత్పాదకతను పెంచడం ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ సవాలుగా మారింది. రోజంతా కంప్యూటర్ స్క్రీన్‌ల ముందు గడపడం లేదా వరుసగా సమావేశాల్లో పాల్గొనడం వల్ల మానసిక అలసట, ఏకాగ్రత తగ్గుతాయి.అయితే, సరైన సమయంలో ఆరోగ్యకరమైన స్నాక్స్ తీసుకోవడం ద్వారా మీ మెదడును చురుగ్గా ఉంచి, శక్తిని పెంచవచ్చు. పనిలో ఫోకస్ అండ్ ప్రొడక్టివిటీని మెరుగుపరిచే ఆరు ఆరోగ్యకరమైన స్నాక్స్ ఇవి. ఈ స్నాక్స్ సులభంగా తయారు చేసుకోవచ్చు. పోషకాలతో నిండినవి, మీ రోజువారీ ఆఫీస్ రొటీన్‌కు సరిపోతాయి.

**.1. బాదం, వాల్‌నట్స్** బాదం, వాల్‌నట్స్ వంటివి ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ %జు%, మెగ్నీషియంకు అద్భుతమైన సోర్స్. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఒక చిన్న డబ్బాలో 10-12 బాదం లేదా వాల్‌నట్స్‌ను ఆఫీస్‌కు తీసుకెళ్లండి. ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచి, మధ్యాహ్నం శక్తి తగ్గిపోకుండా చేస్తాయి. ఉప్పు లేదా చక్కెర కోటింగ్ లేని గింజలను ఎంచుకోండి.

**2. గ్రీక్ యోగర్ట్, బెర్రీలు**
.గ్రీక్ యోగర్ట్ ప్రోటీన్, ప్రోబయోటిక్స్‌తో నిండి ఉంటుంది, ఇవు జీర్ణక్రియను మెరుగుపరిచి మానసిక స్పష్టతను పెంచుతాయి. ఒక చిన్న కప్పు గ్రీక్ యోగర్ట్‌లో స్ట్రాబెర్రీలు లేదా బ్లూబెర్రీలు వంటి తాజా బెర్రీలను కలపండి. బెర్రీలలోని యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి దృష్టిని మెరుగుపరుస్తాయి. ఈ స్నాక్ ఆఫీస్‌లో సులభంగా తినడానికి అనువైనది తాజాగా ఉంటుంది.

**3. హమ్మస్‌తో కూరగాయ స్టిక్స్**
.క్యారెట్, కీర దోసకాయ, బెల్ పెప్పర్ స్టిక్స్‌తో హమ్మస్ అనే ఒక ఆరోగ్యకరమైన, రుచికరమైన స్నాక్ చేసుకోవచ్చు. హమ్మస్‌లోని చికిపీస్ ప్రోటీన్, ఫైబర్‌ను అందిస్తాయి, ఇవి శక్తిని స్థిరంగా ఉంచుతాయి. కూరగాయలు విటమిన్లు ఖనిజాలను అందించి, మీ మెదడును చురుగ్గా ఉంచుతాయి. ఒక చిన్న డబ్బాలో హమ్మస్ ముందుగా కట్ చేసిన కూరగాయలను తీసుకెళ్తే సులభంగా ఆఫీస్ బ్రేక్ సమయంలో తినొచ్చు.

**4. అవకాడో టోస్ట్**
.అవకాడో టోస్ట్ ఒక సింపుల్ అండ్ హెల్తీ స్నాక్, ఇది ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్‌ను అందిస్తుంది. ఒక సన్నని బ్రౌన్ బ్రెడ్ స్లైస్‌పై అవకాడోను మెత్తగా రుద్ది, కొద్దిగా నిమ్మరసం ఒక చిటికెడు ఉప్పు జోడించండి. అవకాడోలోని ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి, బ్రౌన్ బ్రెడ్ సంక్లిష్ట కార్బోహైడ్రేట్లను అందిస్తుంది, ఇవి శక్తిని ఎక్కువ సేపు నిలుపుతాయి. ఈ స్నాక్‌ను ఆఫీస్‌కు తీసుకెళ్లడానికి ఒక ఎయిర్‌టైట్ డబ్బాలో ప్యాక్ చేయండి.

**5. బాయిల్డ్ ఎగ్ స్లైస్**
.బాయిల్డ్ ఎగ్ ఒక సులభమైన ప్రోటీన్‌తో నిండిన స్నాక్, ఇది దీర్ఘకాల శక్తిని అందిస్తుంది. ఒక లేదా రెండు గుడ్లను ఉడకబెట్టి, కొద్దిగా నల్ల మిరియాలు లేదా చాట్ మసాలా చల్లండి. గుడ్డులోని ప్రోటీన్ కోలిన్ మెదడు కణాల సమాచార ప్రసారాన్ని మెరుగుపరుస్తాయి, దృష్టిని పెంచుతాయి. ఈ స్నాక్ తయారు చేయడానికి కొన్ని నిమిషాలు మాత్రమే పడుతుంది ఆఫీస్ డెస్క్ వద్ద తినడానికి అనుకూలంగా ఉంటుంది.

**6. బేరీ స్మూతీ**
.ఒక చిన్న స్మూతీ బాటిల్‌లో బెర్రీలు, బనానా, కొద్దిగా గ్రీక్ యోగర్ట్ లేదా బాదం పాలను కలిపి ఒక రిఫ్రెషింగ్ స్మూతీ తయారు చేయండి. బెర్రీలు యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి, బనానా సహజ చక్కెరలు పొటాషియంను అందిస్తుంది, ఇవి మానసిక అలసటను తగ్గిస్తాయి. ఈ స్మూతీని ఉదయం తయారు చేసి, ఆఫీస్‌లో చిన్న బ్రేక్ సమయంలో సిప్ చేయండి. చక్కెర జోడించకుండా సహజ రుచులను ఆస్వాదించండి.

## పుట్టగొడుగులను
# లొట్టలేసుకుని తింటున్నారా?

.నోటికి రుచిగా ఉండాలే కానీ.. ఈ మధ్య కాలంలో చాలామంది ఏది పడితే అది, ఎలా పడితే అలా తినేస్తున్నారు. కొన్ని ఆహార పదార్థాలను ఎలా తినాలో అలానే తినాలి. ఇష్టమొచ్చినట్లు తింటామంటే తర్వాత చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎంతో జాగ్రత్తగా తినాల్సిన ఆహార పదార్థాలలో పుట్టగొడుగులు(మష్రూమ్) ఒకటి. పుట్టగొడుగులు సరిగ్గా తింటే ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో.. సరిగ్గా తినకుంటే రివర్స్ అయి తీవ్ర అనారోగ్య సమస్యలు



వస్తాయి.సరిగ్గా ఉడికించని షిటేక్ పుట్టగొడుగులను తింటే వీపు అంతటా దురదతో కూడిన దద్దుర్లు రావొచ్చు. ఆ దద్దుర్లు, కొరడాతో కొట్టినట్లుగా చారలుగా, ఎరుపు రంగులో కనిపిస్తాయి. ఇది లెంటినాన్ అనే కార్బోహైడ్రేట్‌కు అధికంగా వచ్చే తాపజనక ప్రతిచర్య వల్ల వస్తుంది. సాధారణంగా వంట సమయంలో అధిక ఉష్ణోగ్రతల వద్ద కార్బ్ విచ్ఛిన్నమవుతుంది, కానీ పచ్చి, ఉడికించని షిటేక్ పుట్టగొడుగులు సరిగ్గా ఉడకుండానే తింటే రక్కాలొచ్చేలా గోక్కోవాల్సి వస్తుంది.అయితే మంచిగా ఉడికించిన మష్రూమ్స్ కర్రీ తింటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.. చలికి తట్టుకోలేని వారు మష్రూమ్స్ తింటే మంచి ఫలితం ఉంటుంది. పుట్టగొడుగులను తినడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, థైరాయిడ్ మొదలైన వాటి ప్రమాదాన్ని కడుపు సమస్యలు లేదా అల్సర్ సమస్యలు ఉన్నవారిలో పుట్టగొడుగులను తినడం వల్ల ఈ సమస్య తగ్గుతుంది. ఇది మీ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుట్టగొడుగుల్లో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. అలాగే మలబద్ధకం లక్షణాలను తగ్గించడానికి పుట్టగొడుగులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మొటిమల సమస్యలకు చెక్ పెట్టేందుకు కూడా పుట్టగొడుగులు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. కాబట్టి మీరు మీ రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులను తీసుకోవడం ప్రారంభిస్తే, మొటిమలను తగ్గించుకోవచ్చు. అయితే ఒక్క విషయం గుర్తుపెట్టుకోండి.. బాగా ఉడికించిన తర్వాతనే వాటిని తినాలి.

## మీరు ఈ స్కీమ్‌లో చేరితే
# నెలకు రూ.9,250



.పోస్టాఫీస్ అనేక ప్రజాదరణ పొందిన పథకాలను ముందుకు తెస్తోంది. ఈ ప్రాజెక్టులలో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. మీ ఆర్థిక పరిస్థితిని బట్టి మీరు ప్లాన్‌లను ఎంచుకోవచ్చు.మీరు పెట్టుబడుల ద్వారా స్థిరమైన ఆదాయం కోరుకుంటే, మీరు పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ లాగా ఒకేసారి పెట్టుబడి పెట్టాలి. ఈ పెట్టుబడిపై వచ్చే వడ్డీ ప్రతి నెలా మీకు చేరుతుంది. 18 ఏళ్లు పైబడిన ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. మీరు రూ.100 చెల్లించి పోస్టాఫీసులో ఖాతా తెరవవచ్చు.డిపాజిట్ చేసిన నెల తర్వాత నుండి మెచ్యూరిటీ తేదీ వరకు మీకు వడ్డీ లభిస్తుంది. ఒక ఖాతాను వ్యక్తిగతంగా లేదా ఒక వ్యక్తి సంయుక్తంగా తెరవవచ్చు. ఒకే ఖాతాలో గరిష్టంగా రూ. 9 లక్షల వరకు, ఉమ్మడి ఖాతాలో రూ. 15 లక్షల వరకు జమ చేయవచ్చు.మీరు నామినీని సూచించే అవకాశం కూడా పొందుతారు. మెచ్యూరిటీ తేదీకి ముందే పెట్టుబడిదారుడు మరణిస్తే, నామినీకి ఆ మొత్తం లభిస్తుంది. కానీ ఈ ప్రాజెక్టుకు ఎటువంటి పన్ను మినహాయింపులు లేవు.పోస్టాఫీసు ప్రస్తుతం నెలవారీ ఆదాయ పథకంపై 7.4 శాతం వడ్డీని చెల్లిస్తోంది. ప్రాజెక్టు వ్యవధి ఐదు సంవత్సరాలు. మీరు ఉమ్మడి ఖాతాలో రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టి నెలకు రూ.9,250 సంపాదించవచ్చు. మీకు 7.4 శాతం వడ్డీ వస్తే ప్రతి నెలా వడ్డీగా రూ. 9,250 అందుతుంది. మీరు రూ.9 లక్షలు పెట్టుబడి పెడితే, మీకు మొత్తం రూ.66,600 వడ్డీ లభిస్తుంది. నెలవారీ ఆదాయం రూ. 5,550.

# మే 21న మార్కెట్లో సందడి చేయనున్న టాటా మోటార్స్

.టాటా మోటార్స్ మే 21న పెద్ద సందడి చేయబోతోంది. కంపెనీ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ కారు టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ లాంచ్ చేసనుంది.టాటా మోటార్స్ ఈ కారు మే 21న మార్కెట్లోకి వస్తుందని కంపెనీకి సంబంధించిన వర్గాలు తెలిపాయి. టాటా ఆల్ట్రోజ్ ఒక ప్రీమి యం హ్యాచ్‌బ్యాక్ కారు. ఇది క్రాస్‌ఓవర్ హ్యాచ్‌బ్యాక్ కూడా. మార్కెట్లో ఇది మారుతి బాలెనో, మారుతి స్విఫ్ట్ వంటి కార్లతో నేరుగా పోటీపడు తుంది. దీని ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తోంది. ఇది ఇప్పుడు పూర్తి కానుంది.ఈసారి డిజైన్‌తో పాటు, టాటా ఆల్ట్రోజ్‌లో అనేక ఇతర మార్పులను చూడవచ్చు. ఇటీవల దాని అనేక షాట్లు కూడా బయటపడ్డాయి. దీనిలో మీరు కొత్త హెడ్‌లైట్‌ను చూడవచ్చు. టాటా నెక్సాన్, హారియర్‌లలో కూడా ఇలాంటి మార్పులు చేయనుంది. టాటా ఆల్ట్రోజ్ గ్రిల్, బంపర్ కూడా అప్‌డేట్ చేసినట్లు తెలుస్తోంది. ఇది మునుపటి కంటే స్పోర్టియర్ లుక్‌ని ఇస్తుంది.ఇది మాత్రమే కాదు.. మీరు కొత్త టాటా ఆల్ట్రోజ్‌లో 6-ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా పొందవచ్చు. ఈ కారులో వెంటిలేటెడ్ సీట్లను కంపెనీ అందించగలదు. అదే సమ యంలో దాని పెట్రోల్, డీజిల్, పవర్‌ట్రెయి న్‌లో పెద్దగా మార్పు ఉండ దు. దీనికి జోడించగల ఒక పెద్ద కొత్త ఫీచర్ కెమెరా ఆధారిత ఈ ఫీచర్ ఇప్పుడు రూ. 10 లక్షల కంటే తక్కువ ధర ఉన్న అనేక కార్లలో అందుబా టులో ఉంది.

# ఇక పత్రాలన్నీ ఒకే పోర్టల్‌లో అప్‌డేట్

### కేంద్రం సరికొత్త వ్యవస్థ..
### ఇది ఎలా పని చేస్తుంది?

.ఆధార్, పాన్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైన వాటిలో పేరు, చిరునామా, మొబైల్ నంబర్ మార్చడానికి ప్రజలు ఇకపై వేర్వేరు కార్యాలయాలను సందర్శించాల్సిన అవసరం లేదు.కేంద్ర ప్రభుత్వం ఏకీకృత డిజిటల్ గుర్తింపు వ్యవస్థను అమలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. దీని కోసం ప్రజలు నిర్మిస్తున్న పోర్టల్‌లో ఒకే చోట చిరునామా, నంబర్ మొదలైన వాటిని అప్‌డేట్ చేసుకోవచ్చు. ఈ మార్పు అవసరమైన అన్ని గుర్తింపు కార్డులలో స్వయంచాలకంగా అప్‌డేట్ అవుతాయి.

ఈ పోర్టల్ ఎలా పనిచేస్తుంది? ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ వంటి అన్ని గుర్తింపు కార్డులు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉండే విధంగా పోర్టల్ రూపొందించారు. అప్‌డేట్ కోసం మీరు పోర్టల్‌కి వెళ్లి ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఉదాహరణకు మొబైల్ నంబర్ మార్చడానికి ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. చిరునామా మార్చడానికి ప్రత్యేక ఆప్షన్. సంబంధిత పత్రాలను అప్‌లోడ్ చేయాలి. మార్పు మూడు పని దినాలలో అన్ని



పత్రాలలో అప్‌డేట్ అవుతాయి.

.కొత్త గుర్తింపు కార్డు ఎలా పొందాలి?ఈ మార్పుతో ఈ పోర్టల్‌లో కొత్త గుర్తింపు కార్డు పొందడానికి ఒక ఎంపిక ఉంటుంది. దీని కోసం మీరు రుసుము చెల్లించి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. కొత్త అప్‌డేట్‌తో కూడిన గుర్తింపు కార్డు 7 పని దినాలలోపు పోస్ట్ ద్వారా మీ ఇంటికి చేరుతుంది. కార్యాలయానికి వెళ్లి గుర్తింపు కార్డు పొందాలనుకునే వారికి ఒక ఎంపిక కూడా ఉంది.ఆప్షన్ ఎంచుకున్న తర్వాత వారి మొబైల్‌లో అప్‌డేట్ చేసిన గుర్తింపు కార్డును పొందే తేదీ, సమయం వారికి తెలుస్తుంది.ప్రస్తుతం ట్రయల్ రన్ జరుగుతోంది. త్వరలో ఇది అందుబాటులోకి రానుంది. కొన్ని సాంకేతిక, చట్టపరమైన సమస్యలు ఉన్నాయి. అవి పరిష్కారం చివరి దశలో ఉన్నాయి. ముఖ్యంగా డేటాను సురక్షితంగా ఉంచడానికి పూర్తి ప్రూఫ్ వ్యవస్థను రూపొందించడం ఒక సవాలుగా ఉంది. ఇప్పటివరకు జరిగిన ట్రయల్ రన్లలో 92% కంటే ఎక్కువ ఖచ్చితత్వం సాధించింది.98% లేదా అంతకంటే ఎక్కువ ఖచ్చితత్వం సాధించిన వెంటనే, దీనిని పరీక్ష కోసం అమలు చేస్తారు. ఆ తర్వాత కొన్ని నెలలకు ఈ పోర్టల్ సాధారణ ప్రజల కోసం ప్రారంభించనున్నారు. అయితే పోర్టల్ పేరు ఇంకా నిర్ణయించలేదు. తుది పరీక్ష పూర్తయిన తర్వాత దాని పేరు నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది. ఏదీ ఏమైనా ఇది త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.

# బంగారం చేయిస్తున్నారా

### -షాపువారు మీ నుంచి దాచే 5 సీక్రెట్స్

.బంగారం చేయిస్తున్నారా.. షాపువారు మీ నుంచి దాచే 5 సీక్రెట్స్.. తెలియకుంటే మోసపోతారు..బంగారం కొనడం అనేది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం. డబ్బును దాచాలన్నా, పొదుపు చేయాలన్నా, శుభకార్యాలు జరపాలన్నా అన్నింటికీ బంగారంతోనే ముడి పడి ఉంటుంది.అయితే, బంగారం కొనేటప్పుడు బంగారం షాపు వారు చెప్పే లెక్కలను కొంచెం శ్రద్ధగా పరీక్షించుకోవాలి. వారు చెప్తున్న విషయాలను సరిచూసుకోవాలి. లేదంటే బంగారం ధరలు కొండెక్కిన వేళ మోసపోయే ప్రమాదం ఉంది. బంగారం విక్రయదారులు మీ నుంచి దాచే ఈ 5 రహస్యాల గురించి తెలుసుకోండి.

**1. సీక్రెట్ చార్జీలు..**
.బంగారం కొనేటప్పుడు, షాపు వారు అదనపు ఖర్చుల గురించి కొన్నిసార్లు ముందే స్పష్టంగా చెప్పరు. ఇందులో తయారీ ఖర్చులు, వృథా ఖర్చులు, పన్నులు ఉంటాయి. ఈ ఖర్చులు బంగారం ఫైనల్ ధరను గణనీయంగా పెంచుతాయి. కొనుగోలుదారులు ఈ ఖర్చుల గురించి



తెలుసుకోకపోతే, వారు ఊహించని ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుంది.

**2. స్వచ్ఛత గురించి తప్పుడు సమాచారం**
.కొందరు బంగారం షాపువారు, నగలు తయారు చేసేవారు బంగారం స్వచ్ఛత గురించి తప్పుడు సమాచారం ఇస్తారు. ఉదాహరణకు, 22 క్యారెట్ల బంగారం అని చెప్పి, 18 క్యారెట్ల బంగారాన్ని విక్రయించవచ్చు. ఈ విషయాన్ని స్పష్టంగా వెల్లడించకపోవడం వల్ల కొనుగోలుదారులు మోసపోయే అవకాశం ఉంది.

కాబట్టి దీని గురించిన సమాచారాన్ని ముందే తెలుసుకుని ఉండాలి.

**3. తూకంలో తికమకలు..**
.బంగారం బరువును కొలిచే సమయంలో, కొందరు తప్పుడు త్రాసులను ఉపయోగించవచ్చు లేదా ఆభరణాల్లో ఉన్న రాళ్లు లేదా ఇతర అలంకరణల బరువును బంగారం బరువుతో కలిపి చూపించవచ్చు. ఇది బంగారం బరువును ఎక్కువగా చూపించి, ధరను పెంచేందుకు దారితీస్తుంది.

**4. పాత లేదా రీసైకిల్ చేసిన బంగారం**
.కొన్ని సందర్భాల్లో పాత లేదా రీసైకిల్ చేసిన బంగారు ఆభరణాలను కొత్తవిగా చూపించి విక్రయిస్తారు. ఇటువంటి బంగారం తరచూ నాణ్యతలో తక్కువగా ఉంటుంది, కానీ కొనుగోలుదారులకు ఈ విషయం తెలియకపోవచ్చు.

**5. బైబ్యాక్ నిబంధనలు**
.బంగారం తిరిగి విక్రయించే సమయంలో తమ బైబ్యాక్ విధానాల గురించి స్పష్టంగా వెల్లడించరు. తిరిగి కొనేటప్పుడు వారు గణనీయమైన మొత్తాన్ని తగ్గించవచ్చు లేదా తక్కువ రేటును అందించవచ్చు. ఈ విషయం కొనుగోలు సమయంలో చెప్పకపోవడం వల్ల కొనుగోలుదారులు నష్టపోవచ్చు.బంగారం కొనేటప్పుడు, స్వచ్ఛత ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలి, వివరణాత్మక బిల్లింగ్‌ను అడగాలి, మార్కెట్ రేట్లను సరిపోల్చాలి. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా మీరు మోసపోకుండా సురక్షితంగా బంగారం కొనుగోలు చేయవచ్చు.

# మార్కెట్

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు
### -కానీ ఈ కంపెనీ షేర్లు నష్టాల్లో



.దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు రాణిస్తున్నాయి. సెన్సెక్స్ 130 పాయింట్ల లాభంతో స్టార్ట్ కాగా..నిఫ్టీ 24,100 దగ్గర మొదలైంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎంఅండ్‌ఎం, సన్‌ఫార్మా, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ, ఎన్టీపీసీ, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి.మార్కెట్ రోజులో ఎగువ స్థాయిలో ట్రేడవుతోంది. నిఫ్టీ 250 పాయింట్లకు పైగా పెరిగింది. బ్యాంక్ నిఫ్టీ దాదాపు 1.5% పెరిగి 750 పాయింట్లు పెరిగింది. మిడ్‌క్యాప్ దాదాపు 1.5% పెరిగింది. సెన్సెక్స్ 1,000 పాయింట్లు పెరిగి 80,200 దాటింది. ఈ క్రమంలో ప్రస్తుతం రిలయన్స్, భారత్ ఎలక్ట్రిక్, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, శ్రీరామ్ ఫైనాన్స్, %ఎజూ% టెక్, ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఈ రికార్డు పెరుగుదల అనేక ఆర్థిక సూచికలు, షేర్ బాజార్లలో ప్రగతిని సూచిస్తూ, ప్రముఖ రంగాలలో వృద్ధిని చూపిస్తోంది. నికర లాభాలు, పలు కీలక రంగాలలో పాజిటివ్ పనితీరుతో, మ్యూచువల్ ఫండ్స్, ఇన్వెస్టర్ల మధ్య నమ్మకం కూడా పెరిగింది.



## ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి, ఏప్రిల్ 28(నినాదం):**
ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులకు సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అన్నారు. శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పులపల్లి గ్రామానికి చెందిన కనకయ్య తనకు సర్వే నెంబర్ 778 లో 30 గుంటలు, 779 లో 30 గుంటల భూమి ఉందని, భూ భారతి ద్వారా పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన డి.నరేందర్ తమ అమ్మకు ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 76 ప్రకారం సర్వే నెంబర్ 68 లో 125 చదరపు గజాల భూమి వచ్చిందని, తమ అమ్మగారు 2020 అక్టోబర్ 18న మరణించారని ఆ భూమిని అమ్మ వారసులైన తమ పేరు మీద మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహశీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. డి.చంద్రశేఖర్ సరెండర్

### -రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్

**పెద్దపల్లి, ఏప్రిల్ -28 (నినాదం న్యూస్):**
రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ను సరెండర్ చేస్తున్నట్లు రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.దయాల్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 26 న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ రామగుండం ఆసుపత్రి పరిశీలన సందర్భంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆసుపత్రిలో ఎం.ఐ.సి.యూ వార్డు పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే అవమానకరంగా వ్యవహరించడం ఆసుపత్రిలో రోగులకు జరిగే సేవలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం పట్ల,జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు.రోగులతో కూడా దురుసుగా ప్రవర్తిస్తారని అనేక ఫిర్యాదుల ఉన్నాయని,ఎటువంటి సమాచారం అందించకుండా రెండు రోజుల పాటు విధులకు గైర్హాజరు అయ్యారని, తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ ను సరెండర్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డా.బి.చంద్రశేఖర్ ను ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులకు సరెండర్ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉపాధి కూలీలను శ్రమదోపిడీకి గురి చేస్తున్న ప్రభుత్వాలు



**మంథని ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలను శ్రమదోపిడి గురి చేస్తున్నాయని కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ విమర్శించారు.సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం తోట గోపయ్య పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో కూలీలు ఎండలో మూడు కిలోమీటర్లు కాలినడకన నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్నారని అన్నారు. ఇంత దూరం ఎర్రటి ఎండలో కాలినడకన వచ్చి పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు.వారం వారం ప్లే స్లిప్పులు వేతనాలు విడుదల చేసి సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా తోట వెంకటేశం సభ్యులుగా రమేష్ రెడ్డి మల్లయ్య సాయికుమార్ శ్రీను ఎన్నుకున్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల్ల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన పనతి హిమబిందు అనారో గ్యంతో బాధపడు తుండగా 4,00,000 ఎల్ ఓ సి మంజూరు చేయించారు.పనతి హిమబిందు నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 4 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగ్రవాద రాక్షస చర్యలకు నిరసనగా పెద్దపల్లి బంద్



**పెద్దపల్లి, ఏప్రిల్28(నినాదం):**
పెహల్గాంలో 27మంది హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా మంగళవారం చేపట్టబోయే పెద్దపల్లి బందుకు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు పల్లె సదానందం మాట్లాడుతూ, ముస్లీం ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ చర్యకు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. మంగళవారం జరిగే బందులో తమ శ్రేణులు పాల్గొంటాయని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నాయకులు పర్శసమయ్య,మౌటమ్ నర్సింగం, మొర మనోహర్,శివంగారి సతీష్, మంథని కృష్ణ,మొలుగూరి రాజవీర్, సంతోష్, నితీష్,తివారి,బండ కరుణాకర్ పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ

- తెలంగాణ ప్రజలంతా తొలి సిఎం కేసీఆర్ వైపే
- సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కుంభమేళ తరహాలో జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ సభ చరిత్ర లో నిలిచిపోతుందని సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంట ఉన్నారని, మొన్నటి ఎన్నికల్లో మోసపోయామని , నిన్న ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిరూపించిందన్నారు. రామగుండం నియోజకవర్గం ఒక ఉద్యమాల పురిటిగడ్డగా పేరొందిందని, ఉద్యమ సమయంలో ఏ పిలుపిచ్చిన ప్రభంజనంలా తరలివచ్చిన ప్రజానీకం నిన్నటి రజతోత్సవ సభకు 5 వేల మంది జనం ఈ ప్రాంతం నుండి తరలివచ్చి విజయవంతం చేసినందుకు, వారిని సభకు తరలించడంలో కష్టించిన మాజీ ప్రజా ప్రతినిధులకు, గులాబీ సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసి అడగాలన్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజే కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పుచేసామన్న భావనలో తెలంగాణ ప్రజానీకం ఉందని, మళ్ళీ కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.. ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,గోపు ఐలయ్య యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి,బోడ్డు రవీందర్ ముద్దసాని సంధ్యారెడ్డి, నీరటి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, అచ్చే వేణు,మెతుకు దేవరాజు, నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకన్న ఆవునూరి వెంకటేష్ కర్రీ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

### టిఆర్ఎస్ శ్రేణుల్లో

## నూతన ఉత్సాహం నింపిన కేసీఆర్ స్పీచ్

- సభ సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్



**మంథని టౌన్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**తెలంగాణ సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ స్పీచ్ టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపిందని సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజతోత్సవ సభకు ఎన్ని అడ్డంకులు పెట్టిన మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమేల మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లు,వివిధ వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను సక్సెస్ చేసినందుకు ఆయన ద ్ న్య వా ద ్ వ ు ల ు తెలియజేశారు,గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలను ,కార్యకర్తలను, అభిమానులను సభకు తీసుకువెళ్లి సభా సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటను అర్థం చేసుకోవాలని ఆయన స్ఫూర్తితోనే ముందడుగు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన భీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన కార్మికులు, కర్షకులు ,మేధావులు, పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలో యువకుడి దారుణ హత్య

- అక్రమ సంబంధమే ప్రాణం తీసింది
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**పెద్దపల్లి, ఏప్రిల్ 28(నినాదం):**
అందరూ చూస్తుండగానే ఓ యువకుడిని మరో యువకుడు కత్తితో మెడపై దారుణంగా నరికి చంపిన సంఘటన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో సోమవారం చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా అప్పన్నపేటకు చెందిన పొలం కుమార్ వ,38 అను అతను సోమవారం 3 గంటల సమయంలో ఒక మహిళతో కలిసి వ్యవసాయ మార్కెట్ కు వచ్చాడు.కొంత సేపటికి, ధర్మారం మండలం దొంగతుర్తికి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ అక్కడకు చేరుకొని తన వెంట తెచ్చుకున్న కత్తితో మృతుడు కుమార్ పై దాడి చేసి మెడపై నరికాడు.తీవ్ర రక్తస్రావం కావడంతో కుమార్ అక్కడికక్కడే మరణించాడు. హతుడితో ఉన్న మహిళ సంఘటనకు చూసి స్పృహ కోల్పయింది.స్పృహ తప్పిన మహిళ నింధితుడి భార్య అని తెలిసింది.చనిపోయిన కుమార్ మృతదేహాన్ని కూడా వదులకుండా నింధితుడు తన్నుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.వాటిని చూసిన జనం భయాందోళనకు గురయ్యారు. నింధితుడు సంతోష్,హతుడు కుమార్లు ఇద్దరు సడ్డకులు,మృతుడు కుమార్ కు 12 ఏండ్ల క్రితం వివాహం జరిగింది.భార్య ముగ్గురు పిల్లలున్నారు. నింధితుడు సంతోష్ భార్యతో మృతుడికి వివాహేతర సంబంధం ఉందనే కారణం గానే హత్య జరిగినట్లు తెలుస్తుంది. సంఘ టన స్థలానికి చేరుకున్న డీ.సీ.పీ. కరుణా కర్,సీ.ఐ. ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమై ఉంటుందనే కోణంలోనే విచారణ చేపట్టినట్లు డీ.సీ.పీ. కరుణాకర్ తెలిపారు.



## ప్రజావాణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):**
ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు మండలంలోని ఓత్కులపల్లి గ్రామ రైతులు ఆస్నాద్ శివారులో గల 55 ఎకరాల భూమికి సంబంధించి విరాసత్ పట్టా అమలు చేయాల్సిందిగా దరఖాస్తు చేసినారు. కన్నెపల్లి మండలంలోని కొండగొర్ల సత్తన్న తనకు ముత్తాపూర్ శివారులో కొంత భూమి ఉందని దానికి పట్టా ఇప్పించవలసిందిగా దరఖాస్తు చేసినారు. మంచిర్యాల మండల కేంద్రంలోని నంద్యాల చంద్రమౌళి రెడ్డి మంచిర్యాల సబ్ రిజిస్ట్రేషన్, రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ వసూళ్లు, చట్ట వ్యతిరేక రిజిస్ట్రార్ విధివిధానాలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు అందజేశారు. నర్సాపూర్ మండల కేంద్రంలోని పల్లె లావణ్య ఎం.సీ.ఏ. నందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశానని జిల్లాలోని ఏదైనా కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టుని ఇప్పించవలసింది గా దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల కేంద్రంలోని సబ్బని శ్రీహిత, మందమర్రి పట్టణంలోని పాలేవార్ శ్రీకర్ లు తాము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసామని కలెక్టరేట్లోని ఏదైనా శాఖలో ఉద్యోగం ఇప్పించవలసిందిగా వేరువేరుగా దరఖాస్తు చేసుకున్నారు. మందమర్రి మండలంలోని కొత్త తిమ్మాపూర్ గ్రామస్తులు వారి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకొని అంబేద్కర్ చౌరస్తా గా నామకరణం చేసుకొనుటకు అనుమతి ఇవ్వాల్సిందిగా దరఖాస్తు సమర్పించారు. చెన్నూరు మండలంలోని బాపూరావు పేట సర్వే నెంబర్ 8 లోని రాజన్న కాలనీ లో నివాసం ఉంటున్న పేదలు తమకు కనీస సౌకర్యాలు అయిన మంచినీరు, కరెంటు ఇప్పించ వలసిందిగా అర్జీ పెట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## వైద్యుల కొరత లేకుండా చూడాలి

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
సింగరేణి ఆసుపత్రులలో వైద్యుల కొరత లేకుండా చూడాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ లు వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెం మెయిన్ హస్పటల్ సీఎంఓ కిరణ్ రాజ్ గారికి మెమోరాండం అందజేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 8 డిస్పెన్సరీ సందర్శనకు మొదటిసారిగా వచ్చినందున ఏఐటియుసి నాయకులు ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్స్ లో మరియు డిస్పెన్సరీలలో డాక్టర్ల కొరత ఎక్కువగా ఉందని డాక్టర్ల భర్తీని వెంటనే చేయాలని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన సీఎంఓ వచ్చే నెలలో మెడికల్ కి సంబంధించిన ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఎక్స్ రే టెక్నీషియన్స్, వివిధ రకాల ఇంటర్నల్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు .... ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, మీడియా ఇన్చార్జి రాజ్ కుమార్, డిస్పెన్సరీ ఫిట్ సెక్రటరీ విజయ లక్ష్మి, నాయకులు రమణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు

## సీడ్ కంపెనీలు రైతులకు రూ.3 వేలు చెల్లించాలి

### -కాంగ్రెస్ యువ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు



**ఎలిగేడు(సుల్తానాబాద్), ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
రైతుల వద్ద నుండి సీడు ధాన్యాన్ని కొనుగోలు చే స్తున్న సీడ్ కంపెనీలు మూడువేల రూపాయలు మద్దతు ధరను చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ నాయ కులు దుగ్యాల సంతోష్ రావు అన్నారు. పలు గ్రా మాల్లో సీడ్ ధాన్యాన్ని పండించిన రైతులతో ఆ యన సోమవారం మాట్లాడుతూ,సన్న రకాలకు మద్దతు ధరతో పాటు ప్రభుత్వం 500 రూపాయ ల బోనస్ ను ఇస్తుందని తెలిపారు. కొన్ని సీడ్ కంపెనీలు ఇచ్చిన ధాన్యాన్ని పండించిన రైతులకు దిగుబడులు తగ్గాయని రైతులను ఆదుకునేందు కు ప్రైవేట్ సీడ్ కంపెనీలు క్వింటాలకు 3000 రూ పాయల మద్దతు ధరను చెల్లించాల్సిందే అని అ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉం టుందని ఆయన పేర్కొన్నారు ఆయన వెంట కాం గ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జూలపల్లి పిఎస్‌లో మహిళ మిస్సింగ్ కేసు నమోదు



**పెద్దపెల్లి రూరల్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
తెలుకుంట గ్రామానికి చెందిన తేలుకుంట సుమలత వ, 31 స,,లు, కులం పద్మశాలి అను ఆమెకు దాదాపు 9 సం,రాల క్రితం వివాహమైంది.ఇద్దరు పిల్లలు కలరు. భార్య భర్తల మధ్య ఏర్పడిన మనస్పర్ధాల కారణంగా తేదీ 25.4.2025 రోజున ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో తన భర్తకు,పిల్లలకు చెప్పకుండా ఎటో ఎటో వెళ్లిపోయిందని ఆమె భర్త తేలుకుంట సురేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు. జూలపల్లి:87126 58670, జూలపల్లి: 8712656515.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
నస్పూర్ తోళ్లవాగు సమీపంలోని ఓ బార్ సెల్లార్ లోని బాత్రూం సమీపంలో గుర్తుతెలియని మృతదేహం ఆదివారం బయటపడింది. బార్ యజమానులు చూసి ఒకసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మంచిర్యాల గ్రామీణం సీఐ అశోక్, నస్పూర్ ఎస్సై జితేందర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం 2, 3 రోజులు క్రితం చనిపోయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం నుంచి కుళ్ళిన వాసన వస్తుంది. మృతదేహం ఎవరిది? హత్యనా? ఆత్మహత్యనా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంబలి కేంద్రం ప్రారంభం



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 28(నినాదం న్యూస్) :**
మంచిర్యాల నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి ఏటా కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చలివేంద్రం, అంబలి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ పేర్కొన్నారు. సోమవారం లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తాలో అంబలి పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే తనయుడు శ్రీ కొక్కిరాల చరణ్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధం లేకుండా ప్రతి సంవత్సరం ఈ సేవ కార్యక్రమాలు ఎల్లప్పుడు చేస్తామనీ పేర్కొన్నారు.

# మే1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- 305 ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు
- సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు పూర్తిగా ఉచితం
- జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ



**పెద్దపల్లి, ఏప్రిల్28 (నినాదం) :** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని,ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని,పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని,జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని,వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని,సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ, జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం,క్రీడలు, నీతి కథలు చెప్పడం,చదువు ప్రాముఖ్యత వివరించడం,విలువలు,మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు. సమ్మర్‌లో జరిగే సమ్మర్ క్యాంపు ను 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని,వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన
# ఎస్పీ అశోక్ కుమార్



**మల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# భూ వివాదాలు లేకుండా హక్కులు కల్పిస్తాం

- ముల్కనూరులో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు
- ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ప్రావిణ్య



**భీమదేవరపల్లి ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలంలో స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్న ప్రభాకర్ సోమవారం రోజు పర్యటించారు. ముల్కనూర్ లోని శ్రీ గార్డెన్లో నిర్వహించిన భూభారతి, ఆర్ ఓ ఆర్ 2025 చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు గట్ల నర్సింగాపూర్ గ్రామంలో 2.14 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సబ్ స్టేషన్కు కలెక్టర్ ప్రావిణ్య,తో కలిసి శంకుస్థాపన చేశారు ముల్క నూర్ అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టిఆర్ఎస్ రజిత సభలో కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు విలన్ అన్న మాటలను ఉపసంహరించుకోవాలని సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం ముల్కనూర్ శ్రీ గార్డెన్లో ఏర్పాటుచేసిన భూభారతి, ఆకార్యక్రమంలో2025 చట్టంపై అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో హన్మకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ భీమదేవరపల్లి తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను చట్టం గురించి రైతులకు మండల ప్రజానీకానికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధరణిలో లేని అనేక అంశాలు తహసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ ఆధ్వర్యంలో పరిష్కరించే విధంగా చట్టం ఉందని రైతులు తమ సమస్యలను దరఖాస్తు చేసుకుంటే జిల్లా స్థాయిలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు భూసంస్కరణ చట్టం తీసుకువచ్చారని తెలుపుతూ ధరణి లో లేనివిధంగా భూభారతి చట్టంలో రికార్డుల నిర్వహణ పారదర్శకత జవాబుదారితనం ఉన్నాయని, ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఇస్తారని అన్నారు. 2014 తర్వాత పహాని లేక రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. 30 ఏళ్ల క్రితం అమ్మిన వ్యక్తుల పేరు మీద పట్టా పాస్ బుక్కులు వచ్చాయని అన్నారు. అలాంటి సమస్యలు లేకుండా భూభారతి చట్టం తీసుకువచ్చామని తెలిపారు ఎస్సీ కార్పొరేషన్ నుండి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాథోడ్ రమేష్,భీమదేవరపల్లి తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారి పద్మ, రెవెన్యూ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




## పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా
# ఖండిస్తూ నిరసన, కొవ్వొత్తు ర్యాలీలు



**కీసర ప్రతినిధి, ఏప్రిల్ 28, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి ఆర్ ఎల్ నగర్, ఓయు కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, కృష్ణారెడ్డి కాలనీ, రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీతో పాటు పలు కాలనీవాసులు పహాల్గంలో హిందువుల పై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీకి పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొని భారత్ మాతాకీ జై, పాకిస్తాన్ ముర్దాబాద్, హిందువుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ చిన్న, పెద్ద, మహిళలు, క్యాండిల్ ర్యాలీలో పాల్గొని ఆర్ ఎల్ నగర్ నుండి ఆర్టిసి వరకు రోడ్డుపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మీడియాతో మాట్లాడుతూ, సంఘీభావం, ఏకతాటిపై నిలిచిన ఈ మద్దతు మన సైనికుల పట్ల, దేశ భద్రత పట్ల మన బాధ్యతను ప్రతిబింబిస్తుదాని తెలిపి ఉగ్రవాదదాడుల్లో చనిపోయిన వారి ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్ ఎల్ నగర్ సమీపంలో ఉన్న కాలనీవాసులందరూ, తదితరులు పాల్గొన్నారు.






NINADAM CINEMA

# అమెరికాలో కన్నప్ప ప్రచారం

**మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు**



మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

## సమంత శుభం
# ట్రైలర్ విడుదల



హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.






## రావిడపూడి.. చిరు సినిమాపై
# భారీ అంచనాలు

**చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు**

మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకులో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజంట్ జ్యోతిక కూడా ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.



# పెళ్లెప్పుడు.. త్వరలోనే చేసుకుంటా

**- నటుడు విశ్వక్‌సేన్ మనసులో మాట**

టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు. లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741